ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-3-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 43, పేజీలు : 10+4 వెల : 6.50

ఇంద్రభవనంలా తెలంగాణ కొత్త సచివాలయం

టీచర్ల బదలీలపై స్టే ఏప్రిల్ 11 దాకా పొడిగింపు

7లో

26న మహారాష్ట్రలో
## బిఆర్ఎస్ భారీ బహిరంగ సభ
### మహారాష్ట్ర నేతల భేటీలో సిఎం కెసిఆర్ నిర్ణయం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి14:** ఈనెల 26న మహారాష్ట్ర కాందార్ లోహాలో బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభను నిర్వహించనున్నది. పెద్ద ఎత్తున సభ నిర్వహించాలని బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ సమక్షంలో పెద్ద ఎత్తున నేతలు పార్టీలో చేరనున్నారు. బిఆర్ఎస్ పార్టీ విధానాలు,ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కెసిఆర్ దార్శనికత దేశప్రజలతో పాటు, రాజకీయాల్లో తలపండిన వివిధ పార్టీలకు చెందిన పలువురు సీనియర్ రాజకీయ నాయకులను ఆకట్టుకుంటున్నది. అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా యావత్ దేశ ప్రజల జీవితాలో గుణాత్మక మార్పే లక్ష్యంగా సాగుతున్న బిఆర్ఎస్ పార్టీ విధివిధానాలు నచ్చి ఇప్పటికే పలువురు సీనియర్‌నాయకులు పలు రాష్ట్రాల నుంచి బిఆర్ఎసన పార్టీలో చేరుతున్నారు. ఇటీవలి నాందేడ్ సభ పెద్ద ఎత్తున విజయవంతమై భారతదేశ రాజకీయాల్లో ఒక సంచలనంగా మారి చర్చకు దారి తీసింది. దేశ ప్రజల కోసం,అభివృద్ధి సంక్షేమ కోసం బిఆర్ఎస్ అధినేత సిఎం కెసిఆర్ పడుతున్న తపన,వారి దార్శనికతను మహారాష్ట్ర సహా,ఉత్తర భారత ప్రజలు అర్థం చేసుకున్నారు. తెలంగాణలో విప్లవాత్మక రీతిలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశ ప్రజలను ఆకర్శిస్తున్న సంగతి తెలిసిందేనని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. తెలంగాణ వంటి ముఖ్యమంత్రి మాకూ ఉంటే బాగుండని కోరుకుంటున్నారు. ఈ క్రమంలో వారి ఆకాంక్షలకు కార్యరూపం ≫2

# పరీక్షల లీక్‌పై విచారణ

### 48 గంటల్లో నివేదిక ఇవ్వండి
గవర్నర్ తమిళిసై



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి14:** టిఎస్‌పిఎస్సీ ప్రశ్నపత్రం లీకేజీ ఘటనపై రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ స్పందించారు. 48 గంటల్లో నివేదిక ≫2

### అదనపు సిపి ఎ.ఆర్ శ్రీనివాస్ నాయకత్వంలో సిట్ ఏర్పాటు
### తొమ్మిది మంది నిందితులకు రెండు వారాల రిమాండ్
### మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రశ్న పత్రాలు లీక్ అయినట్లు వెల్లడి



మంగళవారం నిందితులను కోర్టుకు తరలిస్తున్న పోలీసులు

**హైదరాబాద్, మార్చి14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన టిఎస్‌పిఎస్‌సి పరీక్షా ప్రశ్నా పత్రాల లీకేజి కేసు విచారణకు సిట్ ఏర్పాటు చేస్తూ సిటీ కొత్వాల్ ఆనంద్ మంగళవారం సాయంత్రం ఆదేశాలు జారీచేశారు. ఈ కేసును ఇప్పటి వరకు బేగంబజార్ పోలీసులు విచారించగా దీనిని ఇకముందు నగర అదనపు కొత్వాల్ ఏ.ఆర్ శ్రీనివాస్ (క్రైం అండ్ సిట్) ఆధ్వర్యంలో ఏర్పాటైన సిట్ బృందం విచారించనుంది. మరోవైపు ఈ స్కాంలో అరెస్టయిన తొమ్మిది మంది నిందితులను బేగంబజార్ పోలీసులు మంగళవారం నాడు నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసును విచారించిన కోర్టు నిందితులకు రెండు వారాల రిమాండు విధించగా అనంతరం వీరిలో ఎనిమిది మందిని చంచల్‌గూడ జైలుకు రేణుకను ≫2

### గ్రూప్-1 మెయిన్స్ యధాతథం
ఎఇ పరీక్షపై 2 రోజుల్లో నిర్ణయం: టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్ధన్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జూన్ 5 నుంచి 12 వరకు జరగాల్సిన గ్రూప్-1 మెయిన్స్ ≫2

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు
### రాష్ట్ర వ్యాప్తంగా 1473 కేంద్రాలు ఏర్పాటు: ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నేటినుంచి ఇంటర్మీడియట్ వార్షికపరీక్షలు ప్రారంభంకానున్నాయి. బుధవారం మొదటి సంవత్సరం పరీక్షలుప్రారంభం కానుండగా.. గురువారం ద్వితీయ సంవత్సరం పరీక్షలు మొదలు కానున్నాయి. ఏప్రిల్4 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. పరీక్షల ≫2




మగళవారం ఢిల్లీలో ఆందోళన చేస్తున్న షర్మిల

## ఢిల్లీలో షర్మిల ఆందోళన, అరెస్టు
### పార్లమెంటు ముట్టడికి పిలుపు

**హైదరాబాద్, మార్చి 14 ప్రభాతవార్త:** దేశంలోనే కాళేశ్వరం అతిపెద్ద స్కాం అని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణజరిపించాలని డిమాండ్ చేస్తూ మంగళవారంనాడు ఢిల్లీలో వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ పార్లమెంటు ముట్టడికి పిలుపునిచ్చారు. జంతర్ మంతర్ నుంచి పార్లమెంటు వరకు ర్యాలీగా వెళుతున్న నేతలను భారీకేడ్లు ఏర్పాటు చేసి పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు, వైఎస్సాఆర్ తెలంగాణపార్టీ శ్రేణులు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ షర్మిలను అరెస్టు చేసి పార్లమెంటు పోలీసు ≫2



## గవర్నర్‌పై 27న 'సుప్రీం'లో విచారణ
### పెండింగ్ బిల్లుల పిటిషన్‌పై వెంటనే విచారణ కోరిన రాష్ట్ర ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 14:** అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను ఆమోదించకుండా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పెండింగ్‌లో పెట్టడంపై.. రాష్ట్ర ప్రభుత్వం వేసిన పిటీషన్‌ను సుప్రీంకోర్టు ఈనెల 27న విచారించనుంది. గవర్నర్‌కు వ్యతిరేకంగా వేసిన పిటీషన్‌ను వెంటనే విచారించాలని... అత్యున్నత న్యాయస్థానాన్ని ప్రభుత్వం కోరింది. ఈ విషయాన్ని సీజేఐ ధర్మాసనం ఎదుట న్యాయవాది దుష్యంత్ దవే ప్రత్యేకంగా ప్రస్తావించారు. ముఖ్యమైన బిల్లులను గవర్నర్ తమిళిసై.. 6నెలలుగా పెండింగ్‌లో ఉంచారని దుష్యంత్ దవే ధర్మాసనం దృష్టికి తీసుకువెళ్లారు. గతంలో పంజాబ్‌కేసులో సుప్రీం జోక్యం చేసుకుందని ఆయన గుర్తు చేశారు. ప్రజా ఉపయోగమైన 10 బిల్లులను గవర్నర్ పెండింగ్‌లో పెట్టారని తెలిపారు. అనంతరం తెలంగాణప్రభుత్వం వేసిన పిటీషన్‌ను ఈనెల 27న విచారిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. గవర్నర్ వద్ద పెండింగ్ బిల్లుల వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటీషన్ వేసిన విషయం తెలిసిందే. ఆ పిటీషన్‌లో గత సంవత్సరం సెప్టెంబర్ 14 నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను రాజ్యాంగంలోని 200వ ఆర్టికల్ ప్రకారం.. ఆమోదించడం లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపాలని వివరించారు. ఆర్థికపరమైన బిల్లు కాకపోతే.... మళ్లీ పరిశీలించాలని చట్ట సభలను కోరవచ్చని పేర్కొంది. గవర్నర్ 163వ ఆర్టికల్ ప్రకారం.. సిఎం నేతృత్వంలోని మంత్రి మండలి సలహా మేరకు విధుల నిర్వర్తించాలి తప్ప.. స్వతంత్రంగా వ్యవహరించే అవకాశం లేదని.. షంషేర్ సింగ్ వర్సెస్ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఈ విషయాన్ని స్పష్టం చేస్తోందని గుర్తు చేశారు. మంత్రిమండలి సలహాకు విరుద్ధంగా గవర్నర్ వ్యవహరించి సమాంతర పాలనకు అవకాశం ≫2




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: TELANGANA STATE: SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Offer includes consumer offer, retail support, exchange bonus and ISL/ Corporate offer (wherever applicable) on select models/variants. Finance scheme details mentioned in the advertisement are at the sole discretion of financier and terms and conditions as specified by the financier shall apply. *Terms and conditions apply. Creative Visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass shade on the vehicle is due to lightening effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Cumulative sales. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offers are valid till 31st March 2023.


మంగళవారం న్యూఢిల్లీలో ఐఆర్‌ఎస్ అధికారులు రాష్ట్రపతి ముర్మును కలుసుకొన్న దృశ్యం

# నివేదిక ఇవ్వండి

≫ ఇవ్వాలని టీఎస్‌పీఎస్సీని ఆదేశించారు. ప్రశ్నపత్రం లీకేజీని తీవ్రంగా పరిగణించిన గవర్నర్ సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు ప్రతిపాదించాలని సూచించారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంలో ఇప్పటికే 9 మంది నిందితులను గుర్తించిన బేగంబజార్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను నాంపల్లి కోర్టులో న్యాయమూర్తి 9 మంది నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించారు. నిందితులను చంచల్‌గూడ జైలుకు తరలించారు. మరోవైపు టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసును సిట్‌కు బదిలీ చేస్తూ హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు సీపీ ఏఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగుతుందని ఉత్తర్వులు పేర్కొన్నారు.

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

≫ నిర్వహణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1473 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఇంటర్ బోర్డ్ కార్యదర్శి నవీన్ మిత్తల్ తెలిపారు. పరీక్షల నిర్వహణపై మంగళవారం ఇంటర్ కమిషనరేట్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఇంటర్ బోర్డు సీవోఈ జయప్రదబాయి, జాయింట్ సెక్రటరీ(ఎగ్జామ్స్) శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ భీం సింగ్, డిప్యూటీ సెక్రటరీ(ఎగ్జామ్స్) మోహన్‌తో నవీన్ మిత్తల్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు నవీన్ మిత్తల్ తెలిపారు. ఇంటర్ వార్షిక పరీక్షలు మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు జరగనున్నాయని.. 15న మొదటి సంవత్సరం విద్యార్థులకు.. 16న ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం అవుతున్నాయన్నారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి గురికాకుండా రాయాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల కోసం ఇంటర్ బోర్డు కార్యాలయంలో స్టేట్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి.. ఇందుకోసం ఫోన్ నంబర్ 040-24601010, 040-24655027ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1473 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 9,47,699 మంది హాజరుకానున్నారని చెప్పారు. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తున్నామని.. అయితే విద్యార్థులను ఉదయం 8 గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని.. 8.45 నుంచి 9 గంటల వరకు ఓఎంఆర్ షీట్ భర్తీ చేసుకోవాలని సూచించారు. 9 గంటల తరువాత ఎవ్వరిని పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబోమన్నారు. రాష్ట్రంలో ఇంటర్ వార్షిక పరీక్షల కోసం1473 కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో 614 ప్రభుత్వ జూనియర్ కాలేజీలుండగా.. 859 ప్రైవేట్ కాలేజీలున్నాయి. 1473 మంది సీఎస్, డీవోలను నియమించారు. 26,333 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. 75 మంది ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను, 200 మంది సిట్టింగ్ స్క్వాడ్స్‌ను నియమించారు. పరీక్షలకు 9,47,699 మంది హాజరవుతుండగా.. వారిలో 4,82,677 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు.. 4,65,022 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులున్నారు.

**టెన్త్ ఫలితాల కంటే ముందే గుర్తింపు ప్రక్రియ పూర్తి**

వచ్చే ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని ప్రైవేటు జూనియర్ కాలేజీల గుర్తింపు ప్రక్రియను 10వ తరగతి పరీక్షా ఫలితాల కంటే ముందే పూర్తి చేయనున్నట్టు నవీన్ మిత్తల్ తెలిపారు. ఇంటర్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను ఒకటి రెండు రోజుల్లో జారీ చేయనున్నట్టు తెలిపారు. ఈ ఏడాది ఆన్‌లైన్ వాల్యుయేషన్‌కు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందన్నారు. టెక్నిక్ బిడ్ ఫైనల్ అయిన తరువాత ఫైనాన్షియల్ బిడ్‌ను పూర్తి చేయనున్నట్టు చెప్పారు.

## వారం - వర్జ్యం

**15-3-2023 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పూర్వాభాద్ర

అష్టమి మ.03-09; మూల తె.03-13
వర్జ్యం రా.01-42 ల 03-12
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి వ్యాపారస్తులకు బాగుంటుంది.

**వృషభం:** ఆర్థికంగా బాగుంటుంది. పనులు పూర్తవుతాయి.

**మిథునం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**కర్కాటకం:** చర్చలు వాయిదా. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**సింహం:** దూర ప్రాంత ప్రయాణం చేస్తారు. ఉత్సాహంగా గడుపుతారు.

**కన్య:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపారులకు బాగుంటుంది.

**తుల:** బంధువులను కలుసుకుంటారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**వృశ్చికం:** రుణాలు చేస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**ధనుస్సు:** గృహ సౌఖ్యం. శారీరక, మానసిక ఒత్తిడికి లోనవుతారు.

**మకరం:** పేరు ప్రతిష్టలు లభిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచన.

**కుంభం:** ఉద్యోగులకు స్థాన చలన సూచనలున్నాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** రుణాలు లభిస్తాయి వ్యాపారులకు ఆశించిన లాభాలు ఉండకపోవచ్చు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# పరీక్షల లీక్‌పై విచారణ

≫ చంచల్‌గూడ మహిళా జైలుకు తరలించారు. ఈ గోల్‌మాల్ అంతా మహబూబ్‌నగర్ జిల్లా పంచాగుల తాం డాలోనే జరిగినట్లు నిర్ధారణ అయ్యింది. ఇదే సమయంలో ఈ కేసులో మరిన్ని విషయాలను వెలుగులోకి తెచ్చేందుకు నిందితులను పది రోజుల పాటు కస్టడీకి ఇవ్వాల ని పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై బుధవారం విచారణ జరగనుంది.
సంచలనం రేపిన టిఎస్‌పిఎస్‌సి పరీక్షా ప్రశ్నా పత్రాల లీకేజి స్కాం విచారణకు సిట్ ఏర్పాటయ్యింది. నగర అదనపు కొత్వాల్ ఏ.ఆర్ శ్రీనివాస్ (క్రైం అండ్ సిట్) ఆధ్వర్యంలో ఏర్పాటైన సిట్ బృందం ఈ కేసును విచారించనుంది. మరో వైపు ఈ స్కాంలో కొత్త విషయాలు వెలుగుచూడసాగాయి. ఈ కేసుకు సంబంధించి బేగంబజార్ పోలీసులు నాంపల్లి కోర్టుకు సమర్పించిన రిమాండు రిపోర్టులో కీలక విషయాలను వెల్లడించారు. ఈ కేసులో సూత్రధారి ప్రవీణ్‌గా తేల్చారు. టిఎస్‌పిఎస్‌సి కార్య దర్శి అనితా రామచంద్రన్ పిఎగా వున్న ప్రవీణ్ కార్యాలయంలో తనకు వున్న వెసులుబాటును ఆసరగా చేసుకుని ఈ గోల్‌మాల్‌కు పాల్పడినట్లు పోలీసులు తేల్చారు. తన సహాయంతో గతంలో గురుకుల పాఠశాలలో హిందీ టీచర్‌గా ఉద్యోగం పొందిన మహబూబ్‌నగర్ జిల్లా పంచాగుల తాండకు చెందిన రేణుక, టిఎస్‌పిఎస్‌సిలో అ వుట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగం చేస్తున్న రాజశేఖర్‌తో కలిసి ప్రవీణ్ ఈ కుట్రకు పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. పంచాగుల తాండాలోనే ఈ నెల ఐదవ తేదీ జరిగిన ఎఈ పరీక్షతో 12వ తేదీన జరగాల్సి న టౌన్ ప్లానింగ్ పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రశ్నా పత్రాన్ని ప్రవీణ్ లీక్ చేసినట్లు తేలింది. కమిషన్ కార్యాలయంలో ఒక మహిళా ఉద్యోగి కంప్యూటర్ నుంచి ఈ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలను పెన్ డ్రైవ్ సహాయంతో కాజేసి, ఆనక వాటిని రేణుకకు ప్రవీణ్ ఇచ్చినట్లు పోలీసులు తేల్చారు. కాగా ఇందులో ఎఈ పరీక్ష ప్రశ్నా పత్రాన్ని తన బంధువులైన గోపాల్ నాయక్, నీలేష్ నాయక్‌లకు పది లక్షల రూపాయలు తీసుకుని రేణుక విక్ర యించిందని, ఇందుకు ఆమె భర్త డాక్య నాయక్ సహకరించినట్లు పోలీసులు తేల్చారు. ఇదే సమయంలో మరో వ్యక్తి నుంచి మూడున్నర లక్షల రూపాయలు తీసుకున్న ట్లు తేలింది. పరీక్షకు మూడు రోజుల ముందు ఎఈ పరీక్ష ప్రశ్నా పత్రాన్ని ప్రవీణ్ నుంచి కొనుగోలు చేసిన రేణుక ఆనక వాటిని పంచాగుల తాండలో తన ఇంటి వద్ద గోపాల్ నాయక్, నీలే ష్ నాయక్‌లకు ఇచ్చి బాగాచదివించిందని పోలీసులు తేల్చారు. రేణుక ఇచ్చిన ప్రశ్నా పత్రం వల్ల గోపాల్ నాయక్, నీలేష్ నాయక్‌లు మంచిగా చదివి ఐదవ తేదీన జరిగిన పరీక్షలో బాగారాశారని పోలీసులు తేల్చారు. కాగా ఈ గోల్‌మాల్ వివరాలు ఇతరులకు తెలియకుండా రేణుక దంపతులు జాగ్రత్త పడ్డా రు. ఈ కేసులో ప్రవీణ్ పెన్ డ్రైవ్ నుంచి ఎఈ పరీక్షతో 12వ తేదీన జరగాల్సి న టౌన్ ప్లానింగ్ పోస్టుల భర్తీకి సంబ ంధించిన ప్రశ్నా పత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎఈ పరీక్ష ప్రశ్నా పత్రాన్ని రేణుకకు అమ్మిన ప్రవీణ్ టౌన్ ప్లానింగ్ పరీక్షా పత్రా పత్రాన్ని అధిక ధరకు అమ్మేందుకు చూశాడని పో లీసులు తేల్చారు. ఇందుకోసం కొందరితో ఒప్పందం కూడా చేసుకున్నారని పోలీసులు తేల్చారు.

**ప్రవీణ్‌కు గ్రూప్ వన్ పరీక్షలో 150కి 103 మార్కులు...పోలీసుల షాక్**

ఇదిలావుండగా ఈ కేసులో మొదటి ముద్దాయిగా వున్న ప్రవీణ్ సెల్‌పోన్‌తో పాటు కంప్యూట ర్‌ను పోలీసులు జప్తు చేశారు. వీటిని పరీక్షల నిమిత్తం ఎఫ్‌ఎస్‌ఎల్‌కు తరలించారు. ఎఫ్‌ఎస్‌ఎల్ పరీక్షలో వెలుగుచూసే వివరాల ఆధారంగా ఈ కేసు విచారణ ముందుకు సాగనుంది. కాగా ప్రవీణ్ సెల్‌ఫోన్‌లో పెద్ద సంఖ్యలో మహిళల నగ్న ఫోటోలు వుండడం పోలీసులను ఆశ్చర్య పరిచింది. పోలీసు శాఖలో అదనపు ఎస్పీగా వుండి చనిపోయిన తన తండ్రి స్థానంలో సర్కారీ కొలువు పొందిన ప్రవీణ్ 2017లో టిఎస్‌పిఎస్‌సిలో వెరిఫికేషన్ విభాగంలో జూనియర్ అసిస్టంట్‌గా చేరాడు. ఇదే సమయంలో టిఎస్‌పిఎస్‌సి భర్తీల్లో కొలువులు పొందిన మహిళలలో కొందరి నంబ ర్లు తీసుకుని వారి నగ్న ఫోటోలను తన సెల్‌ఫోన్‌లో వుంచుకున్నాడు. ఇందులో కొందరితో ఇత ను అక్రమ సంబంధాలు కలిగివున్నట్లు తేలింది. ఇతని సెల్‌ఫోన్ చాటింగ్‌లో అన్నీ బూతు సందేశాలే వుండడం విశేషం. వీటిని కూడా పోలీసులు ఎఫ్‌ఎస్‌ఎల్‌కు పంపారు. మరోవైపు గత ఏడాది అక్టోబర్ నెలలో జరిగిన గ్రూప్ వన్ పరీక్ష రాసిన ప్రవీణ్ 150 మార్కుల కుగానూ 103 మార్కులు సాధించడం పోలీసులను షాక్‌కు గురిచేసింది. గతంలో పలు పోస్టులకు పరీక్షలు రాసిన ఇతను ఎందు లో ఉత్తీర్ణత సాధించక పోగా గ్రూప్ వన్ పరీక్షలో ఏకంగా 103 మార్కులు సాధించడంపై పోలీసులు దృష్టి సారించారు. దీంతో గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌కు సంబంధించిన ప్రశ్నా పత్రాన్ని ఇతను లీక్ చేశాడా...? అనే కోణంలో విచారణ సాగుతోంది.

# ఢిల్లీలో షర్మిల ఆందోళన, అరెస్టు

≫ స్టేషన్‌కు తరలించారు. అంతకుముందు జంతర్‌మంతర్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షర్మిల మాట్లాడుతూ కాళేశ్వరం దేశంలో అతిపెద్ద స్కాం అన్నారు. 2జి, కోల్ గేట్ స్కాంల కన్నా ఇదే పెద్దది అన్నారు. రూ.1.20లక్ష కోట్ల ప్రజాధనం కాళేశ్వరం పోశారు. ఇందులో వేలాది కోట్లు సిఎం కెసిఆర్ దోచుకున్నారన్నారు. 18లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని చెప్పి 1.5లక్షల ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదన్నారు. పారి 18లక్షల ఎకరాలు కాదని, 1.5లక్షల ఎకరాలే అని అసెంబ్లీలో బిఆర్‌ఎస్ మంత్రే ఒప్పుకున్నాడు. ఈ ప్రాజెక్టుకు ఖర్చు చేసిన 1.20లక్షల కోట్లతో దాదాపు రూ.లక్ష కోట్లు కేంద్ర సంస్థలే రుణాలు ఇచ్చాయి. పవన్ కార్పోరేషన్‌ను రూ.38వేల కోట్లు, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ రూ.30వేల కోట్లు, పిఎస్‌బి రూ.11వేల కోట్లు, నాబార్డు, ఇతర సంస్థలు కలిపి రూ.20వేల కోట్లు వరకు రుణాలు ఇచ్చాయి. ప్రాజెక్టులో నిబంధనలన్ని గాలికి వదిలేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిబంధనలను గాలికి వదిలేశారన్నారు.
కాళేశ్వరం ప్రాజెక్టుకు పురుడు పోసింది మహానేత వెస్సార్ అని, అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల పేరుతో శ్రీకారంచుట్టారని, రూ.38వేల కోట్ల 16లక్షల ఎకరాలకు నీళ్లు అందించాలని వైఎస్సార్ భావించారన్నారు. కేవలం గ్రావిటీ ద్వారానే ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలని భావించారన్నారు. కానీ సిఎం కెసిఆర్ వచ్చిన తరువాత ప్రాజెక్టును రీడిజైన్ చేశారన్నారు. రూ.38వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టుకు రూ.1.20లక్షల కోట్లకు ఖర్చు చేశారు. రూ.18లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని చెప్పి, లక్షన్నర ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదన్నారు. దీనిపై సిఎంకెసిఆర్ సమాధానంచెప్పాలని డిమాండ్‌చేశారు. ప్రతిప్యాకేజీలో అవినీతి జరిగిందన్నారు. కాళేశ్వరం మోటార్లకు అయ్యే కరెంటు బిల్ ఖర్చు యడాదికి రూ.3000కోట్లు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై ప్రతిపక్షాలు మాట్లాడటం లేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి పార్టీలు, కెసిఆర్‌కు అమ్ముడు పోయాడన్నారు. అందుకే ఆ పార్టీలు కాళేశ్వరం అవినీతిపై ప్రశ్నించడం లేదని, రాష్ట్రంలోనేకాదు, దేశంలోనే కెసిఆర్ అవినీతిపై పోరాటం చేస్తున్న పార్టీ వైఎస్సార్ తెలంగాణ పార్టీ అన్నారు.


మంగళవారం హైదరాబాద్‌లో విజయరామారావు భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం కెసిఆర్

# 26న మహారాష్ట్రలో బిఆర్‌ఎస్ భారీ బహిరంగ సభ

≫ ఇచ్చే దిశగా దేశ ప్రజలు కోరుకున్నట్లుగానే సిఎం కెసిఆర్ తెలంగాణతో పాటు యావత్ దేశ ప్రజల అభివృద్ధికి నడుం కట్టి బయలుదేరడం వారికి అందివచ్చిన అవకాశంగా మారింది. ఈ నేపథ్యంలో కెసిఆరన వంటి గొప్ప నాయకునికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించడం ద్వారా, తమ జీవితాల్లో గుణాత్మక మార్పునకు తామే నాంది పలకాలని వారు కోరుకుంటున్నట్లుగా నాందేడ్ సభ సాక్షిగా ఇప్పటికే స్పష్టమైంది. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)కి చెందిన పలువురు సీనియర్లు ఆ పార్టీకి రాజీనామా చేసి బిఆర్‌ఎస్‌లో చేరేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రగతి భవన్‌లో బిఆర్‌ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కెసిఆర్‌తో సమావేశమయ్యారు. కెసిఆర్‌తో సమావేశమైన వారిలో మాజీ ఎమ్మెల్యే,ఎన్సీపీ కిసాన్ సెల్ అధ్యక్షుడు శంకరన్న ధోంగే, మాజీ ఎమ్మెల్యే నాగనాథ్ గిసేవాడ్(భోకర్ నియోజకవర్గం నుంచి మాజీ సిఎం అశోక్ చౌహాన్ మీద కేవలం వెయ్యి ఓట్ల తేడాతో ఓడిపోయారు), ఎన్సీపీ నాందేడ్‌జిల్లా అధ్యక్షుడు దత్తాపవార్, మహారాష్ట్ర ఎన్సీపీ యూత్ సెక్రటరీ శివరాజ్ ధోంగే, ఎన్సీపీ నాందేడ్ అధ్యక్షుడు శివదాస్ ధర్మపురికర్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మనోహర్ పాటిల్ బోసికర్,ఎన్సీపీ అధికార ప్రతినిధి డాక్టర్ సునీల్ పాటిల్, ఎన్సీపీ లోహ అధ్యక్షుడు సుభాష్ వాకోరే,ఎన్సీపీ కాందార్ అధ్యక్షుడు దత్తా కరమాంగే,జిల్లా పరిషత్ సభ్యులు అడ్వొకేట్ విజయ్ ధోండగే, ఎన్సీపీ యూత్ ప్రెసిడెంట్ హన్మంత్‌కళ్యాంకర్,ప్రవీణ్ జాతేవాడ్,సంతోష్ వార్కాడ్,స్వాప్నిల్ ఖీరేతదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ విధివిధానాలు భవిష్యత్ కార్యాచరణ గురించి సిఎం కెసిఆర్‌తో సుదీర్ఘంగా చర్చించారు. భారీ బహిరంగ సభ నేపథ్యంలో పెద్ద ఎత్తున తమ అనుచరులు,కార్యకర్తలతో పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే,నాందేడ్ ఇన్‌చార్జ్ జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్‌పై 27న 'సుప్రీం'లో విచారణ

≫ లేదని కూడా వ్యాఖ్యానించినట్లు వివరించారు. ఇతర అవకాశాలు ఏవీ లేక ధర్మాసనాన్ని ఆశ్రయించినట్లు తెలిపారు. రాజ్యాంగ సభ చర్చలు, రాజ్యాంగంలోని పలు ఆర్టికల్స్,గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పిటీషన్‌లో పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సీనియర్ అధికారులతో గవర్నర్ తమిళిసైని కలిశారని ప్రభుత్వం పిటీషన్‌లో తెలిపింది. ప్రైవేట్ విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లుల ఆవశ్యకత,విశ్వవిద్యాలయాల ఉమ్మడి నియామక బోర్డు ప్రాధాన్యతను వివరించడంతో పాటు సందేహాలను నివృత్తి చేశారని పేర్కొంది.
మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి కూడా బిల్లులకు త్వరగా ఆమోదముద్ర వేయాలని గవర్నర్‌ను కోరినట్లు వెల్లడించింది. త్వరలోనే బిల్లులను ఆమోదిస్తామని మంత్రులకు గవర్నర్ హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో పెట్టడం వల్ల ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతాయని ప్రభుత్వం పిటీషన్‌లో పేర్కొన్నారు.

# మెయిన్స్ యథాతథం

≫ పరీక్షలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) ఛైర్మన్ డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. అలాగే ఏప్రిల్ 4 నుంచి జరగాల్సి న వివిధ పోటీ పరీక్షలను కూడా ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్స్‌లోనే నిర్వహిస్తామన్నారు. ఈ నెల 5న జరిగిన అసిస్టెంట్ ఇంజనీర్(ఏఈ) పరీక్షపై రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. టీఎస్‌పీఎస్సీ నిర్వహించనున్న టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీస్ పరీక్షకు సంబంధించిన పేపర్ లీకేజ్ కావడంతో పోలీస్ కేసు నమోదు చేసిన కమిషన్.. పోలీసుల ప్రాథమిక విచారణ అనంతరం మంగళవారం కమిషన్ సభ్యులతో కలిసి ఛైర్మన్ జనార్ధన్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజ్ విషయంలో వదంతులు నమ్మొద్దన్నారు. కమిషన్‌లో నమ్మినవాళ్లే గొంతు కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. దురదృష్టకరమైన వాతావరణంలో ప్రెస్‌మీట్ పెట్టాల్సి వచ్చిందన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతుల నేపథ్యంలో వాటిని అడ్డుకట్ట వేసేందుకే మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రాష్ట్రంలో సుమారు 30 మంది నిరుద్యోగ అభ్యర్థులు టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో వన్‌టైమ్ రిజిస్ట్రేషన్(ఓటీఆర్) చేసుకున్నారని తెలిపారు. కమిషన్ ప్రారంభించిన ఓటీఆర్‌ను యుపీఎస్సీ కూడా అభినందించిందని గుర్తు చేశారు. ఏపీపీఎస్సీ ఉన్నప్పుడు సగటున 3000 నుంచి 4000 వరకు ఉద్యోగాల భర్తీని చేపట్టేవారని చెప్పారు. కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 8 ఏళ్లలోన 34 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం 26 నోటిఫికేషన్లను జారీ చేశామని.. వాటి ద్వారా 23వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపట్టనున్నట్టు చెప్పారు. ఏప్రిల్‌లో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించామన్నారు. ఇందులో ప్రశ్నలను జంబ్లింగ్ చేయడంతోపాటు.. వాటికి సంబంధించిన మల్టీపుల్ సమాధానాలను సైతం జంబ్లింగ్ చేశామని చెప్పారు. అక్టోబర్ 16న పరీక్ష ముగిసిన తరువాత ప్రతి అభ్యర్థి ఓఎంఆర్ షీట్‌ను వెబ్‌సైట్‌లో పొందుపర్చామన్నారు. 500 పోస్టులకు 2.87 లక్షల మంది పోటీ పడ్డారని తెలిపారు. ఇప్పటికే జారీ చేసిన 26 నోటిఫికేషన్లలో 7 నోటిఫికేషన్లకు సంబంధించిన పరీక్షలు పూర్తి అయ్యాయని తెలిపారు. 8వ పరీక్ష టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీస్ పరీక్ష 175 పోస్టులకు దాదాపు 33వేల మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. పరీక్షకు ఒక రోజు ముందు పేపర్ లీకైనట్టు సమాచారం వచ్చిందని.. వెబ్‌సైట్ నుంచి ఎవరో ప్రశ్నాపత్రం హ్యాక్ చేసి దుర్వినియోగం చేసినట్టు తెలియడంతో పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోలీస్ విచారణలో కమిషన్ ఆఫీసులో నెట్‌వర్క్ ఎక్స్‌ఫర్ట్‌గా రాజశేఖర్‌రెడ్డిగత ఆరేడు ఏళ్లగా పనిచేస్తున్నారని తెలిపారు. అతనికి అన్ని ఐపీ అడ్రస్‌లు తెలిసే అవకాశం ఉంటుందన్నారు. అతనికి ఉన్న పరిజ్ఞానంతో కీలక సమాచారంను ఆఫీసులో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ప్రవీణ్ దాన్ని దుర్వినియోగం చేసి రేణుకతోపాటు ఇతరులకు ప్రశ్నాపత్రాలను చేరవేశారని పోలీసుల దర్యాప్తులో తేలిందన్నారు. దర్యాప్తులో మొత్తం 9 మంది నిందితులుగా తేలిందని.. వారికి అరెస్టు చేసినట్టు చెప్పారు. ప్రవీణ్ రూ. 10 లక్షలకు ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నాడని దర్యాప్తులో తేలిందన్నారు. దీనిపై లీగల్ ఒపినియన్ తీసుకుని పరీక్షపై రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామన్నారు. వీటితోపాటు ఏఈ పరీక్షపై పోలీసు నివేదిక రావల్సి ఉందని.. దానిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. పేపర్ లీకేజీ వ్యవహారంలో సోషల్ మీడియాతో అసత్య ప్రచారం చేస్తున్నారని జనార్ధన్‌రెడ్డి మండిపడ్డారు. తన కూతురు కూడా గ్రూప్-1 ప్రిలిమ్స్ రాసిందని.. మెయిన్స్‌కు అర్హత సాధించినట్టు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని.. తన పిల్లలు ఎవరూ గ్రూప్-1 పరీక్షకు హాజరు కాలేదని ఛైర్మన్ స్పష్టం చేశారు. అలాగే నిందితుడిగా ఉన్న ప్రవీణ్‌కు గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో 103 మార్కులు వచ్చినమాట వాస్తవం అయినప్పటికీ.. అవే అత్యధిక మార్కులు కావన్నారు. ఈ కేసులో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగాలు పోవడం ఖాయమన్నారు. ఇప్పటికే కమిషన్ కార్యాలయంలో పనిచేసే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్‌రెడ్డిని టర్మినేట్ చేశామని.. ప్రవీణ్‌ను ప్రస్తుతం సస్పెండ్ చేశామని అయితే అతన్ని సర్వీస్ నిబంధనల ప్రకారం టర్మినేట్ చేస్తామని కమిషన్ ఛైర్మన్ జనార్ధన్‌రెడ్డి తెలిపారు. మార్చి నెలలో జరిగాల్సి న పరీక్షలన రీషెడ్యూల్ చేస్తామని చెప్పారు. వాటికి సంబంధించిన తేదిలను తరువాత ప్రకటిస్తామన్నారు.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:14/03/23

DAY - SINGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 625641
2nd Prize Rs.7000/- 86101
3rd Prize Rs.3500/-
17858 23250 24004 38893 40952
66608 67254 76981 82453 86739
4th Prize Rs.200/-
0977 3319 3366 5948 6592 6832 7857
7892 8291 9828
5th Prize Rs.100/-
0569 1161 2676 3605 4485 4784 6040
7778 9300 9481
6th Prize Rs.50/-
0116 1310 3522 5012 6538 7331 8926
0174 1364 3528 5062 6590 7401 9081
0267 1497 3697 5072 6662 7404 9108
0302 1501 3774 5250 6695 7624 9122
0348 1719 3787 5275 6709 7832 9406
0524 1729 3976 5366 6725 7844 9426
0712 2074 4211 5443 6802 7860 9486
0764 2456 4256 5664 6811 8027 9536
0946 2507 4319 5802 6812 8180 9585
1005 2563 4321 5830 6847 8365 9805
1156 2758 4535 5880 6977 8523
1203 2943 4538 6048 7036 8548
1242 3051 4583 6170 7147 8554
1300 3146 4750 6184 7179 8692
1303 3316 4856 6482 7244 8923

DAY - KUIL SERIES Dr No:178
1st Prize Rs.100000/- 537628
2nd Prize Rs.7000/- 82872
3rd Prize Rs.3500/-
29215 58885 62801 68529 71197
71753 80425 85886 86873 93203
4th Prize Rs.200/-
1699 2374 5597 5679 6013 6023 6888
7221 7737 8003
5th Prize Rs.100/-
0972 1007 2609 3537 4076 4505 4627
7250 8220 9266
6th Prize Rs.50/-
0027 1667 2752 4123 5462 6707 8988
0031 1717 2881 4252 5569 7005 9201
0066 1865 3111 4319 5775 7073 9219
0207 1894 3176 4351 5841 7141 9372
0277 1995 3319 4404 5871 7399 9467
0316 2083 3562 4802 5904 7413 9551
0858 2091 3579 4838 5914 7638 9727
0914 2101 3619 4870 5936 7787 9736
1064 2381 3755 4908 6046 7955 9778
1222 2414 3843 5073 6075 8173 9884
1396 2416 3889 5102 6136 8279
1503 2459 3902 5237 6154 8331
1595 2494 3971 5267 6388 8341
1601 2543 4050 5298 6578 8716
1640 2599 4114 5328 6605 8764

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:14/03/23

DAY - ROSA SERIES Dr No:178
1st Prize Rs.100000/- 347685
2nd Prize Rs.7000/- 30977
3rd Prize Rs.3500/-
38182 44083 49037 54866 59734
67108 70032 83487 87933 95183
4th Prize Rs.200/-
0031 0417 1032 1312 1871 3395 3501
6001 9502 9687
5th Prize Rs.100/-
2119 2246 2675 4074 4195 4203 4444
7256 9194 9875
6th Prize Rs.50/-
0030 1248 2271 3696 6006 7361 8765
0100 1290 2642 4007 6015 7418 8908
0184 1328 2785 4073 6036 7669 9166
0204 1367 3078 4306 6400 7785 9207
0330 1426 3138 4369 6435 7925 9446
0394 1465 3252 4670 6557 7999 9625
0446 1506 3262 5102 6575 8074 9706
0620 1810 3286 5287 6590 8184 9758
0672 1837 3346 5357 6606 8218 9831
0757 1863 3363 5384 6610 8310 9954
0769 1864 3380 5614 6659 8375
0832 1876 3431 5640 6731 8445
0930 1924 3453 5696 6809 8485
0937 2080 3570 5757 6833 8585
0962 2142 3634 5911 7056 8678

DAY - DEAR SERIES Dr No:178
1st Prize Rs.100000/- 129257
2nd Prize Rs.7000/- 16048
3rd Prize Rs.3500/-
01410 18614 19749 22138 25104
26329 42324 45559 75322 97229
4th Prize Rs.200/-
0488 0573 1896 3398 3540 4864 7810
8259 8842 9716
5th Prize Rs.100/-
0082 0510 1365 1631 2143 2771 3228
5404 6368 7188
6th Prize Rs.50/-
0105 1425 2651 4245 5732 7340 8984
0338 1539 2806 4311 5877 7599 8986
0620 1716 3027 4326 5972 7612 9306
0685 1727 3030 4374 6011 7997 9369
0687 1736 3099 4387 6020 8087 9491
0721 1755 3151 4448 6395 8115 9584
0762 1764 3320 4531 6406 8187 9769
0774 1927 3509 4618 6458 8195 9852
0890 1953 3745 4652 6498 8238 9950
1198 1979 3890 5004 6592 8280 9981
1309 2006 3921 5150 6718 8665
1326 2063 3942 5228 6973 8728
1343 2201 4137 5275 7162 8865
1347 2360 4165 5450 7165 8901
1350 2552 4168 5541 7328 8970

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:14/03/23

DAY - THANGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 733364
2nd Prize Rs.7000/- 34465
3rd Prize Rs.3500/-
09068 13694 18522 22421 39941
51244 60097 66287 82023 97648
4th Prize Rs.200/-
0448 0968 1359 1649 1728 5390 6945
7441 7826 8329
5th Prize Rs.100/-
1167 2028 3238 4321 4705 5012 6364
6483 6661 8435
6th Prize Rs.50/-
0083 1624 2885 4290 6052 7137 9057
0173 1647 2943 4380 6144 7227 9133
0224 1746 2966 4577 6242 7548 9233
0240 1747 3039 4666 6259 7554 9405
0259 1946 3071 4680 6344 7710 9534
0500 1999 3083 4733 6381 7818 9690
0646 2188 3313 4817 6402 7971 9873
0743 2258 3326 4855 6553 8089 9925
0781 2319 3454 4924 6578 8195 9979
0856 2341 3621 4948 6671 8196 9982
0982 2351 3654 4963 6697 8261
1051 2707 3773 5447 6733 8405
1246 2733 3793 5543 6743 8703
1450 2740 3806 5743 7114 8763
1575 2847 4142 5828 7124 8805

DAY - VAIRAM SERIES Dr No:37
1st Prize Rs.50000/- 823439
2nd Prize Rs.7000/- 78931
3rd Prize Rs.3500/-
05316 06158 21396 29733 42506
45744 46016 51156 68761 88443
4th Prize Rs.200/-
0289 0355 0894 1025 6138 7707 7899
8043 8132 9450
5th Prize Rs.100/-
0223 0653 1385 3037 4634 5636 6584
7592 7666 7953
6th Prize Rs.50/-
0049 1106 2548 4756 6653 8206 9340
0142 1290 2609 4970 6760 8278 9429
0208 1344 2687 4986 6783 8281 9503
0318 1524 2875 5008 6893 8381 9527
0326 1611 2912 5098 6901 8426 9596
0344 1851 3065 5121 6907 8614 9637
0349 1881 3111 5364 6917 8683 9638
0358 1923 3377 5489 7035 8695 9757
0396 1980 3468 5572 7078 8923 9946
0512 2040 3597 5756 7163 8990 9955
0551 2052 3640 5810 7200 9121
0555 2126 4028 6397 7460 9207
0564 2206 4227 6491 7939 9259
0816 2302 4339 6601 7979 9286
0880 2399 4655 6607 8065 9291

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:14/03/23

DAY - NALLANERAM SERIES Dr No:178
1st Prize Rs.50000/- 714182
2nd Prize Rs.7000/- 92930
3rd Prize Rs.3500/-
11242 17275 18072 32394 57299
77489 77892 83041 84408 92261
4th Prize Rs.200/-
0134 0211 2092 2119 4029 4527 5170
7041 7821 8137
5th Prize Rs.100/-
1692 2758 3644 4687 4962 5344 6480
7674 8506 9717
6th Prize Rs.50/-
0102 1134 3269 4184 5987 7885 8949
0118 1236 3367 4298 6015 7922 8973
0279 1387 3481 4414 6078 7934 9014
0328 1444 3534 4564 6151 7937 9017
0342 1565 3578 4584 6222 7970 9081
0522 1689 3579 4617 6404 8012 9095
0560 1789 3636 4779 6570 8034 9594
0595 1954 3657 4999 6833 8104 9731
0827 2183 4088 5020 6880 8311 9922
0841 2189 4102 5122 7314 8530 9924
0842 2354 4126 5224 7388 8581
0892 2376 4135 5483 7398 8617
0923 2412 4168 5528 7540 8781
0969 2603 4172 5738 7629 8854
1126 2663 4180 5841 7763 8914

DAY - MANI SERIES Dr No:37
1st Prize Rs.50000/- 249539
2nd Prize Rs.7000/- 28350
3rd Prize Rs.3500/-
09034 13421 18716 50766 55227
64009 65331 65985 90397 91298
4th Prize Rs.200/-
1538 1954 2704 4334 4810 5683 6084
8040 8203 8536
5th Prize Rs.100/-
0032 0568 1287 2829 5429 8150 8297
8629 9188 9288
6th Prize Rs.50/-
0080 2054 3688 4848 6259 7185 8542
0201 2177 3720 4924 6283 7237 8630
0225 2346 3789 5189 6355 7305 8693
0388 2647 3834 5211 6458 7361 8893
0414 2660 3865 5216 6473 7383 8917
0798 2861 3975 5258 6491 7410 9003
0926 3119 3987 5490 6553 7604 9190
1349 3237 4060 5521 6571 7728 9236
1353 3379 4433 5563 6661 7729 9528
1392 3434 4485 5839 6801 7789 9857
1729 3482 4614 5946 6840 8038
1747 3531 4627 6002 6878 8105
1875 3573 4734 6040 6908 8149
2026 3639 4752 6078 6910 8162
2040 3640 4806 6132 7024 8175

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:14/03/23

DAY - KUMARAN SERIES Dr No:178
1st Prize Rs.50000/- 336745
2nd Prize Rs.7000/- 29387
3rd Prize Rs.3500/-
00558 14966 30617 31794 39049
53146 54760 82465 89422 89597
4th Prize Rs.200/-
2128 2213 3141 4191 5571 5718 7658
7870 9067 9718
5th Prize Rs.100/-
0281 0516 2642 4513 5820 6650 7119
8131 9288 9364
6th Prize Rs.50/-
0039 1309 2335 4592 5934 7671 9109
0113 1376 2348 4659 6080 7692 9247
0206 1433 2794 4830 6102 7703 9407
0241 1588 2817 4907 6248 7860 9443
0242 1611 2877 5168 6458 7873 9458
0375 1712 2895 5238 6622 7934 9518
0455 1803 2951 5248 6667 7997 9613
0544 1812 3311 5489 6898 8022 9666
0548 1844 3395 5494 6926 8124 9885
0550 1888 3493 5517 7011 8212 9902
0771 2031 3636 5522 7017 8235
0874 2068 3698 5743 7271 8503
1051 2168 3910 5825 7476 8584
1116 2185 4132 5835 7478 8757
1186 2320 4590 5847 7530 8878

DAY - VISHNU SERIES Dr No:178
1st Prize Rs.50000/- 568271
2nd Prize Rs.7000/- 46785
3rd Prize Rs.3500/-
01344 13886 34498 39735 53030
70107 70412 83707 90066 90884
4th Prize Rs.200/-
0691 1307 2081 4831 5933 6187 6292
7555 7832 8511
5th Prize Rs.100/-
0091 0735 2675 2752 4952 5362 5605
5943 7434 9732
6th Prize Rs.50/-
0010 1784 3266 4639 6284 7478 9070
0259 1886 3501 4707 6444 7894 9295
0311 1896 3618 4794 6447 7966 9419
0402 1925 3903 4940 6594 7995 9490
0705 2011 3928 4943 6633 8240 9599
0748 2093 3980 5101 6681 8395 9644
0861 2097 4118 5161 6723 8438 9664
1069 2112 4172 5542 6998 8467 9738
1108 2449 4216 5739 7052 8564 9970
1266 2549 4319 5821 7092 8634 9983
1503 2748 4329 5837 7142 8737
1559 2913 4376 6005 7260 8756
1570 2953 4425 6010 7295 8886
1726 3085 4597 6061 7415 8940
1740 3166 4634 6144 7463 8972

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:14/03/23

SWARNALAXMI SERIES Dr No:178
1st Prize Rs.50000/- 417625
2nd Prize Rs.7000/- 74536
3rd Prize Rs.3500/-
18854 24790 35816 49276 53829
75345 76442 83459 89644 96321
4th Prize Rs.200/-
0250 2030 2049 2560 2787 4096 4911
7146 7287 7363
5th Prize Rs.100/-
0905 3288 3704 4477 4951 6408 8400
8877 9177 9443
6th Prize Rs.50/-
0107 0992 2014 3558 5243 7133 9189
0126 1015 2125 3591 5381 7386 9202
0181 1053 2304 3745 5405 7652 9330
0276 1054 2367 4073 6000 7777 9474
0312 1162 2478 4102 6199 7798 9559
0332 1199 2563 4202 6246 7808 9632
0346 1337 2594 4324 6382 7905 9757
0393 1478 2603 4429 6626 7946 9818
0403 1561 2685 4594 6643 8251 9925
0406 1784 2710 4607 6679 8469 9997
0418 1825 3061 4724 6683 8546
0439 1857 3064 4765 6816 8561
0565 1860 3133 4830 6839 8931
0838 1915 3429 4932 6984 9136
0924 1976 3447 5067 7011 9145

DAY - LION SERIES Dr No:37
1st Prize Rs.50000/- 173154
2nd Prize Rs.7000/- 54682
3rd Prize Rs.3500/-
13648 25945 39560 39567 49607
49676 54029 64453 84644 94681
4th Prize Rs.200/-
0155 2712 2768 3420 4534 5526 6176
8367 9139 9949
5th Prize Rs.100/-
0876 1812 2369 5258 5423 5761 6701
6891 8993 9373
6th Prize Rs.50/-
0148 1633 2810 4447 6452 7998 9569
0194 1803 2961 4603 6491 8040 9615
0205 1873 3027 4939 6545 8106 9645
0218 1964 3038 4979 6615 8253 9685
0426 1982 3102 5099 6628 8333 9729
0489 2085 3288 5247 6683 9005 9759
0526 2261 3358 5305 6747 9028 9816
0789 2326 3385 5672 6751 9074 9872
0805 2460 3417 5754 6860 9100 9921
0961 2479 3547 5897 6898 9200 9944
1064 2519 3936 5930 7176 9355
1262 2618 4067 5989 7262 9376
1276 2654 4312 6025 7479 9402
1290 2663 4345 6193 7729 9429
1502 2785 4376 6295 7846 9488

# టిఎస్‌పిఎస్‌సి పరీక్ష ప్రశ్నలకూ కరవైన భద్రత

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్ పిఎస్‌సి)లో వెలుగుచూసిన మూడు ముఖ్యమైన పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాల లీకేజి కమిషన్ పరువు, ప్రతిష్టను మూసీనది పాలు చేసింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగాలంటే నిరుద్యోగులకు వున్న క్రేజిని ఆసరగా తీసుకున్న ఇద్దరు ఉద్యోగులు ఇదే అదనుగా లీకేజి వ్యవహారానికి తెరతీసి గోల్‌మాల్ కార్యకలాపాలకు పాల్పడిన వైనం రాష్ట్రంలో సంచలనం రేపింది. మొదట రెండు పరీక్షలకు సంబంధి ంచిన ప్రశ్నా పత్రాలే లీక్ అయినట్లు భావించినా నిందితులు అరెస్టయ్యాక మరో పరీక్షా ప్రశ్నా పత్రం కూడా లీక్ అయినట్లు పోలీసులు తేల్చడంతో కమిషన్‌తో పాటు పోలీసు అధికారులు సైతం నివ్వెర పోయారు. టిఎస్‌పిఎస్‌సికి విశ్రాంత ఐఎఎస్ అధికారి జనార్దన్ రెడ్డి కేబినెట్ ర్యాంక్‌లో ఛైర్మన్‌గా వుండగా మరో సీనియర్ ఐఎఎస్ అధికారిని అనితా రామచంద్రన్ కార్యదర్శిగా వున్నారు. దీంతో పాటు టిఎస్‌పిఎస్‌సి నిర్వహించే పరీక్షలపై విజిలెన్స్, పోలీసు శాఖ నిరంతం నిఘా వుంచుతుంటుంది. నాంపల్లి వద్ద గల టిఎస్‌పిఎస్‌సి అన్యులకు ప్రవేశం నిషిద్ధం. ఇక్కడ పనిచేసే ఉద్యోగులపైనా నిఘా వుంటుంది. టిఎస్‌పిఎస్‌సిలో ఇంత పగడ్బందీ భద్రతా వ్యవస్థ వు న్నా సాక్షాత్ కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్ పిఎగా పనిచేస్తున్న పులిదిండి ప్రవీణ్ కుమార్, అవుట్ సోర్సి ంగ్ ఉద్యోగి అట్ల రాజశేఖర్‌లు ఇంతపెద్ద నేరానికి బరితెగించడం కమిషన్‌లో వున్న భద్రతలోని డొల్లతనాన్ని తేటతెల్లం చేసింది. ఇదే సమయంలో విజిలెన్స్, పోలీసు విభాగాల పర్యవేక్షణలేమిని హంబక్‌గా తేల్చింది. తాజా గోల్‌మాల్‌లో గత ఏడాది అక్టోబర్ నెలలో జరిగిన గ్రూప్ వన్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నా పత్రం కూడా లీక్ అయినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ వన్, గ్రూప్ 2 మొదలుకొని అనేక విభాగాలకు సంబంధించి ఎటా వేల సంఖ్యలో ఉద్యోగాల భర్తీని టిఎస్‌పిఎస్‌సి నిర్వహిస్తుండడం తెలిసిందే. ఇందుకోసం లక్షలాది మంది నిరుద్యోగులు నిద్రాహారాలుమాని గంటల తరబడి చదువుకుంటుండడం విదితమే. టిఎస్‌పిఎస్‌సి నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు నిత్యం ఎదురుచూస్తూనే వుండడం వెనుక వుండే ప్రధాన లక్ష్యం ఇందులో ఏదైనా మంచి కొలువు సాధిస్తే జీవితంలో స్థిరపడిపోవచ్చనే ఆశ. టిఎస్‌పిఎస్‌సి నిర్వహించే పరీక్షల పై ఇప్పటి వరకు నిరుద్యోగులు పెట్టుకున్న ఆశలన్నీ తాజాగా వెలుగు చూసిన మూడు పరీక్షల ప్రశ్నా పత్రాల లీకేజితో నీరుగారి పోయింది. ఇప్పటి వరకు పదవ తర గతి, ఇంటర్, డిగ్రీ, ఎంసెట్ పరీక్షల లీకేజి, స్కాంల గురించి విన్నాం. కొన్నిసార్లు సివిల్ సర్వీస్ పరీక్షలు కూడా లీక్ అయిన ఉదంతాలు కూడా వున్నాయి. అయితే ఉ మ్మడి ఎపి హయాంలో ఎపిపిఎస్‌సి నిర్వహించిన పలు పరీక్షలకు సంబంధించిన ప్రశ్నలు లీక్ అయిన ఉదంతాలు వున్నా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత గ్రూ ప్ వన్ పోస్టులతో పాటు భారీ ఎత్తున ఇతర విభాగాల్లో ఉద్యోగాల భర్తీ చేబట్టడం ఇదే తొలిసారి.

> విశ్రాంత ఐఎఎస్ అధికారి ఛైర్మన్, మరో సీనియర్ ఐఎఎస్ అధికారిణి కార్యదర్శిగా ఉన్న కమిషన్‌లో భద్రత డొల్ల
>
> గ్రూప్-1 పరీక్ష ప్రశ్నపత్రం కూడా లీక్ అయినట్లు అనుమానాలు
>
> చోద్యం చూస్తున్న పోలీసు, విజిలెన్స్ విభాగాలు

ఇంతకు ముందు గ్రూప్ 2 పోస్టులతో పాటు పలు ఇతర విభాగాల పోస్టుల భర్తీలు జరిగినా వీటిపై వివాదాలు వెలుగు చూడలేదు. ఇక తాజా వివాదాన్ని పరిశీలిస్తే టిఎస్‌పిఎస్‌సి గత ఏడాది అక్టోబర్ నెలలో గ్రూప్ వన్ పోస్టుల కోసం భర్తీలు నిర్వహించింది. ఆ తరువాత వరుసగా అనేక విభాగాల్లోని పోస్టుల భర్తీ నిర్వహించసాగింది. ఈ క్రమంలోనే ఈ నెల 12వ తేదీన జరగాల్సి న పట్టణ భవన ప్ర ణాళిక పర్యవేక్షణ అధికారుల పోస్టుల భర్తీ, ఈ నెల 15వ తేదీన జరగా ల్సిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాల పేపర్ లీక్ అయింద నే నేపథ్యంలో వాటిని సర్కారు 11వ తేదీ రాత్రి ఆకస్మికంగా రద్దు చేసింది. 100కు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్‌చేసి అందించిన సమాచారం ఆధారంగా వీటిని సర్కా రు రద్దు చేసి, పోలీసు శాఖచేత విచారణ జరిపించగా మొత్తం వ్యవహారం బట్టబయలయ్యింది.

**హనీట్రాప్ పద్ధతిలో మూడు పరీక్షల ప్రశ్నపత్రాల లీక్ చేసిన ప్రవీణ్**

ఇదిలావుండగా టిఎస్‌పిఎస్‌సిలో వెలుగు చూసిన గోల్‌మాల్‌కు ఇప్పటి వరకు అందిన సమాచారంలో కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్ వద్ద పిఎగా వున్న ప్ర వీణ్ సూత్రధారిగా తేలింది. ఇతనికి అవుట్ సోర్సి ంగ్ పద్ధతిలో కమిషన్‌లో టెక్నికల్ విభాగంలో వున్న రాజశేఖర్ సహాయం అందించినట్లు తేలింది. టిఎస్‌పిఎస్‌సిలో 2017లో వెరిఫికేషన్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా చేరిన ప్రవీణ్ ఆ సమయంలో టీచర్ల భర్తీకి పరీక్ష రాసిన మహబూబ్‌నగర్‌కు చెందిన రేణుక అనే మహిళతో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం ఆధారంగానే ఆమెకు అప్పట్లో పరీక్షా ప్రశ్న పత్రం అందించినట్లు ఆరోపణలు వున్నాయి. దీంతో అప్పట్లో ప్రభుత్వ గురుకుల హి ందీ టీచర్ ఉద్యోగం పొందిన రేణుక ఆ తరువాత కూడా ప్రవీణ్‌తో సాన్నిహిత్యం కొనసాగించింది. అప్పటి నుంచి అంటే 2018 నుంచి ప్రవీణ్‌ను కలిసేందుకు వందల సార్లు రేణుక టిఎస్‌పిఎస్‌సి కార్యాలయానికి వచ్చింది. టిఎస్‌పిఎస్‌సిలో జూనియర్ అసిస్టెంట్‌గా వున్న ఓ చిరుద్యోగి వద్దకు ఒక మహిళ ఇన్నిసార్లు కలిసేందుకు ఎందు కు వచ్చిందనే విషయాన్ని టిఎస్‌పిఎస్‌సి వద్ద వున్న భద్రతా సిబ్బంది పరిశీలించక పోవడంతో వీరి ఆగడాలు ఇంతకాలం సాగాయి. ఇలా రేణుకతో వున్న సాన్నిహిత్య ంతో ఇతర పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలను కూడా ప్రవీణ్ రాజశేఖర్‌తో కలిసి లీక్ చేసినట్లు తేలింది. వీరి గోల్‌మాల్ ఇప్పటివరకు యధేచ్ఛగా కొనసాగినా ఈ నెల ఐదవ తేదీ జరిగిన ఎఈ పరీక్షల ప్రశ్నా పత్రంతో పాటు ఈ నెల 12వ తేదీన జరగాల్సి న పట్టణ భవన ప్రణాళిక పర్యవేక్షణ అధికారుల పోస్టుల భర్తీ, ఈ నెల 15వ తేదీన జరగా ల్సిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాల లీకేజిలో డబ్బుల విషయంలో తేడావచ్చి రట్టయ్యింది. ప్రవీణ్‌కు సన్నిహి తురాలైన రేణుక మొదట ఎఈ పరీక్ష ప్రశ్నా పత్రాన్ని విజయంతంగా లీక్‌చేసి, దండిగా దండుకుంది. ఆ తరువాత పట్టణ భవన ప్రణాళిక పర్యవేక్షణ అధికారుల పో స్టుల భర్తీ, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల ప్రశ్నా పత్రాలను కూడా ఇదే విధంగా లీక్ జరిగేలా చూసింది. అయితే వీటిని తనకు నమ్మకంగా వుండే కొందరికి ఎక్కు వ మొత్తంలో అమ్మాలని చూసినా, ఇందులో ఒక అభ్యర్థి తక్కువ మొత్తం ఇవ్వడం, ఇందుకు రేణుక తిరస్కరించడంతో సదరు యువకుడు 100కు ఫోన్‌చేసి మొత్తం వ్యవహారాన్ని కక్కేశాడు. దీంతో మొత్తం స్కాం వెలుగు చూసి తొమ్మిది మంది నిందితులు అరెస్టయ్యారు. ఈ గోల్‌మాల్‌లో ఇప్పటి వరకు తొమ్మిది మంది పట్టుబడి నా మరింత మంది వుండే వీలుందని సమాచారం. మొత్తం మీద టిఎస్‌పిఎస్‌సిలో వెలుగుచూసిన గోల్‌మాల్ బాగోతం సర్కారుకు మచ్చతెచ్చిందని చెప్పాలి.



దివంగత పోలీసు అధికారి విజయరామారావు భౌతికకాయంపై పుష్పగుచ్ఛం వుంచి నివాళులు అర్పించిన సిటీ కొత్వాల్ ఆనంద్

## విజయరామారావు భౌతికకాయానికి కొత్వాల్ నివాళి

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** దివంగత ఐపిఎస్ అధికారి కె.విజయరామారావు భౌతికకాయానికి సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ నివాళులు అర్పించారు. విజ య రామారావు సోమవారం రాత్రి మరణించడం తెలిసిందే. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో వున్న భౌతికకాయాన్ని కొ త్వాల్ ఆనంద్ మంగళవారం సందర్శిం చిన తరువాత పుష్పగుచ్ఛం వుంచి నివాళులు అర్పించారు. అనంతరం విజయరామారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పార్లమెంటు సమావేశాలు ఉన్న నేపథ్యంలో

## 18న సమయమిస్తే విచారణకు హాజరవుతా

మహిళా కమిషన్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ లేఖ

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈనెల 15వ తేదిన మహిళా కమిషన్ ఎదుట హాజరు కాలేకపోతున్నానని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మహిళా కమిషన్‌కు లేఖ రాసారు. ఈ నెల 13వ తేదిన మహిళా కమిషన్ ఎదుట హాజరు కావాలని సూచించారని, ఈ నేపథ్యంలో పార్లమెంటు సమావేశాల కారణంగా నేపథ్యంలో హాజరు కాలేకపోతున్నానని, ఈనెల 18న శనివారం సమయమిస్తే విచారణకు హాజరు అవుతానని బండి సంజయ్‌కు లేఖలో పేర్కొన్నారు. అలాగే తాను కమిషన్ ఎదుట హాజరయ్యే అంశంపై వివరాలు అందించగలిగితే... తాను విచారణ సమయానికి పూర్తి స్థాయి సన్నద్ధతో ఉంటానని, వివరణ ఇవ్వడం సులభమవుతోందని తెలిపారు.

## మంత్రి కెటిఆర్ ఆస్తులపై సిట్టింగ్‌జడ్జితో విచారణ జరిపించాలి

బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి కెటిఆర్ ఆస్తులపై సిట్టింగ్ జడ్జిడతో విచారణ జరిపించాలని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.



మంత్రి కెటిఆర్ దగ్గర ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని ఆరోపించారు. 2009లో కెటిఆర్ ఆస్తులు నాలుగు కోట్లు ఉండగా, 2014 ఎన్నికలు వచ్చే సరికి రూ.8కోట్లు అయ్యాయన్నారు. ఆ తరువాత 2018 ఎన్నికల నాటికి రూ.42కోట్ల ఆస్తులుపెరిగాయన్నారు. రూ.4 కోట్ల నుంచి రూ.42కోట్లు ఎలా పెరిగాయని ప్రశ్నించారు. దీనిపై తెలంగాణ ప్రజలు ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో నెలకొల్పే పరిశ్రమల్లో కెటిఆర్‌కు వాటా ఇవ్వాల్సిందేనని, ఇలా అధికార దుర్వినియోగంతో మంత్రి కెటిఆర్ తన ఆస్తులను సంపాదించారన్నారు.




## పెద్ద నోట్ల రద్దు వల్ల దేశానికి రూ.5లక్షల కోట్ల నష్టం

బిజెపి వాగ్దానాల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలి: మంత్రి హరీశ్‌రావు డిమాండ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 14:** పెద్ద నోట్ల రద్దు అట్టర్ ఫ్లాప్ అయిందని, దీని వల్ల దేశానికి రూ.5లక్షల కోట్ల నష్టం వాటిల్లిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. పెద్ద నోట్ల రద్దు, దాని పర్యావసనాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని,దేశ ప్రజలకు ప్రధాని నరేంద్రమోడీ క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం బిఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్,కృష్ణమోహన్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, ఎమ్మెల్సీలు దండే విఠల్, దేశపతి శ్రీనివాస్‌లతో కలిసి మంత్రి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. పెద్ద నోట్ల రద్దు విఫలమని కేంద్రమే ఒప్పుకుందని మంత్రి గుర్తు చేశారు. పెద్ద నోట్ల రద్దుపై బిజెపి నేతలు ఎందుకు మాట్లాడరు? చలామణిలో ఉన్న నగదుపై కేంద్రం చెప్పేవి అన్ని అబద్ధాలే అని పేర్కొన్నారు. దొంగనోట్ల సంఖ్య 54 శాతం పెరిగినట్లు ఆర్‌బిఐనే చెప్పిందని తెలిపారు. బిజెపి అధికారంలోకి రాకముందు ప్రజలు వాడే నగదు తక్కువ. ప్రస్తుతం చలామణిలో ఉన్న నగదు రెట్టింపు అయింది. 2014కు ముందు దేశ జీడీపీలో 11 శాతం నగదు ఉండేది. ప్రస్తుత దేశ జీడీపీలో 13శాతానికి పైగా నగదు చలామణిలో ఉంది. పెద్ద నోట్ల వాడకం పరిమితం కాలేదు... రెట్టింపు అయిందని పేర్కొన్నారు. దేశంలో నల్లధనం,అవినీతి పెరిగినట్లు తెలుస్తోందని హరీశ్‌రావు తెలిపారు. బిజెపి పాలనలో మాదక ద్రవ్యాల రవాణా,టెర్రరిజం పెరిగిపోయింది. కేంద్రం చెప్పిన డీమానిటైజేషన్ లక్ష్యాలు ఒక్కటి కూడా నెరవేరలేదు. ప్రధాని చెప్పిన 5 ట్రిలియన్ ఎకానమీ ఒక జోక్, పెద్ద నోట్ల మార్పు కోసం క్యూలైన్‌లో నిలబడి 108 మంది చనిపోయారు. పెద్ద నోట్ల రద్దు వల్ల 62లక్షల మంది ఉపాధి కోల్పోయారు. బిజెపి తొమ్మిదేండ్ల పాలనలో వంద లక్షల కోట్లు అప్పు చేసింది. దేశంలో అవినీతి, ఆకలి పెరిగిపోతుంది.బిజెపి అధికారంలోకి వచ్చాక ధరలు మూడింతలు పెరిగాయని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బిజెపి చెప్పేది ఒకటి, చేసేదొకటి దీనికి పెద్ద ఉదాహరణ పెద్ద నోట్ల రద్దు అని ఎద్దేవా చేశారు. నోట్ల రద్దుపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ఇచ్చిన సమాధానంతో నిజాలు బయటకు వచ్చాయన్నారు. బిజెపి చేసేది చారాన, చెప్పేది బారానా అని,నోట్ల రద్దు గొప్పది కాదు గనుకే బిజెపి నేతలు దీనిపై మాట్లాడటం లేదని, మౌనం అంగీకారాన్ని సూచిస్తోందని పేర్కొన్నారు. నోట్ల రద్దుతో నకిలీ కరెన్సీ తగ్గకపోగా 54శాతం పెరిగిందని ఆర్‌బిఐ గణాంకాలు చెబుతున్నాయని ఆరోపించారు. నోట్ల రద్దు మొదటి లక్ష్యం దొంగ నోట్లను అరికట్టడం, ఇది అట్టర్ ఫ్లాప్ అయిందని, కరెన్సీ చలామణి తగ్గించి డిజిటల్ పేమెంట్స్ పెంచడం నోట్ల రద్దు మరో లక్ష్యమని ఇది కూడా అట్లర్ ఫ్లాప్ అయిందని తెలిపారు. రూ.500,రూ.1000 నోట్ల రద్దు అన్నారని, రూ.2వేల నోటు తెచ్చారని, పెద్ద నోట్ల వాడకం విపరీతంగా పెరిగిందన్నారు. సిడిబిటీ వెల్లడించిన సమాచారం మేరకు నల్లధనం బాగా పెరిగిందని,592 కేసుల్లో 40వేల కోట్ల నల్లధనం పట్టుకున్నారన్నారు.కొత్త నోట్ల ముద్రణకు రూ.21వేల కోట్లు ఖర్చు చేశారని, ఈ మొత్తంలో ఓ ప్రాజెక్టు పూర్తయ్యేదన్నారు. కేంద్రం ప్రతి రోజు చేస్తున్న అప్పు రూ.4618 కోట్లు అని, ఒక కోటీ ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పు మోడీ హయాంలో తెచ్చారని పేర్కొన్నారు.

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కడప ఎంపి అవినాష్‌రెడ్డిని

## నాలుగోసారి విచారించిన సిబిఐ అధికారులు

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి దివంగత సిఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో హైదరాబాద్ కేంద్రంగా సిబిఐ విచారణ మరోసారి జరిగింది. ఈ కేసులో అనుమానితుడుగా చెబుతున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి అవినాష్ రెడ్డిని ఇప్పటి వరకు మూడుసార్లు విచారించిన హైదరాబాద్ సిబిఐ అధికారులు తాజాగా మంగళవారం నాడు నాలుగున్నర గంటల పాటు విచారించి భిన్న అంశాలపై ప్రశ్నించారు. ఇదివరకు జరిగిన విచారణకు భి న్నంగా ఈసారి అవినాష్ రెడ్డి న్యాయవాది సమక్షంలో విచారణను నిర్వహించిన సిబిఐ అధికారులు ఈ ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేశారు.

> న్యాయవాది సమక్షంలో విచారణ..
>
> విడియో రికార్డింగ్ చేసిన అధికారులు

వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో హైదరాబాద్ కేంద్రంగా సిబిఐ విచారణ వేగం పుంజుకుంది. మొన్నటి వరకు ఎపి కేంద్రంగా సాగిన ఈ కేసు విచారణ సు ప్రీం కోర్టు ఆదేశాలతో హైదరాబాద్ సిబిఐకి మారడం తెలిసిందే. ఈ కేసు విచారణలో భాగంగా ఈ ఏడాది జనవరి నెల 28వ తేదీన మొదటి సారి, ఫిబ్రవరి నెల 24 వ తేదీన రెండసారి, ఈ నెల 10వ తేదీన మూడవసారి అవినాష్‌ను విచారించిన సిబిఐ తాజాగా మరోసారి విచారణ చేయడం సంచలనం రేపింది. కోఠిలోని సిబిఐ కార్యాలయానికి శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో వచ్చిన అవినాష్ రెడ్డిని మధ్యాహ్నం మూడున్నర గంటల వరకు సిబిఐ అధికారులు విచారించారు. అవి నాష్ రెడ్డిని సిబిఐ ఎస్‌పి రాంసింగ్ నేతృత్వంలోని బృందం విచారించింది. ఈ విచారణలో అవినాష్ రెడ్డి న్యాయవాదిని సిబిఐ అధికారులు తొలిసారిగా అనుమతించా రు. ఈ విచారణలో వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించి అనేక ప్రశ్నలను సిబిఐ బృందం అవినాష్ రెడ్డిని సంధించింది. సిబిఐ అధికారుల విచారణలో వివేకానంద రెడ్డి హత్యలో అప్పట్లో వెలుగు చూసిన వివరాల ఆధారంగా అవినాష్ రెడ్డిని ప్రశ్నలు సంధించారని సమాచారం. హత్య సమయంలో జరిగిన కొన్ని ఘటనలు, సాక్షాల మాయం, కొందరితో ఆయన అనేకమార్లు మాట్లాడిన విషయాలపై సిబిఐ ప్రశ్నించినట్లు తెలిసింది. విచారణ తరతువాత బయటకు వచ్చిన అవినాష్ రెడ్డి హైకోర్టు ఆదే శాల మేరకు మీడియాతో మాట్లాకుండానే వెళ్లిపోయారు. ఇంతకు ముందు జరిగిన విచారణల తరువాత మీడియాతో మాట్లాడి సిబిఐ పనితీరును ఆయన విమర్శించడ ం తెలిసిందే. దీనిపై సిబిఐ తరపు న్యాయవాది హైకోర్టులో అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఈసారి ఆయన మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. కాగా వివే కానంద రెడ్డి హత్య కేసు విచారణ హైదరాబాద్ సిబిఐకి బదిలీ అయిన తరువాత నెలన్నర వ్యవధిలో నాలుగుసార్లు ఆయన్ను విచారించడం గమనార్హం. కాగా ఈ కే సులో అ వినాష్ రెడ్డిని మరికొన్నిసార్లు సిబిఐ విచారించే వీలుందని తెలిసింది. మరోవైపు అవినాష్ రెడ్డి విచారణ సందర్భంగా వైకాపా కా ర్యకర్తలు సిబిఐ కార్యాలయా నికి రా వడంతో అక్కడ ఎలాంటి ఉద్రిక్తలు తలెత్తకుండా వుండేందుకు పోలీసులను మొహరించారు. స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాలను కూడా మొహరించారు. విచారణ తరువాత అవినాష్ రెడ్డి వెళ్లిపోగా ఆయనతో పాటు కార్యకర్తలు తరలివెళ్లారు.

## టిఎస్‌సెట్ మొదటిరోజు పరీక్ష ప్రశాంతం

ఉదయం 80 శాతం.. మధ్యాహ్నం 83శాతం మంది హాజరు

టిఎస్ సెట్ సభ్య కార్యదర్శి మురళీకృష్ణ

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లకు అర్హత కోసం నిర్వహించే .. తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్ష(టీఎస్ సెట్)-2023 పరీక్ష మంగళవారం ప్రశాంతంగా జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 30 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించినట్టు టీఎస్ సెట్-2023 సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ మురళీ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలోని టీఎస్ సెట్ కార్యాలయంలో ఓయూ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్ టీఎస్ సెట్‌కు సంబంధించిన కోడ్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, సెట్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ జి నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉదయం జరిగిన సెషన్‌లో 80.2 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారని చెప్పారు. మధ్యాహ్నం జరిగిన సెషన్‌లో 83 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్టు తెలిపారు. సెట్ పరీక్ష నేడు(బుధవారం) కూడా జరగనుంది. తరువాత శుక్రవారం రోజున కూడా టీఎస్ సెట్ పరీక్ష జరగనున్న విషయం తెలిసిందే.

## పేపర్ లీకేజీ వెనుక పెద్దల హస్తం

సిఎం స్పందించకపోవడం నిర్లక్ష్యానికి పరాకాష్ట

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి: పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి



**నిజామాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ ప్రశ్నపత్రం లీకేజీలో పెద్దల హస్తం ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా మోపాల్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రశ్నపత్రం లీకేజీ వల్ల లక్షలాది మంది నిరుద్యోగులు ఆందోళన చెందుతుంటే సిఎం కేసీఆర్ ఇప్పటి వరకు స్పందించకపోవడం నిర్లక్ష్యానికి పరాకాష్టగా ఉందని అన్నారు. పేపర్ లీకేజీపై ఇప్పటి వరకు ప్రభుత్వం గాని, టిఎస్‌పిఎస్‌సి అధికారులు కాని స్పష్టమైన వివరణ ఇవ్వలేకపోయారని ఆయన విచారం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీపై పరస్పర విరుద్ధమైన సమాచారం వస్తోందని, ముందు రోజు కంప్యూటర్‌లు హ్యాక్ అయినట్లు చెప్పారని, తరువాత హనీట్రాప్ జరిగిందని అన్నారని రేవంత్‌రెడ్డి వివరించారు. ప్రస్తుతం లీకేజీ జరిగిందని అంటున్నారని, వీటిలో ఏది నిజం అన్నది ప్రభుత్వం నిరుద్యోగులకు స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. టీఎస్‌సిఎస్‌సి ఏర్పాటుచేసిన తరువాత వివిధ శాఖల్లో ఉద్యోగాల భర్తీ కోసం పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నమోదు చేసుకోవాలని ప్రకటిస్తే, దాదాపు 30 లక్షల మంది నిరుద్యోగులు వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆయన అన్నారు. రాష్ట్రం ఏర్పడి 9 ఏళ్ల గడిచినా ఉద్యోగాలను భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. సకాలంలో ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం వల్ల దాదాపు 2 వేల మంది యువకులు ప్రాణాలు కోల్పోయారని, పెద్ద సంఖ్యలో యువత నైరాశ్యానికి లోనైందని ఆయన విచారం వ్యక్తం చేశారు. పోటీ పరీక్షలు నిర్వహించినా పలు కారణాలతో వాటిని రద్దు చేయడం నిరుద్యోగుల్లో ఆందోళనకు దారితీస్తోందని ఆయన విమర్శించారు. నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందని ఆయన ఆరోపించారు. గ్రూప్ 1 పేపర్ కూడా లీక్ అయ్యిందనే అనుమానం ఉందని, ఇప్పటి వరకు ఎన్ని పేపర్లు లీక్ అయ్యాయన్న విషయం ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఈ వ్యవహారంలో తన కుటుంబ సభ్యుల ప్రమేయం లేదని ముఖ్యమంత్రి కేసీఆర్ నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని రేవంత్ డిమాండ్ చేశారు. అంతకుముందు కమ్మర్‌పల్లిలో రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతు కమిషన్ ఏర్పాటుచేస్తామని, రైతులకు ఆరోగ్య బీమా కల్పిస్తామని అన్నారు. రెండు లక్షల రూపాయల మేర రుణమాఫీ చేస్తామని తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్ల కింద 5 లక్షల రూపాయలు ఇస్తామని, మూతపడ్డ చక్కెర కర్మాగారాన్ని ఆరు నెలల్లో తెరిపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఛత్తీస్‌గడ్ మోడల్ లో వ్యవసాయ డిక్లరేషన్ అమలుచేస్తామని అన్నారు. గుజరాత్ మోడల్ అంటే ఇద్దరు అమ్మేటోళ్లు, ఇద్దరు కొనేటోళ్లే ఉంటారని ఎద్దేవా చేశారు. తెలంగాణ మోడల్ అంటే మూడు వేల వైన్ షాపులు, 60 వేల బెల్ట్ షాపులుగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే కుటుంబ పాలన పోవాలని, బంగారు తెలంగాణ పేరుతో బాగుపడింది కేసీఆర్ కుటుంబమేనని రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పెద్దలు అమ్ముడుపోయారని తాను చెప్పలేదని, తన మాటలను వక్రీకరించి కొందరు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని రేవంత్‌రెడ్డి వివరణ ఇచ్చారు.

## 'మోడీ దర్శకత్వం వహించారు' అని మాత్రం అనొద్దు

ఆస్కార్ అవార్డులపై ఖర్గే కామెంట్స్‌తో రాజ్యసభలో నవ్వులు!

**న్యూఢిల్లీ, మార్చి 14:** మంగళవారం రాజ్యసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే భారత్‌కు ఆస్కార్ అవార్డులు రావడంపై చేసిన వ్యాఖ్యలు అధికార, ప్రతిపక్ష సభ్యుల్ని నవ్వుల్లో ముంచెత్తాయి. తెలుగు చలనచిత్రం ఆర్‌ఆర్‌ఆర్‌లోని నాటునాటు పాటతోపాటు' ది ఎలిఫాంట్



విస్పరర్స్ లఘు డాక్యుమెంటరీకి ఆస్కార్ అవార్డులు వచ్చిన సందర్భంగా విజేతలకు ఖర్గే అభినందనలు తెలిపారు. అవి రెండూ దక్షిణాది చిత్రాలు కావడం తమకెంతో గర్వంగా ఉన్నదన్నారు. అయితే, ఆ అవార్డుల క్రెడిట్‌ను అధికార పార్టీ(బిజెపి) తమ ఖాతాలో వేసుకోవద్దంటూ ఖర్గే సరదాగా చేసిన కామెంట్స్ నవ్వులు పూయించాయి.

' భారతీయ చిత్రాలకు ఆస్కార్ అవార్డులు రావడం గర్వకారణం. అయితే, నా విజ్ఞప్తి ఏంటంటే..అధికార పార్టీ ఈ క్రెడిట్ తీసుకోకూడదు. మేమే దర్శకత్వం వహించాం. మేమే రాశాం. ప్రధాని మోడీ దర్శకత్వం వహించారు..ఇలా అనొద్దు. అదొక్కటే నా అభ్యర్థన అని ఖర్గే అనడంతో సభలోని వారంతా ఒక్కసారిగా నవ్వుకున్నారు. ఖర్గే వ్యాఖ్యలతో ప్రతిపక్షాల సభ్యులేగాక రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్, అధికారపక్ష నేత పీయూష్ గోయల్, మంత్రులు ఎస్.జైశంకర్, మన్‌సుఖ్ మాండవీయ, తదితరులు నవ్వుతూ కనిపించారు.

## రైతుల అభివృద్ధే ధ్యేయంగా ఇక్రిశాట్, ఎన్‌ఐఆర్‌డిపిఆర్‌ల మధ్య ఒప్పందం

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా రైతుల అభివృద్ధి, వ్యవసాయ రంగం బలోపేతం లక్ష్యంగా వ్యవసాయ రంగంలో అంతర్జాతీయ పరిశోధనా సంస్థ ఇక్రిశాట్ (ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ ది సెమీ ఎరిడ్ ట్రాపిక్స్) వివిధ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ రుర్బన్ మిషన్ కింద ఎంపిక చేసిన క్లస్టర్లలో ఆరుతడి పంటలు, వాతావణ, స్మార్ట్ ఫార్మింగ్ ప్రోత్సహించేందుకు హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ఎన్‌ఐఆర్‌డీపీ కార్యాలయంలో ఇక్రిశాట్‌కు, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయితీ (ఎన్‌ఐఆర్‌డీపీఆర్) మధ్య కీలక పరస్పర అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ మేరకు ఒప్పంద పత్రాలపై ఇక్రిశాట్ డైరక్టర్ జనరల్ డాక్టర్ జాక్వెలిన్ హ్యూస్, ఎన్‌ఐఆర్‌డీపీఆర్ డైరక్టర్ జనరల్ డాక్టర్ జి నరేంద్రకుమార్ సమక్షంలో ఇరు సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు.

గ్రామీణ అభివృద్ధి, పేదరిక నిర్మూలన, గ్రామ స్థాయిలో ఆహార భద్రతపై గణనీయమైన ప్రభావం చూపుతుందని ఈ సందర్భంగా వెల్లడించారు. రెండు సంస్థలు తమ ఉమ్మడి లక్ష్యాలు సాధించడంతో పాటు, ఆసియా, ఆఫ్రికాలో రుర్బన్ కమ్యూనిటీలకు మంచి భవిష్యత్‌ను సృష్టించేందుకు కృషి చేస్తాయి. వాతావరణ మార్పుల నేపథ్యంలో గ్రామీణ వ్యవస్థాపకత అభివృద్ధి, విలువ గొలుసు అభివృద్ధి, అంతర్జాతీయ ఉత్తమ విధానాలు పంచుకోవడం, గుర్తించబడిన వ్యవసాయ, గ్రామీణ సాంకేతిక పరిజ్ఞానాల స్కేలింగ్ వంటి రంగాల్లో ఈ రెండు సంస్థల మధ్య సహకారం ప్రోత్సహించడమే ఈ ప్రాజెక్టు లక్ష్యంగా పేర్కొన్నారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల ద్వారా పేదరిక నిర్మూలన కోసం అంతర్జాతీయ ఉత్తమ పద్ధతులను ప్రోత్సహించడం జరుగుతుంది.

తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కార్యనిర్వాహక ఇంజనీరు, నీటిపారుదల శాఖ విభాగం, అశ్వారావుపేట HQ మండలపల్లి పరిధిలో పనిచేయుటకు టెండర్ నోటీసు నెం. 65/2022-23. అంచనా విలువ మొత్తం రూ.21.38 లక్షలకు టెండర్లు ఆహ్వానించడమైనది. టెండర్ల తేదీ: 14.03.2023 ఉదయం 10.00 గం.ల నుండి తేదీ: 21.03.2023, మధ్యాహ్నం 01.00 గం.ల వరకు లభించును. గమనిక: మిగతా వివరాలకు www.tender.telangana.gov.in లో చూడగలరు.
సం/-.కె.సురేష్ కుమార్, బి.ఇ., కార్యనిర్వాహక ఇంజనీరు, నీటిపారుదల శాఖ విభాగం, అశ్వారావుపేట HQ మండలపల్లి.
DIPR.No.13252-PP/CL/Advt/1/2022-23 తేదీ: 14.03.2023

వార్త

బోధిస్తున్నామని తెలియకుండానే ప్రజలకు బోధించాలి. తెలియని విషయాలను మరచిపోయిన విషయాలన్నట్లుగా నేర్పాలి.
-పోప్

# ప్రజారోగ్యాన్ని పీలుస్తున్నదెవరు?

జనారోగ్యమే జాతి మహాభాగ్యం. దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. అటుకేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు కూడా ఆరోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యలగూర్చి రాజ్యాంగంలో పొందు పరిచారు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటి పోయినా అందరికి కనీస ఆరోగ్య వసతులు కల్పించ దంలో కేంద్ర,రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాల దాడుల పరంపర కొన సాగుతూనే ఉన్నది. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకుతాముగా తెచ్చుకొని సమాజంపై వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుత్తున్నవిగా చెప్పొచ్చు. ఇవన్నీకలిసి ప్రజారోగ్యంపై దాడులపరంపర కొనసాగిస్తూనే ఉన్నాయి. ఇందులో కొన్ని వ్యాధుల నియంత్రణ డాక్టర్లకు కూడా సాధ్యంకావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సము పార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాల్‌కు వారూవీరు అనే తేడాలేకుండా అందరూ బలైపోతూనే ఉన్నారు. ఆశక్తి ముందు మాన వుడు ఎప్పుడూతలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు వస్తూనే ఉన్నాయి. కోట్లాది మంది రోగ పీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. మొన్నటివరకు ప్రపంచాన్ని గడగడ లాడించిన కరోనారక్కసి కొంత శాంతించినా దాని ప్రభా వం నుండి ఇంకా పూర్తిగా బయటపడలేనివారు ఎందరో ఉన్నారు. ఇప్పుడు తాజాగా రకరకాల కరోనా వేరియంట్ల పేరుతో ప్రజారోగ్యంపై దాడి జరుగుతున్నది. జ్వరం, దగ్గు, ఒళ్లునొప్పులు లాంటి వాటితో దేశవ్యాప్తంగా కోట్లాది మంది తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. మరణాలు కూడా ఇప్పుడే ప్రారంభమైనట్లు అధికార వర్గాలే అంటు న్నాయి. ఎలాంటి రుగ్మతలు లేకుండా ఆరోగ్యంగా ఉండి రోగనిరోధకశక్తి ఉన్నవారు ఇలాంటి వ్యాధుల నుండి బయటపడుతున్నారని డాక్టర్లు చెబుతున్నారు. గతంలో వచ్చిన స్వైన్‌ఫ్లూ, ఎబోలా, చికెన్‌గున్యా, తది తర వ్యాధుల నుంచి కూడా రోగనిరోధక శక్తి ఉన్నవారు బయటపడిన దాఖలాలున్నట్లు వైద్యులు చెప్తున్నారు. మధుమేహం, గుండెపోటు, రక్తపోటు తదితర వ్యాధు లున్నవారు తట్టుకోవడం కష్టమని, వారు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఇటీవల గుండెపోటుతో మరణించేవారి సంఖ్య బాగా పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. కరోనా వ్యాధిబారినపడి మందులతో బయటపడినవారిలోనే ఎక్కువగా ఈ గుండెపోటు వస్తు న్నట్లు డాక్టర్లు చెప్తున్నారు. వయసుతో సంబంధం లేకుండా ఇరవై, ఇరవైఐదేళ్ల యువకులు కూడా ఇటీవల గుండెపోటుతో ప్రాణాలు వదులుతున్నారు. వీటన్నింటికి ముందుజాగ్రత్తచర్యలుగా పరీక్షలతోపాటు శరీరంలో ఇమ్యూనిటీని పెంచుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తు న్నారు. ఇప్పుడు ఈ విషయం కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెప్తూనే ఉన్నారు. ప్రజలకు ఈవాస్తవాలు తెలియనివికావు. రోగనిరోధకశక్తిని ఎందుకు పెంచుకోలేక పోతున్నారు?ఈ రోగాలకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు?తదితర అంశాలను పరిశీలిం చాల్సిన సమయ మిది. రోగనిరోధకశక్తి ఒక్కరోజులోనో, నెలరోజుల్లోనో పెరిగేదికాదు. బాల్యం నుండి సమతుల్య మైన మంచి పోషకవిలువలు కలిగిన ఆహారంఅందివ్వాలి. ఏమేరకు అందరికి అందుతున్నాయో ప్రత్యేకంగా చెప్పా ల్సిన పని లేదు. పౌష్టికాహారలోపంతో దేశంలో కోట్లాది మంది ప్రధా నంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్థాకలితో అలమటి స్తున్నవారు కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగ నిరోధక శక్తి ఎలా వస్తుంది?ఎక్కడి నుంచి వస్తుంది? మరొకపక్క ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ధూమపానం, మద్యపానంవల్ల జరుగు తున్న అనర్థాలు అన్నీఇన్నీ కావు. ఒక్కమాటలో చెప్పాలంటే మద్యపానం, ధూమ పానం ఈ రెండూ మానవజాతిని పీడిస్తున్న భూతాలని చెప్పొచ్చు. ఒకటి బ్రహ్మారాక్షసి అయితే మరొకటి పిశాచి. మద్యపానాన్ని పెంచిపోషిస్తూ ఆదాయవనరుగా మలుచు కుంటున్న పాలకులు ధూమ పానం విషయంలో ఏదో నియంత్రణచర్యలు తీసుకుం టున్నట్లు చెప్తున్నారు కానీ ఆచరణలో చూపించలేకపో తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 130 కోట్ల మందికిపైగా ధూమపానంతో మునిగితేలు తుంటే భారతదేశంలో ఇరవై కోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీ తాగేవారే ఎక్కువ. బీడీలు,సిగరెట్లు సరదాగా ప్రారంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పది హేనేళ్ల వయసులోనే ఇది ఆరంభంకావడం ఆందోళన కలిగించే అంశం. చుట్టా, బీడీ, సిగరెట్, హుక్కా, రూపు రేఖల విలాసాల్లో తేడాలే కానీ వాటన్నింటికి మూలం పొగాకు. ప్రపంచవ్యాప్త అనారోగ్య కారణాల్లో ధూమపానం రెండో స్థానానికి చేరుకున్నది. ధూమపానం చేసేవారికే కాదు వారి చుట్టుపక్కల ఉన్నవారికి కూడా వ్యాధులను వ్యాపింపచేయగలిగిన శక్తి దానికి ఉంది. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిదివందలకుపైగా విషవాయువులున్నట్లు గుర్తించారు. ఇవి కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధు లను కూడా వ్యాపింపచేస్తున్నాయి. కొవిడ్‌కు సంబంధించి కూడా ధూమపానప్రియులు అత్యంత జాగ్రత్తగా ఉండా లని డాక్టర్లు సూచిస్తున్నారు. ఇవేకాదు కల్తీ కూడా ప్రజా రోగ్యాన్ని కాటువేస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో రోగనిరోధ కశక్తి ఎలా పెరుగుతుంది? ఎలా పెంచుకోవాలో పాలక పెద్దలు ఆలోచించాల్సిన తరుణమిది.

> నేటి బాధ్యతలను అకుంఠిత దీక్షతో నెరవేరిస్తే, రేపటి కర్తవ్యమేమిటో గ్రహించడానికి ఇబ్బంది ఉండదు.


సర్దార్ వల్లభాయ్ పటేల్

> బలహీనతను ఎదుర్కొనడానికి మార్గం దానిని గురించి విచారించడంకాక, బలాన్ని గురించి ఆలోచించడమే.


స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### నాటు..నాటు..గ్రేటు.. గ్రేట్

తెలుగు సినిమా ఆస్కార్ స్థాయికి మొదటిసారి వెళ్లింది. నిలిచింది. గెలిచింది. దేశానికి ఆస్కార్ సాధించిన మొదటి భారతీయ ఫీచర్ ఫిల్మ్‌గా చరిత్రలో నిలిచిపోనుంది. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలోని 'నాటు నాటు' పాట బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ గెలుచుకొని ఆఘనత సాధించిన మొదటి భారతీయసినిమా విభాగమైంది. ప్రపంచంలో సినీ రంగంలో ప్రతిష్టాత్మక అవార్డుగా ఆస్కార్‌ని భావిస్తారు. అయితే ఆ వేదికపై నేరుగా భారతీయ సినిమాలు విజేతలుగా నిలబడ్డ క్షణాలు దాదాపులేవు. ఈ ఘనత సాధించిన పాటకిప్రాణంపోసిన సంగీత దర్శకుడు కీరవాణి,రచయిత చంద్రబోసు,దర్శకుడు రాజమౌళి, గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవలు అభినందనీయులు. తెలుగు సినిమా పాన్ ఇండియా ఎల్లలు దాటి పాన్ వరల్డ్ స్థాయికి చేరుకుంటే ఆ పరిశ్రమకే కాకుండా అందరికీ గర్వకారణం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### బోగస్ ఓట్లపై కఠిన చర్యలు తీసుకోవాలి!

రాష్ట్ర శాసన మండలికి జరిగిన ఎన్నికల్లో అనేక మంది అర్హత లేనివారు ఓటింగ్‌లో పాల్గొనడం జరిగింది. అర్హత లేనివారిని నమోదు చేయించినవారు,నమోదుచేసిన అధికారులు, ఓటింగ్ లో పాల్గొన్నవారిని గుర్తించి కఠినంగా శిక్షించాలి. బోగస్ డిగ్రీ సర్టిఫికేట్స్ ఎలా వచ్చాయో దర్యాప్తు జరపాలి. ఇందుకు ఎన్నికల సంఘం చొరవ చూపాలి. కొన్ని దుష్టశక్తుల చేతిలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలయితే ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది. రాజకీయ పక్షాలు, మేధావులు ఈ మేరకు ఎన్నికల సంఘాన్ని కోరాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ట్రాఫిక్ సిగ్నల్ సంఖ్యను పెంచాలి

ప్రపంచంలో భారతదేశం జనాభాపరంగా 2వస్థానంలో ఉంది. జనాభా పెరిగిన రీతిలో వాహనాల సంఖ్య కూడా పెరుగుతుంది. కనుక పట్టణాలు, జిల్లా కేంద్రాలు, రాష్ట్ర రాజధానిలో ప్రస్తుతం ఉన్న సిగ్నల్స్ సంఖ్యను రద్దీగా ఉండే ప్రదేశంలో విద్యాసంస్థలు కార్యాలయాలు దేవాలయాలు వ్యాపార కేంద్రాలు ఉన్న చోట మరికొన్ని నూతనంగా ట్రాఫిక్ సిగ్నల్ సంఖ్య పెంచాలి. ప్రమాదాల నివారణకు వాహనాల అతివేగం అదుపు చేయడానికి చాలా ఉపయోగకరం. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా సిగ్నల్స్ దాటివెళ్లితే వారిపై ఎక్కువ మొత్తంలో జరిమానా విధించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### కుల భావజాలం జొప్పించకండి!

జనసేన అధినేత బిసిలతో కాపులు అధికారం పంచుకోవాలి, అధికారంలోకి వస్తే టిటిడిపాలకవర్గంలో సగం బిసీలకే అంటూ ప్రసంగాలు చేస్తున్నారు. టిటిడీ పాలకవర్గ సభ్యునికి కావల్సింది ధార్మిక నిబద్ధత. కులం కాదు. అలాగే కొన్ని కులాల మధ్య అంగీకారంతో అధికారం దక్కించుకోవాలనుకోవడం అవగాహనా రాహిత్యం. ప్రజాస్వామ్యంలోమెజారిటీ ప్రజలఅభిమానం చూర గొంటేనే అధికారం దక్కుతుంది. అంతేగాని కుల భావజాలంతో అధికారం దక్కదు. మీ కుటుంబాల్లో లేని కుల పట్టింపులు సమాజం మీద ఎందుకు రుద్దుతారు. ఇటువంటి సంకుచిత ఆలోచనలతో అధికారం చేజిక్కించుకోవడం కల్ల! ఏ ఒక్క కులం గంపగుత్తుగా ఒకపార్టీకి మద్దతుఇచ్చే పరిస్థితి, అవకాశం లేదు. అన్ని కులాల వారు అన్ని రాజకీయ పార్టీలలో ఉన్నారు. కుల రాజకీయాలలో ఇప్పటికే రాష్ట్రం భ్రష్టు పట్టిపోయింది. కులం కార్డుతో రాజకీయం తగదు, మానజాలదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పేపర్ లీకేజీ దారుణం

రాష్ట్ర ప్రభుత్వం 80వేల ఉద్యోగాల్లో భాగంగా వివిధ నోటిఫికేషన్లు జారీ చేస్తూ పరీక్షలు జరుగుతున్న ఈ సమయంలో టిఎస్పియస్సీలో పనిచేస్తూ కొందరు ఉద్యోగులు పరీక్షల పేపర్ లీకేజీ చేసి వివిధ నోటిఫికేషన్లకి ప్రిపేర్ అవుతున్న దాదాపు 40 లక్షల మంది అభ్యర్థులను తీవ్ర ఆందోళనలో పడేశారు. ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ జరిపి లీకేజీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి. జరగబోయే అన్ని రకాల పరీక్షలను ఏ అడ్డంకులు లేకుండా జరిపే విధంగా చూడాలి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, జనగాం

### ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షేనా?

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా అయిదు వైద్య కళాశాలలు, జిల్లాకో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మిస్తామని నూతన ఆరోగ్య ప్రణాళికా పత్రంలో పేర్కొంది. ఆ ప్రస్తావనను క్రితం వార్షిక బడ్జెట్‌లో చేసి రెండువేల కోట్ల రూపాయల కేటాయింపులనుజరిపింది. అయితే గ్రామీణ స్థాయిలో పేదలకు అందించే వైద్యం నానాటికీ విస్మరణకు గురవుతుండడం బాధాకరం. నేటికీ ఇక్కడి ప్రజలు సాధారణ రోగాలకుకూడా 50-60 మైళ్ల వెళ్లాల్సిన దుస్థితి నేడునెలకొంది. ఇంకా అంబులెన్స్ సౌక ర్యం లేని ప్రాంతాలు, ఇంజెక్షన్లు, మందులు లేని ఆస్పత్రులు 60 శాతం దాకా ఉన్నాయన్న జాతీయ ఆరోగ్య మిషన్ వారి వార్షిక నివేదిక బట్టి తెలుస్తోంది. దీనిని బట్టి మన ప్రజారోగ్య వ్యవస్థ ఎలాంటి దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నదో విదితమవుతుంది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'ఒత్తిడి'లేని విద్యావిధానం అవసరం

**పరీక్షలు సమీపంలో ఉన్నందున విద్యార్థులు ఎలాంటి ఒత్తిడులకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, పాలకులపై ఉందని గమనించాలి. ఈ పరీక్షలు విద్యార్థులకు మాత్రమే కాదు. అవి నిర్వహించే యాజమాన్యాలకు, అధికారులకు, బోధించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, పాలకులకు కూడా పరీక్షా కాలమేనని గ్రహించండి. విద్యార్థుల్లారా పరీక్షలు అంటే భయాన్ని వదిలిపెట్టండి. రోజు కాలేజీకో, బడికో వెళ్లినట్లే సహజంగా కొంచెం ప్రణాళికతో ముందుకు సాగండి. పరీక్షల్లో చక్కగా చదివేసిన వాటినే అలవోకగా రాసేయచ్చు. విద్యార్థులకు ఇంకో అతి విలువైన మాట. మార్కులు ర్యాంకులే ప్రతిభకు కొలమానాలు కాదు. పరీక్షలు రాయబోయే ఏ ఒక్క విద్యార్థి నిరాశ, నిస్పృహాలకు లోనుకావద్దు. ఆత్మవిశ్వాసం కన్న గొప్ప ఆస్తిలేదు.**


మేకిరి దామోదర్

ప్రభుత్వాలకు పరీక్షా కాలం ఇంకో ఆరు నెలలో, యేడాదో ఉంది. కానీ ఇంటర్, పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా కాలం చేరువైంది. ఈ సంక్లిష్ట సమయంలో ఒత్తిడికి లోనై విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇలాంటి వేళ పాలకులు, అధికారులు, తల్లిదండ్రులు అభంశుభం తెలియని విద్యార్థుల్లోని ఒత్తిడిని తగ్గించేలా మూలాలను వెతికి, ఆత్మహత్యలు పునరావృతం కాకుండా చూడాలి. ప్రభుత్వం వారు విద్యార్థులకు నిర్వహించే పరీక్షా కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. గతంలోలాగా విద్యార్థులు అసౌకర్యానికి లోను కాకుండా రేపటితరం విద్యార్థుల జీవితాలకు స్వాంతన చేకూర్చేలా ప్రశాంతంగా పరీక్షలు రాసేలా చక్కటి వాతావరణాన్ని ఏర్పాటు చేయాలి. పదిహేను ఏళ్లపాటు చదివిన చదువులకు తూకం వేసే కాలమిది. నాడు నాటిన 'జ్ఞానవిత్తనం' నేడు వృక్షమై ఫలానిస్తుంది. అదే కాలానికి ఉన్నశక్తి. జామ విత్తనం వేసి మామిడి పండును ఆశించడం దుర్లభం. అన్ని తరగతులకు వార్షిక పరీక్షలు అయితే, పదో తరగతికి, ఇంటర్ విద్యార్థులకు బోర్డు పరీక్షలు. ఆ తర్వాత ఉన్నత,వృత్తి విద్యాచదువులకు ప్రవేశ పరీక్షలుఉంటాయి. నేటి విద్యార్థులకు రేపటి భవిష్యత్తును నిర్ణయించేవి కాబట్టి వారు ఒత్తిడికి లోనవుతున్నారు. పరీక్షా కాలం దగ్గరపడుతున్న కొద్దీ టెన్షన్ భరించలేకపోతున్నారు. చదివింది గుర్తుకురావడం లేదనీ, మర్చిపోతున్నాం అంటూ టెలీ మానస్ టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఇంటర్ విద్యార్థుల ఫోన్ల వెల్లువ పెరిగిపోతుంది. మన రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. అందులో అత్యధికులకు పరీక్షలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయి. ఆ తర్వాత మానవ సంబంధాలు ఆర్థిక సమస్యలు ఉన్నాయి. రాష్ట్రంలో మార్చి 15వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలున్నాయి. ఈ పరీక్షల్లో మొత్తం 9.51 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. అలాగే పదవ తరగతి పరీక్షల కోసం విద్యార్థులు సిద్ధమవుతున్నారు. టెన్షన్ నివారణకు టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తున్న వారిలో 90 శాతం పైగా ఎంపిసి, బైపిసి విద్యార్థులే ఉన్నారు. పరీక్షల ఒత్తిడి ఒకవైపైతే, ఆ తర్వాత ఉండే జేఈఈ మెయిన్, అడ్వాన్స్, నీట్, ఎంసెట్లలో అర్హత సాధిస్తామా! మంచి ర్యాంకు వస్తుందా లేదా అనే ఒత్తిడి ఈ రెండు గ్రూపుల విద్యార్థుల్లో ఉంటుందని నిపుణులు అంటున్నారు. దీంతోపాటు తల్లిదండ్రులు, విద్యార్థుల స్థాయిని తెలుసుకోకుండానే వారికి భారీ ఫీజులు చెల్లించి కార్పొరేట్, ప్రైవేట్ కాలేజీల్లో చేర్పించడంతో విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నారని తెలుస్తుంది. ఈ పరీక్షల ఆందోళన ఒత్తిడి అనేది వండుకునే వంటల్లో ఉప్పు లాంటిది. ఉప్పు వేయక పోతే కూరకు అసలు రుచి ఉండదు. అదేకొంచెం ఎక్కువైనా, తినడానికి పనికిరాదు. అలాటే టెన్షన్ కూడా కొంచెం టెన్షన్‌గా ఉంటేనే విద్యార్థులు చదువుకుంటారు. లేకపోతే పూర్తిగా ఆట



పాటల్లో లీనమై మొత్తంగా పరీక్షల్ని అశ్రద్ధ చేస్తారు. దీంతో ఎందులోనూ రాణించరు. ఈ ఒత్తిడి టెన్షన్ అతిగా పెంచుకుంటూ పోతే, దాని ప్రభావం మన శరీరం, మనసు మీద పడుతుంది. కాళ్లు వణుకుతాయి. చేతుల్లో చెమటలు రావడం, ప్రశ్న పత్రంలో ప్రశ్నలు ఎన్నడూ కనీ, విననివిగా అనిపించడాలు, ఏది గుర్తుకు రాదు. ఇక్కడే విద్యార్థులు తెలుసుకోవాల్సింది. ఒక్క విద్యార్థికే కాదు టెన్షన్? అన్ని రంగాల్లోని అంటే క్రీడాకారులు గెలుపుకోసం, రైతులు పంట కోసం, కూలీలు పూట గడవడం కోసం, సినిమా వారు పేరు, డబ్బుకోసం, నాయకులు పదవి కోసం, ఇలా ప్రతి రంగంలోని వారికి టెన్షన్ ఉంటుంది. ఇక్కడే మనం చేయాల్సింది దాన్ని ఎలా అధిగమించాలి అనే మార్గాలను వెతకడం. చాలామంది మానసిక నిపుణులు సూచనలను, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాలకులు తెలుసుకోవాలి. వీరు భయపడి టెన్షన్కు లోనయ్యేంత తీవ్ర పరిస్థితి పరీక్షల్లో, పత్రాల్లో ఉండదు. మీకు బోధించిన పాఠ్యాంశాలే కావున భయం వీడండి. ఇతరులతో పోల్చుకోవద్దు. అర్ధరాత్రి వరకు చదవొద్దు. ఇలా చదివితే బుర్రకి ఎక్కదు, గుర్తుకు రాదు. ప్రతి గంటకు సుమారు 15 నిమిషాలు విరామం తీసుకోవాలి. మధ్య మధ్యలో వ్యాయామం, యోగా లాంటివి చేయాలి. వీరు చదివిన విషయాల అంశాలపై ముఖ్యమైనా పాయింట్లు నోట్ చేసుకొని తరుచూ గుర్తు చేసుకోవాలి. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఫోన్లను, టీవీలను చూడడం మానండి. పరీక్షా కేంద్రం యుద్ధ భూమి కాదు! పరీక్షలంటే యుద్ధం చేయడం కాదు. ప్రశాంతంగా ఏకాగ్రత కోల్పోకుండా చదువుకున్న అంశాలు, బోధించినప్పటివి గుర్తుచేసుకునిరాయండి. వ్యక్తిత్వ వికాస నిపుణులు ఏకాగ్రత చదువుల్లో ఎంతో అవసరం ఉందంటున్నారు. అది లేకుండా ఎన్ని గంటలు చదివినా బుర్ర కెక్కదని చెప్తున్నారు. మండుతున్న ఎండలో నేల మీద ఒక కాగితం పడేస్తే అది అలాగే ఉంటుంది. అదే ఒక భూతద్దంలో కిరణాలు దాని మీద కేంద్రీకృతం అయ్యేలా చేస్తే కాగితం క్షణాల్లో కాలిపోతుంది. అలాగే విద్యార్థులు మనసుని చదువుల మీద కేంద్రీకృతం చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు అంటున్నారు. పరీక్షలు అందరికీ ఒకటే కానీ ఒక్కొక్కరికి ఒక్కొక్క వేర్వేరు పేపర్లు ఇవ్వరు కదా! ఎప్పటి పాఠం అప్పుడే చదివే వారికి పరీక్షల సమయంలో ఏ టెన్షన్ ఉండదని పెద్దలు, పిల్లలు గుర్తుపెట్టుకోవాలి. ఏకాగ్రత కోల్పోకుండా ఉండటం తరచూ నీళ్లు, జావ, మజ్జిగ తాగడం పోషకాహారం, డ్రైఫ్రూట్స్, నట్స్ తరచూ తీసుకోవడం. రోజుకు కనీసం ఎనిమిది గంటలు నిద్రపోవడం చేయాలి. ప్రభుత్వాలు పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు ఏర్పడకుండా చూడాలి. పరీక్షలు రాయడం అంటే తరగతి గదిలో నేర్చుకున్న వాటిని మనసుతో ఆలోచించి, స్మరణకు తెచ్చుకొని రాయాల్సి ఉంటుంది. కావున విద్యార్థులకు ఫ్యాన్లు, రాయడానికి వీలుగా బెంచీలు, కుర్చీలు, గాలి, వెలుతురు, నీరు టాయిలెట్లు, రవాణా, విద్యుత్ సౌకర్యాల కొరత రాకుండా చూడాలి. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా కేంద్రాలు విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వడంలో రుసుముల పేరుతో ఆలస్యం చేయడం లాంటి సంఘటనలు లేకుండా వారికి ముందే హాల్ టికెట్ పంపిణీ చేసేలా చూడాలి. పరీక్షలు సమీపంలో ఉన్నందున విద్యార్థులు ఎలాంటి ఒత్తిడులకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, పాలకులపై ఉందని గమనించాలి. ఈ పరీక్షలు విద్యార్థులకు మాత్రమే కాదు. అవి నిర్వహించే యాజమాన్యాలకు, అధికారులకు, బోధించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, పాలకులకు కూడా పరీక్షా కాలమేనని గ్రహించండి. విద్యార్థుల్లారా పరీక్షలు అంటే భయాన్ని వదిలిపెట్టండి. రోజు కాలేజీకో, బడికో వెళ్లినట్లే సహజంగా కొంచెం ప్రణాళికతో ముందుకు సాగండి. పరీక్షల్లో చక్కగా చదివేసిన వాటినే అలవోకగా రాసేయచ్చు. విద్యార్థులకు ఇంకో అతి విలువైన మాట. మార్కులు ర్యాంకులే ప్రతిభకు కొలమానాలు కాదు. పరీక్షలు రాయబోయే ఏ ఒక్క విద్యార్థి నిరాశ, నిస్పృహలకు లోనుకావద్దు. ఆత్మవిశ్వాసం కన్న గొప్ప ఆస్తి లేదు. ●

# ఆమడదూరంలో మహిళల అభివృద్ధి!

ప్రసాదరావు

దేశంలో దాదాపు సగం మంది మహిళలే. అయినా వివిధ రంగాల్లో వారి అభివృద్ధి, పాత్ర నామ మాత్రంగా ఉంటున్నది. మగవారితో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో పని చేస్తున్నా నేటికీ సమాన వేతనాలు లేవు. తగిన గుర్తింపు లేదు. చాలా మంది మహిళలు అసంఘటిత రంగాల్లో పనిచేయడం వలన మహిళల వర్క్‌ఫోర్స్, వేతనాలు, సౌకర్యాలకు సంబంధించిన సమాచారం సంపూర్తిగా దొరకటం లేదు. ప్రతీ పదిసంవత్సరాలకు జరిగే జనాభా లెక్కలు, యన్.యస్.యస్. ఓ సర్వేలోనూ మహిళలకు సంబంధించిన సమాచారం పూర్తిగా అందటం లేదు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుంది అని సంబరంతో సాగుతున్న వేళ 2022 అంతర్జాతీయ లింగ సమానవత్వం సర్వేలో భాగంగా 146 దేశాల్లో సర్వే నిర్వహించగా భారత్ 136వ స్థానంలో ఉండుట అత్యంత బాధాకరమైన విషయం. దీనికి పాలకులు, వివిధ ప్రభుత్వాలు సమాధానం చెప్పాలి. ఇటీవల కాలంలో దేశానికి స్వాతంత్య్రం వచ్చి డెబ్బైఐదు సంవత్సరాల అజాదికా అమృతోత్సవం ఉత్సవాలు దేశవ్యాప్తంగా ఘనంగా జరిపాం. కానీ మహిళలు అభివృద్ధి అట్టడుగున ఉండటం గమనార్హం. నేటికీ అవిద్య, పేదరికం, మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, కుల,లింగ, వివక్షత, సామాజిక కట్టుబాట్లు, అమ్మాయిలపై అఘాయిత్యాలు వెంటాడుతూ ఉన్నాయి. ఇటువంటి పరిస్థితిలో భారత్ అభివృద్ధి అన్ని రంగాల్లో సాధ్యమా? దేశ జిడిపి ఆడవారి ఆర్థికాభివృద్ధి మీద కూడా ఆధారపడి ఉంటుంది అని గ్రహించాలి. భవిష్యత్తులో భారత్ ఐదు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా నిలబడాలన్నా, ప్రపంచంలో అతి పెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించాలి



అన్నా మహిళలు అభివృద్ధి మీదనే ఆధారపడి ఉంటుంది అని గ్రహించాలి. దీనికి అనుగుణంగా ఇకనైనా ప్రభుత్వాలు మహిళా సాధికారత దిశగా ప్రణాళికలు రచించాలి, అమలు చేయాలి. రాజకీయ వ్యవస్థల్లో మహిళల పాత్ర పెరగాలి. పార్లమెంటులో పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంపొందాలి. విద్య, ఆరోగ్యం, మహిళా స్త్రీ శిశుసంక్షేమ శాఖ, అంగన్‌వాడి వంటి వాటిపై బడ్జెట్ కేటాయింపులు పెరగాలి. మొక్కుబడిగా పథకాలు ప్రవేశపెట్టడం వలన తాత్కాలికంగా ఓట్లు రాబట్టుకుని, గద్దె ఎక్కువచ్చు. కానీ వాస్తవ అభివృద్ధి మాత్రం ఆమడ దూరంలో ఉంటుంది అనేది యదార్థం. పోషకాహారం లోపంతో మహిళలు అనారోగ్యాల బారినపడుతున్నారు. వరకట్న బాధితులుగా, గృహహింస బాధితులుగా అనేకమంది మహిళలు మగ్గుతున్నారు. మహిళా అభివృద్ధి కుటుంబ స్థాయినుండి ప్రారంభం కావాలి. తల్లిదండ్రులు ప్రముఖ పాత్ర పోషించాలి. మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలకు అన్ని రకాలసౌకర్యాలు, ఆర్థిక స్తోమత, విద్య అందివ్వాలి. ప్రభుత్వాలు ఇప్పటికే పలుసంక్షేమ పథకాలు మహిళలకు అందిస్తున్నా, వాటిని అందిపుచ్చుకునే స్థాయికి ఎదగాలి. పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన అమ్మాయిల్లో ఎంత మంది ఉన్నత విద్య అభ్యసించుతున్నారో అందరికి తెలిసిన విషయమే. సుమారు సగంమంది అమ్మాయిలు పదవ తరగతి లోనే చదువులు ముగించి, ఇంటి పనుల్లో నిమగ్నమై ఉంటున్నారు. ఆన్ పెయిడ్ ఉండటం వలన మహిళలు పైస్థాయికి చేరడం లేదు. ఇటువంటి పరిస్థితిలో కుటుంబ సభ్యులు, ప్రభుత్వాలు మహిళల్లో చైతన్యం కల్పించాలి. విద్య, ఆరోగ్యం కోసం పలు కార్యక్రమాలు అమలు చేయాలి. ముఖ్యంగా భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. చదువుకున్న మహిళలకు నైపుణ్యాలు, కెరీర్ గైడెన్స్ అందిస్తూ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారితోపాటు దేశాభివృద్ధికి చక్కటి పునాది వేయగలం. ఆ విధంగా అందరూ పయనించాలని ఆశిద్దాం. ●

# వినియోగదారుల హక్కులను పరిరక్షించాలి!


ఎస్. రామకిష్టయ్య

వస్తువులు, సేవలనాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణం వీటికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనే హక్కును కలిగి ఉండటమే వినియోగదారుల హక్కు అని అర్థం. 1962 మార్చి 15న అమెరికా దిగువసభలో వినియోగదారుల హక్కుల బిల్లును ప్రతిపాదించగా అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్‌ఎఫ్ కెనడి అమెరికా ప్రజలకు మొదటిసారిగా నాలుగు వినియోగదారుల హక్కులు ప్రకటించాడు. 1972లో అంతర్జాతీయ వినియోగదారుల సంఘాల సంస్థ ప్రాంతీయ సంచాలకుడు అన్వర్ ఫజల్ మార్చి 15తేదీన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా పరిగణించాలని తీర్మానించారు. దాంతో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 20 సంఘాలు, సంస్థలు 1973 మార్చి 15ని వినియోగదారుల హక్కుల దినంగా పాటించాయి. భారతదేశంలో 1986లో వినియోగదారుల ప్రయోజనార్థం, వారి హక్కుల పరిరక్షణ కోసం వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం రూపొందించారు. భారత రాష్ట్రపతి ఆమోదంతో 1986 డిసెంబర్ 24న ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ చట్టం ప్రకారం వినియోగదారులకు ఆరు హక్కులు ప్రకటించింది. వినియోగదారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాదకారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు, అవసరాలను తీర్చడమేకాకుండా, దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి, సమాచారం పొందే హక్కు అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగదారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియచేయాలి, నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉంది, వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు, వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్యరేటు తెలుసుకోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం, వినియోగదారుల ఆసక్తిని వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం, వినియోగదారుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం, వినియోగదారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తు లోపాల నుండి పరిహారం పొందే హక్కు. వినియోగదారులు మోసానికి గురైనప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం, వినియోగదారుల విద్యాహక్కు,, వినియోగదారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ తమ జ్ఞానాన్ని పెంచుకోవడం, నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగదారుల హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోస పోతున్నారు. భారతప్రభుత్వం 1989 మార్చి 15వతేదీని వినియోగదారుల దినోత్సవంగా ప్రకటించింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని మార్చి15న జరుపుకుంటున్నాం. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో ఈ-కామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోస




గించే సైబర్ నేరాలు దీనివల్ల చోటు చేసుకుంటున్నాయి. వినియోగదారులకు తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగిపోతున్నది. దీంతో వినియోగదారుల హక్కుల రక్షణ కోసం కొత్త చట్టాల అవశ్యకత ఏర్పడింది. 1986 నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది ఈ 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో, సేవాసంస్థల్లో పనిచేసేవారు నిర్లక్ష్యంగా, మోసపూరితంగా వ్యవహరించినప్పుడు కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రపంచంలోని చట్టాలన్నింటికన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దానిస్థానంలో కొత్త చట్టాన్నితెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020 జులై 20నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు. వినియోగదారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావులేని రీతిలో శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెలుసుబాటు కల్పించాలనే సంకల్పంతోనే దేశవ్యాప్తంగా వేర్వేరు స్థాయిల్లో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కార సంస్థల ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార సంఘం, ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే రాష్ట్ర వినియోగదారుల పరిష్కారం సంఘం, ఈ కోర్టునే రాష్ట్ర సంఘంగా కూడా వ్యవహరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూఏర్పాటు చేసే వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్‌గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాలపరంగా క్వాసీ-జ్యుడీషియల్ యంత్రాంగంగా పనిచేస్తాయి. జాతీయ స్థాయిలో సెంట్రల్ కన్జ్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. నూతన చట్టం ప్రకారం అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలుశిక్షను, పది లక్షల రూపాయల వరకు జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్రస్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభైశాతం లేదా రూ.25వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలో ఉన్న 30 రోజులకు బదులుగా 45 రోజులుగా కాలవ్యవధిని నిర్ణయించారు. రాష్ట్ర కమిషన్‌లో ప్రెసిడెంట్‌తోపాటు విధిగా నలుగురు సభ్యులుండాలి. రెండు బెంచీలు నిర్వహించి వినియోగదారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయాలి. ఈ మేరకు రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అధ్యక్షులు, సభ్యుల నియామకం కాలాన్ని ఐదేళ్లకు బదులు నాలుగేళ్లకు కుదించారు. గరిష్ట వయస్సు 65 ఏళ్లుగా నిర్ణయించారు. రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. నూతన వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో కళాశాల, విశ్వవిద్యాలయాల్లో పాఠ్యపుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగదారుల విద్య, చట్టం ప్రాధాన్యం, అమలుపై గురించి తెలియచేయాలి. ●

# బుందేల్‌ఖండ్ రాష్ట్ర ఏర్పాటు ప్రతిపాదన ఏదీ లేదు: లోక్‌సభలో హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్



న్యూఢిల్లీ, మార్చి 15: దేశంలో కొత్తరాష్ట్రం ఏర్పాటుకు ఎలాంటిప్రతిపాదనలు రాలేదని కేంద్రం లోక్‌సభలో స్పష్టంచేసింది. కేంద్రహోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ మాట్లాడుతూ బుందేల్‌ఖండ్ రాష్ట్రం ఏర్పాటుకు ఏదైనా ప్రతిపాదనను కేంద్రం స్వీకరించిందా అన్న ప్రశ్నపై మాట్లాడుతూ ఇప్పటివరకూ కొత్త రాష్ట్రం ఏర్పాటుకు ఎలాంటిప్రతిపాదనలు రాలేదని తెలిపారు. కొత్తరాష్ట్రాల ఏర్పాటుకోసం వివిధ వర్గాలనుంచి సంస్థలనుంచి ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందుతూనే ఉన్నాయని, అయితే ఇప్పటికి ఎపుడు కొత్తరాష్ట్రం అంటూ ఏర్పాటు చేసేందుకు కేంద్రంవద్ద ఎలాంటి ప్రతిపాదనలు లేవని నిత్యా నందరాయ్ తెలిపారు. యుపిలోని అత్యంత వెనకబడిన ప్రాంతంగా పేర్కొంటున్న బుందేల్‌ఖండ్‌ను కొత్తరాష్ట్రంగా ఏర్పాటుచేయాలని గతంలో ప్రభుత్వాలు సైతం భావించాయి. కాంగ్రెస్ పార్టీ సైతం బుందేల్ ఖండ్‌కు ప్రత్యేకప్రతిపత్తి కల్పించాలన్న ప్రతిపాదన చేసింది. అలాగే బిఎస్‌పి పరంగాచూస్తే బుందేల్‌ఖండ్‌కు ప్రత్యేకప్రాధాన్యత కల్పించాలని అప్పటి బిఎస్‌పి ప్రభుత్వంలోకూడా చర్చలుజరిగాయి. ఇప్పటికీ ఉత్తర ప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుంచి బుందేల్‌ఖండ్‌ను కొత్తరాష్ట్రంగా ప్రకటించాలన్న డిమాండ్ వస్తోంది. దీనిపై హోంశాఖ ఎలాంటి ప్రతిపాదనలు లేవని స్పష్టం చేయడంతో ఇక బుందేల్‌ఖండ్ కొత్తరాష్ట్రంప్రతిపాదన మరుగునపడినట్లే.

## మరికొన్ని వారాల్లోనే భారత్‌లో సెమికండక్టర్ యూనిట్

### కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీ, మార్చి 14: భారత్‌లోమొట్టమొదటి సెమికండక్టర్ ఫ్యాబ్ యూనిట్‌ను వచ్చే కొద్దివారాల్లోనే ప్రకటించనున్నట్లు ఐటి, రైల్వేశాఖలమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. సెమికండక్టర్‌పరిశ్రమ భారత్‌లోని ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ ఉత్పత్తులకు మంచి ప్రయోజనకారి అవుతుందన్నారు. భారత్‌లో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ 87 బిలియన్ డాలర్ల టర్నోవర్‌కు చేరిందని, మొబైల్ ఫోన్ల ఎగుమతులు 9.5 నుంచి పది బిలియన్ డాలర్లవరకూ ఉంటాయని భారత్‌లోనే తయారయిన మొబైల్‌ఫోన్లను 99శాతం ఇక్కడే విక్రయించగలిగామని కేంద్ర మంత్రి స్పష్టంచేసారు. సిఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొని ప్రసంగించిన కేంద్ర మంత్రి సెమికండక్టర్‌పరిశ్రమ ఏర్పాటుకు సంబంధిత అన్ని వర్గాలతో చర్చలు సంప్రదింపులు పూర్తయ్యాయన్నారు. గ్యాస్ ఉత్పత్తిదారులు, రసాయన ఉత్పత్తిదారులు, ఫోటో లిథోగ్రఫీ సామగ్రి తయారీదారులు, సరఫరా దారులు అందరితోనూ సంప్రదింపులు పూర్తిచేసినట్లు తెలిపారు. ఫోన్ల తయారీలో భారత్ రెండోస్థానంలో ఉందని, అలాగే ఎగుమతుల పరంగా మూడోస్థానంలో ఉందని కేంద్ర మంత్రి వివరించారు. స్పష్టమైన విదివిధానాలతో ఈరంగ పరిశ్రమలకు తోడ్పాటునిస్తోందని సెమికండక్టం పరిశ్రమల రంగానికి అన్ని విధాలా కేంద్రం ప్రోత్సాహకాలిస్తుందన్నారు. భారత్‌లో ఇది ఒక కొత్త పరిశ్రమ రంగమని, రాత్రికి రాత్రే వచ్చే పరిశ్రమ కాదని సుదీర్ఘమైన కృషి, ఫోకస్ అవసరం అవుతాయని, అన్నివర్గాలతో ముందు సమన్వయం అవసరం అవుతుందని అశ్విని వైష్ణవ్ తెలిపారు.

# కిమ్‌జాంగ్‌పై గూగుల్‌సెర్చ్ చేసాడని గూఢచారికి మరణశిక్ష!

ప్యాంగ్యాంగ్, మార్చి 14: ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్‌ఉన్ నియంతృత్వానికి ప్రజలు బలైపోతున్నారు. వింత వింత పోకడలు, విచిత్ర ఆంక్షలతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అక్కడిప్రజలకు బయటి ప్రపంచానికి సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. ప్రపంచంలో ఏంజరుగుతుందో కనీసం వారికి తెలియదు. ఈక్రమంలో కిమ్‌గురించి




చదవడానికి సాహసంచేసిన ఒక గూఢచారి ప్రాణాలు పోగొట్టు కున్నాడు. ఉత్తరకొరియాలో ఉన్న దారుణపరిస్థితులు ఈ మరణం స్పష్టంచేస్తోంది. ఉత్తరకొరియాలో ఇంటర్నెట్‌పై ఆంక్షలు కొనసాగు తున్నాయి. ప్రభుత్వ టాప్‌సీక్రెట్ బ్యూరో పదికి చెందిన పలువురు ఏజెంట్లు సెన్సార్‌చేయని ఇంటర్నెట్ కంటెంట్‌ను అక్రమంగా యాక్సెస్‌చేస్తూ పట్టుబడ్డారు. ఇందులో ఒక వ్యక్తికి మరణశిక్ష విధించగా మిగిలిన అధికారులను పదవులనుంచి తొలగించారు. దేశంలోని 2.6 కోట్ల మంది పౌరుల కమ్యూనికేషన్‌లను ట్రాక్ చేయడంలో ఈసంస్థ బాధ్యత వహిస్తుంది. బ్యూరోపది అధికారి అధినేత కిమ్‌గురించి శోధించిన వెంటనే వారి ఎలక్ట్రానిక్‌పరికరాలను స్వాధీనంచేసుకున్నారు. బ్యూరోపది ఇంటర్నెట్ యాక్సెస్ ఏజెంట్లు వారి సెర్చ్‌వర్డ్ రికార్డింగ్‌ఫరికరాలను నిలిపివేయడానికి సమస్యలేకుండా వెబ్‌లో తమకు నచ్చిన విధంగాశోధించడానికి అనుమతించింది. కొత్త బ్యూరోఛీఫ్ బాధ్యతలుచేపట్టాక సాధారణసమస్యలు కూడా పెద్దవిగా మారాయి. కిమ్‌గురించి గూగుల్‌సెర్చి చేసినందుకు ఓ ఏజెంట్‌కి మరణశిక్ష విధించారు. ఉత్తరకొరియాలోని మానవహక్కుల కమిటీ డైరెక్టర్‌గ్రెగ్ స్కార్లాటోయు మాట్లాడుతూ ఇంటర్నెట్‌యుగంలో బయటిసమాచారం నిరోధించడానికి పోరాడుతున్న దేశంపై పట్టు నెమ్మదిగా సడలుతున్నదనడానికి ఈ సంఘటన ఒక సంకేతమన్నారు. కిమ్‌పాలనలో విశ్వసనీయ ఏజంట్లు కూడా ఇపుడు బయటి ప్రనపంచంనుంచి సమాచారాన్ని సేకరించేందుకు యత్నిస్తున్నారన్నారు. బలవంతం, శిక్ష, నిఘా, సమాచార నియంత్రణద్వారా కిమ్‌కుటుంబం అధికారంలోకొనసాగుతోందని బయటిప్రపంచంనుంచి దేశంలోకి ప్రనవేశించే సమాచారం పాలనకు ముప్పుగాభావిస్తున్నారని ఆయన అన్నారు. అయితే కుటుంబపాలన అంతమై చరమగీతం పాడతారని ఆయన జోస్యం చెప్పారు. గూఢచారి ఏజెంట్లు సహోద్యోగులకు రహస్యసమాచారాన్ని లీక్‌చేసి ఉండొచ్చు అనే ఆందోళనల తర్వాత మంత్రిత్వశాఖలో భారీ అణిచివేత చోటుచేసుకున్నది.

# హెచ్3ఎన్2 వైరస్ లక్షణాలతో మరొకరి మృతి!

గాంధీనగర్, మార్చి 14: హాంగ్‌కాంగ్ ఫ్లూగా పేర్కొనే హెచ్3ఎన్2 ఇన్‌ఫ్లుయెంజా వైరస్ కలవరపెడుతోంది. ఈ వైరస్ లక్షణాలతో కర్ణాటకలో తొలి మరణం నమోదు కాగా తాజాగా గుజరాత్‌లోని వడోదరలో 58 ఏళ్ల మహిళ ప్రాణాలు కోల్పోయారు. ఫ్లూ లక్షణాలతో బాధపడుతున్న ఆమెను చికిత్స కోసం వడోదరలోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆమె ప్రాణాలు విడిచారు. మహిళ మరణానికి ప్రస్తుతం కలవరపెడుతోన్న హెచ్3ఎన్2 వైరస్ కారణమనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై వైద్యులు మాట్లాడుతూ వడోదరలోని ఫతేగంజ్‌కు చెందిన ఈ మృతురాలికి సంబంధించిన శాంపిల్స్‌ను పరీక్షించేందుకు రివ్యూ కమిటీకి పంపినట్లు తెలిపారు. గుజరాత్‌లో గత వారం రోజుల క్రితం వరకు హెచ్3ఎన్2 కేసులు మూడు నమోదయ్యాయని ఆరోగ్యమంత్రి హృషికేశ్ పటేల్ ఇటీవల వెల్లడించారు. మార్చి 10 వరకు గుజరాత్‌లో 80 సీజనల్ ఫ్లూ కేసులు నమోదవగా వాటిలో 77 ఇన్‌ఫ్లూయెంజా హెచ్1 ఎన్1 కేసులు కాగా మూడు హెచ్3ఎన్2 ఉపరకం కేసులే ఉన్నాయన్నారు. ఇంకోవైపు, ఈ ఫ్లూ లక్షణాలతో ఇప్పటివరకు దేశంలో మరణించిన వారి సంఖ్య ఏడుకు చేరింది. ఇదిలా ఉండగా మార్చి నెలాఖరు నుంచి ఈ కేసులు తగ్గుముఖం పట్టే సూచలు ఉన్నట్లు వైద్య రంగ నిపుణులు అంచనావేస్తున్నారు. కొవిడ్ తరహా లక్షణాలున్న ఈ ఇన్‌ఫ్లుయెంజా కేసులతో శ్వాసం సంబంధిత సమస్యలు ఏర్పడి ఆసుపత్రుల్లో చేరుతున్నవారి సంఖ్య పెరుగుతున్నట్లు భారత వైద్య పరిశోధన మండలి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఇటీవల తెలిపాయి. హెచ్3ఎన్2, ఇతర్ ఇన్‌ఫ్లుయెంజా ఇన్ఫెక్షన్లు సీజనల్‌గా వచ్చేవని, ఈ కేసులు పెరగకుండా తగిన చర్యలు తీసుకునేందుకు కేంద్రం దృష్టిసారించిందన్నారు.

# పుతిన్ యుద్ధంలో ఓడిపోతే!

## మాజీ దౌత్యవేత్త కీలక వ్యాఖ్యలు



మాస్కో, మార్చి14: ఏడాదికాలంగా ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య చేపడుతోంది. రోజుల్లో ముగిద్దామనుకున్న యుద్ధంలో ఎదురుదెబ్బలు తింటోంది. పశ్చిమదేశాల సైనిక సాయంతో పుతిన్ సేనల దాడులను ఉక్రెయిన్ తిప్పికొడుతోంది. యుద్ధంలో ఎవరికి విజయావకాశాలున్నా యనేదానిపై మాత్రం స్పష్టత లేదు. ఈ క్రమంలో రష్యా మాజీ దౌత్యవేత్త ఒకరు కీలక వ్యాఖ్యలు చేశారు. పుతిన్ ఈ యుద్ధంలో గెలవలేకపోతే ఆయన బలవంతంగా గద్దె దిగాల్సి రావొచ్చు. పుతిన్ స్థానంలోకి మరొకరు రావచ్చు. ఆయన సూపర్ హీరో కాదు. ఆయనకు ఎలాంటి సూపర్ పవర్స్ లేవు. ఆయనొక సాధారణ నియంత. చరిత్రను చూస్తే ఇలాంటి నియంతలు తమ పదవులను కోల్పోయిన ఘటనలు కనిపిస్తాయి. అలాగే ఈ దురాక్రమణ దారులు యుద్ధంలో ఓడిపోతే ప్రజల ఆకాంక్షలను నెరవేర్చకపోతే అలాగే వెళ్లిపోతారు అని వెల్లడించారు. ఈ దౌత్యవేత్త పేరు బోరిస్ బొండారెవ్. రష్యా దురాక్రమణను నిరసిస్తూ ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం బక్ముత్ ప్రాంతంలో ఉక్రెయిన్ రష్యా బలగాలు తీవ్రంగా పోరాడుతున్నాయి. ఇరువైపులా సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారు. రష్యాకు చెందిన ప్రైవేటు సైన్యం అత్యంత క్రూరమైన వ్యూహాలతో ఉక్రెయిన్‌లోని కీలక నగరమైన బక్ముత్ వద్ద పోరాడుతోందని ఇదివరకు వార్తలు వచ్చాయి. దాంతో పెద్ద సంఖ్యలో ప్రజలు వలస వెళ్లిపోతున్నారని తెలుస్తోంది.

# తాలిబన్లకు ఐఐఎం కొజికోడ్ ఆన్‌లైన్‌శిక్షణ!



న్యూఢిల్లీ, మార్చి 14: తాలిబన్ దౌత్యవేత్తలకు శిక్షణ ఇచ్చే కోర్సు ఒప్పందంపై భారత్ సంతకంచేసింది. ఐఐఎం నిర్వహిస్తున్న ఈ నాలుగురోజుల ఆన్‌లైన్‌కోర్సు ఇమ్మర్సింగ్ విత్ ఇండియన్‌థాట్స్‌లో మొదటిసారిగా కాబూల్‌లోని తాలిబన్‌ప్రభుత్వ సభ్యులు పాల్గొంటారు. ఈ కోర్సును ఐఐఎం కోజికోడ్‌ద్వారా విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆఫర్‌చేస్తోంది. ఇప్పటివరకూ తాలిబన్లను గుర్తించనిభారత్ వారికోసం ఈకోర్సును ప్రారంబించడం గమనార్హం. ఈకోర్సులోపలుదేశాలకు చెందిన ప్రతినిధులు కూడా పాల్గొంటున్నారు. కోజికోడ్ ఐఐఎం ఆఫర్‌చేస్తున్న ఈకోర్సు ఇండియన్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ ప్రోగ్రామ్‌లోని అన్ని భాగస్వామ్య దేశాలను భారత విదేశాంగశాఖ ఆహ్వానించింది. భారత్ విశిష్టత భిన్నత్వంలో ఏకత్వం వంటి అంశాలపై విదేశీ అధికారులు లోతుగా అవగాహనచేసుకోడానికి ఉపకరిస్తుందని చెపుతున్నారు. భారత్‌లోని వాతావరణపరిస్థితులు పూర్తిగా ఆకళింపుచేసుకోగలుగుతారని కోర్సు సారాంశాన్ని విదేశాంగశాఖ వెల్లడించింది. ఈకోర్సులో భారత ఆర్థిక వాతావరణం, నియంత్రణ పర్యావరణ వ్యవస్థ, నాయకత్వ అంతర్దృష్టి, సామాజిక, చారిత్రకనేపథ్యం, సాంస్కృతిక వారసత్వం, చట్టపరమైన, పర్యావరణ ప్రకృతి సమతుల్యత, వినియోగదారుల ఆలోచనలు, వ్యాపారనష్టాలపై అవగాహన వంటి వాటిని కల్పిస్తుందని విదేశాంగశాఖ వివరించింది. ఈకోర్సులో ప్రభుత్వ అధికారులు వ్యాపారవేత్తలు, ఎగ్జిక్యూటివ్‌లు, వ్యవస్థాపకులు గరిష్టంగా 30 మందివరకూ పాల్గొనవచ్చని తెలుస్తోంది. ఆఫ్ఘనిస్తాన్‌నుంచి ఎక్కువ సంఖ్యలో ఈకోర్సులో పాల్గొంటున్నట్లు తేలింది. ఆన్‌లైన్‌కోర్సుకావడంతో భారత్‌కువెళ్లే అవసరం ఉండదని, తాలిబన్‌లను ఏకాకిచేయడంకంటే వారికి అవగాహన కల్పించడమే మంచిదని కొందరుప్రతినిధులు చెపుతున్నారు. తాలిబన్ విదేశాంగశాఖ అధికారులు ఈకోర్సులోచేరతారని ఆఫ్ఘన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిప్లొమసీ ఒక సర్క్యులర్‌కూడా విడుదలచేసింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 402, మృతి ఇద్దరు - దేశంలో మొత్తం కరోనా బాధితులు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్14: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 402 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,91,338కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,56,651 మంది కోలుకోగా 3903 మంది దేశం లోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,784కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహా రాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,38,498కి చేరగా, 79,89,497 మంది వరకు కోలుకున్నారు. 1,48,424మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,31,695కి చేరింది.

# పాక్‌ను ఐఎంఎఫ్ వలసదేశంగా చూస్తోంది పిఎంఎల్ సీనియర్ నాయకురాలు మరియమ్ నవాజ్



ఇస్లామాబాద్, మార్చి 14: అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ చేతిలో పాకిస్థాన్ బంది అయిందని మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ కుమార్తె, పిఎంఎల్ సీనియర్ నాయకురాలు మరియమ్ నవాజ్ ఆరోపించారు. ఈ పరిస్థితికి మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ గతంలో చేసుకున్న ఒప్పందాలే కారణమని ఆమె విమర్శించారు. ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్‌కు అత్యవసర సాయం కింద 1.1 బిలియన్‌డాలర్లు అందించేందుకు ఐఎమ్ఎఫ్ అంగీకరించిన సంగతి తెలిసిందే. ఐఎమ్ఎఫ్‌కు పాక్‌పై నమ్మకం లేదు. ప్రస్తుతం పాక్ ఐఎమ్ఎఫ్ చేతిలో బందీగా ఉంది. అది మా దేశాన్ని వలస దేశంగా చూస్తోంది. పాక్ ఈ పరిస్థితి నుంచి బయటపడలేని స్థితిలో ఉంది. ఐఎమ్ఎఫ్‌తో గత ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ చేసుకున్న ఒప్పందాల కారణంగా ఒక బిలియన్ డాలర్ల అప్పుకోసం పాక్ ఎదురుచూడాల్సిన పరిస్థితి తలెత్తింది అని ఆమె వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌ను ఈ స్థితికి దిగజార్చిన ఇమ్రాన్‌ఖాన్‌ను అరెస్టు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రధానిగా ఉన్నప్పుడు బహూకరించిన బహుమతులను ఇమ్రాన్ అమ్ముకోవడాన్ని కూడా ఆమె తప్పుబట్టారు. అరెస్టుకు భయపడి ఆయన పార్టీ కార్యకర్తల వెనుక దాక్కుంటున్నారు. మరోసారి ప్రధాని కావాలని ఇమ్రాన్ కలలు కంటున్నారు. ప్రజలకు ఏం చేశారని మరోసారి ఆయనను గెలిపిస్తారు. ఇమ్రాన్‌కు కొందరు ఆర్మీ జనరల్స్, న్యాయమూర్తులు అండగా ఉన్నారు. వారి సాయంతో ఆయన మరోసారి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారు అని మరియమ్ ఆరోపించారు. 2019లో ఇమ్రాన్‌ఖాన్ ప్రధానిగా ఉన్నప్పుడు ఐఎమ్ఎఫ్ నుంచి ఆరు మిలియన్ డాలర్ల సాయం పొందేందుకు ఒప్పందం చేసుకుంది. గతేడాది ఈ మొత్తాన్ని ఏడు బిలియన్ డాలర్లకు పెంచారు. మరోవైపు ఐఎమ్ఎఫ్ ప్రకటించిన ఉద్దీపన ప్యాకేజీని అందుకోవడానికి ఆ సంస్థ చెప్పిన షరతులన్నింటికీ పాక్ అంగీకరిస్తోంది.

# ఉగ్రవాదుల ఎగుమతి దేశంగా పాకిస్థాన్



## బహ్రెయిన్ సదస్సులో భారత్ ఆగ్రహం

మనామా(బహ్రెయిన్), మార్చి 14: పాకిస్థాన్ రానురాను ఉగ్రవాదులను ఎగుమతిచేస్తున్న దేశంగా తయారవుతోందని భారత్ ఆగ్రహం వ్యక్తంచేసింది. పదేపదే కాశ్మీర్ అంశాన్ని ప్రస్తావిస్తూ రెచ్చగొడుతున్న పాకిస్థాన్‌కు ఈసారి భారత్ ఘాటు కౌంటర్ ఇచ్చింది బహ్రెయిన్ రాజధాని మనామాలో జరుగుతున్న 146వ అంతరపార్లమెంటరీ యూనియన్ అసెంబ్లీ సమావేశాల్లో పాకిస్థాన్ విమర్శలకు ఘాటుగా కౌంటర్ ఇచ్చింది. జమ్ముకాశ్మీర్, లడక్ ప్రాంతాలపై పాకిస్థాన్‌కు ఎలాంటి అధికారాలు లేవని స్పష్టంచేసింది.సమావేశాల్లో ఎప్పటిలాగే పాకిస్థాన్ కాశ్మీర్ అంశాన్ని ప్రస్తావించింది. దీనితో పాకిస్థాన్ దుర్నీతిని భారత్ ఎండగట్టింది. రాజ్యసభ ఎంపి డా.సస్మిత్‌పాత్ర ఈమేరకు ఐపియు వివరాలను ట్వీట్‌చేసారు. పాకిస్థాన్ అత్యంత కీలకమైన ఉన్నతవేదికపై మరోసారి కాశ్మీర్ అంశాన్ని లేవనెత్తిందని, భారత్‌లో అంతర్భాగంగా ఉన్న జమ్ముకాశ్మీర్‌ను తమదే నంటూ మరోసారి అవాకులు చవాకులు పేలిందని ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదనిఎంపి పేర్కొన్నారు. బిజు జనతాదళ్ అధికార ప్రతినిధి కూడా అయిన సస్మిత్‌పాత్ర ఐపియు వివరాలను ట్వీట్‌చేసారు. జమ్ముకాశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని, ఏ ఇతర దేశానికి కూడా జమ్ముకాశ్మీర్, లడక్‌ప్రాంతాలపై మాట్లాడే హక్కులు లేవని స్పష్టంచేసారు. భారత అంతర్గత వ్యవహారాలపై మాట్లాడేందుకు పాకిస్థాన్‌కు ఎలాంటి హక్కులులేవన్నారు. పాక్ ఇప్పటివరకూ అక్రమంగా ఆక్రమించుకున్న ప్రాంతాలు, ప్రాదేశికప్రాంతాలనుంచి స్వచ్ఛందంగా వైదొలిగి వెళ్లిపోవాలని పాత్రా హెచ్చరించారు. పాకిస్థాన్ ఉగ్రవాదుల ఎగుమతిదేశం అన్నది ప్రపంచ దేశాలన్నింటికీ తెలుసునని, లెక్కలేనన్ని సార్లు సరిహద్దుల్లో ఉగ్రవాదుల చొరబాట్లను ప్రోత్స హించిందని, మానవహక్కుల ఉల్లంఘనలో పాకిస్థాన్ చాంపియన్ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదన్నారు. పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్‌భుట్టో జర్దారీ ఇటీవలే కాశ్మీర్ అంశంలై ఇస్లామబాద్ సంక్లిష్టపరిస్థితులు ఎదు ర్కొంటున్నదని, ఐక్యరాజ్యసమితి కీలక అజెండా లో అంశంగా చేర్చడానికి పాక్ కష్టపడాల్సి వస్తోందని వ్యాఖ్యలుచేసారు. ఐక్యరాజ్యసమితి అన్ని సమావేశాల్లోను పాకిస్థాన్ జమ్ముకాశ్మీర్ అంశాన్ని ప్రస్తావిస్తూనే ఉంది. అయితే భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ జర్దారి వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకించారు. జమ్ము కాశ్మీర్ అంశాన్ని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోప్రస్తావించడాన్ని వ్యతిరేకించారు. మహిళలు, శాంతి,భద్రతలపైనే మండలిలో చర్చజరుగుతోందని ఆమె గుర్తుచేసారు. ఇలాంటి విషపూరిత, అవాస్తవ ప్రచారంపై స్పందించడం కూడా భారత్‌కు అనవసరమిన ఆమె పేర్కొన్నారు. భారత్ 370వ అధికరణం రద్దు చేసినప్పటి నుంచి రెండుదేశాలమధ్య సంబంధాలు మరింత బెడిసికొట్టాయి. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేకప్రతిపత్తిని రద్దుచేసిన వైనంపై పాక్ ఇప్పటికీ మండిపడుతోంది.

## ప్రపంచ ఆర్థికవేదిక యంగ్ గ్లోబల్ లీడర్స్‌లో ఆదిత్యథాకరే

న్యూఢిల్లీ, మార్చి 14: ప్రపంచ ఆర్థికవేదిక రూపొందించిన యువ గ్లోబల్ లీడర్స్ జాబితాలో 2023 సంవత్సరానికి గాను భారత్‌నుంచి ఆరుగురు ప్రముఖులు నామినేట్ అయ్యారు. వీరిలో ఉద్ధవ్‌బాలాసాహెబ్ థాకరే శివసేన నేత ఆదిత్య థాకరే, బిజెపియువమోర్చా ఉపాధ్యక్షుడు మధుకేశ్వర్ దేశాయిలు ఉన్నారు. వీరుకాకుండా ఇతరులు టివిఎస్ మబోటార్ ఎండి సుదర్శన్ వేణు, జియో హ్యాప్టిక్ టెక్నాలజీస్ సిఇఒ ఆకృత్ వైష్, బయోజీన్ సిఇఒ విబిన్ బి జోసెఫ్, పాలసి 4.0 రీసెర్చి ఫౌండేషన్ సిఇఒ తన్వి రత్నలున్నారు.



40 ఏళ్లలోపు యంగ్ గ్లోబల్ లీడర్స్ జాబితాలో ఆర్థిక సమ్మిళిత వృద్ధి, ఆరోగ్యం, సమానత్వం, వాతావరణ మార్పులు, నోబెల్ పురస్కారాలవరకూ పోటీపడిన నేతలు ప్రభుత్వ అధినేతలు, ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో సిఇఒలు, గ్రామీ అవార్డు విన్నర్లు కూడా పలువురు ఈసారి గ్లోబల్ లీడర్స్ జాబితాలో ఉన్నారు. ఈసారి మరీ ముఖ్యంగా వందమందికిపైగ ఆరాజకీయ నాయకులు, సృజనాత్మక పారిశ్రామికవేత్తలు, ఆధునిక పరిశోధకులు, హక్కుల కార్యకర్తలు ఎందరో ఉన్నట్లు జెనీవా వేదికగా పనిచేస్తున్న ప్రపంచ ఆర్థిక వేదిక ప్రకటించింది. 2004లో ప్రారంభం అయినప్పటినుంచి యంగ్ గ్లోబల్ లీడర్స్ ఫోరమ్ సుమారు 1400 మంది సభ్యులతోను, 120 దేశాలనుంచి పూర్వ సభ్యత్వం ఉన్నవారు కూడా కొనసాగు తుండటం గమనార్హం. ఒలింపి యన్ లూయీస్ పగ్, పారాలిం పియన్ సుసన్నా రోడ్జర్స్, ఫిన్ ల్యాండ ప్రధాని సన్నా మారిన్; పారిశ్రామికవేత్తల్లో జిమ్మి వేల్స్, రియా మజుందార్ సింఘాల్, దివ్యాంగ హక్కుల కార్యకర్త సినీడ్‌బుర్కే, కంప్యూటర్ శాస్త్రవేత్త జోయ్ బ్యూఓలావిని, రేసింగ్ డ్రైవర్ నికో రోస్‌బర్గ్‌లు కూడా ఉన్నారు.

# 68.17 కోట్లకుపెరిగిన వైరస్ కేసులు

## 68.13 లక్షలకు చేరుకున్న మరణాలు

జెనీవా, మార్చి 14:ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కొత్తకేసులతోనే చిక్కుసమస్యలు ఎదురవుతున్నాయి. కొత్తకొత్త వేరియంట్లు సోకి వైరస్ పలురూపాలు సంతరించుకుంటుండటంతో ప్రజల్లో ఆందోళన అధికం అవుతోంది. మంగళవారం నాటికి ప్రపంచ దేశాల్లో మొత్తం 68.17 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.13 లక్షలమంది చనిపోయారు. మరో 40,319 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02కోట్లమందివరకూ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.69 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.22 లక్షలమంది చనిపోయారు. మరో 6454 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.50 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 12.50 కోట్లమందికిపైగా నమోదుకాగా 16.15 లక్షలమంది చనిపోయారు. మరో 7512 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.85 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.47 కోట్లకుపైగా కరోనాకేసులు నమోదుకాగా 15.38 లక్షలు మరణాలు సంభవించాయి. మరో 15,562 కేసుల్లో రోగులపరిస్థితి విషమంగాఉంది. రికవరీలు 19.94 కోట్లకపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమందికిపైగా ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్కోల మొత్తం 6.81 కోట్లమందికిపైగా కరోనా కేసులునమోదుకాగా 13.51 లక్షలమరణాలు సంభవించాయి. మరో 10,188 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 40.48 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో చేరి వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కేసులునమోదుకాగా వారిలో 2,58,611 మంది చనిపోయారు. రికివరీలు 1.20 కోట్లకుపైబడ్డాయి. మరో 4,65,716 మందిపరిస్థితి ఆందోళన కరంగా ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 26,243 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,39,647 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తేలింది.

# మీడియా ప్రశ్నలవర్షంనుంచి తప్పుకున్న బైడెన్

వాషింగ్టన్, మార్చి 14: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి విలేకరుల సమావేశం నుంచి మధ్యలోనే వెళ్లిపోయారు. పాత్రికేయులు ఒకవైపు పలు ప్రశ్నలు సంధిస్తుంటే అవేమీ తనకు కాదన్నట్లు వెనక్కి తిరిగి చూడకుండా గది నుంచి బయటకు వెళ్లిపోయారు. విషయమేమిటంటే.. అమెరికాలోని రెండు బ్యాంకుల్లో సంక్షోభం తలెత్తిన సంగతి తెలిసిందే. వీటి గురించి బైడెన్ మాట్లాడుతూ తమ బ్యాంకింగ్ వ్యవస్థ సురక్షితంగానే ఉందని భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. డిపాజిటర్ల డబ్బుకు ఎలాంటి ఇబ్బంది ఉండదని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో విలేకరులు పలు ప్రశ్నలు సంధించారు. అసలు ఈ సంక్షోభం ఎందుకు తలెత్తిందనే దానిపై మీ వద్ద ప్రస్తుతం ఉన్న సమాచారం ఏంటి? దీని తదనంతర పరిణామాలు ఉండవని మీరు అమెరికన్లకు భరోసా ఇవ్వగలరా? అని ప్రశ్నించారు. ఇది విన్న వెంటనే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా అధ్యక్షుడు బయటకు నడక ప్రారంభించారు. మరికొన్ని బ్యాంకులకు ఇలాంటి పరిస్థితే తలెత్తుతుందా? అని మరో ప్రశ్న ఎదురైంది. ఇదంతా తనకు సంబంధించిన విషయం కాదన్నట్లు వెనక్కి చూడకుండా బైడెన్ తన నడక కొనసాగించారు. ఆ సమావేశం జరుగుతున్న గది తలుపు వేసి, బయటకు వెళ్లిపోయారు. ఇప్పుడు దీనికి సంబంధించిన దృశ్యాలు వైరల్‌గా మారాయి. బైడెన్ వ్యవహారశైలిపై నెట్టింట్లో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయితే విలేకరుల సమావేశం నుంచి ఆయన మధ్యలోనే వెళ్లిపోవడం ఇది తొలిసారేం కాదు. ఇటీవల చైనా నిఘా బెలూన్ ఘటనపై జరిగిన సమావేశంలోనూ ఇదే రీతిలో వ్యవహరించారు. చైనాలో ఉన్న మీ కుటుంబ వ్యాపారాల వల్ల దేశ భద్రత విషయంలో మీరు రాజీపడ్డారా? అనే ప్రశ్న ఎదురుకాగా నాకు కొంచెం బ్రేక్ ఇవ్వండి అంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ నిఘా బెలూన్‌ను అమెరికా కూల్చివేసిన సంగతి తెలిసిందే. కాగా బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్ విదేశీ వ్యాపారాలపై విమర్శలు వినిపిస్తుంటాయి. తమ కుటుంబ వ్యాపారాలు పరస్పర విరుద్ధ ప్రయోజనాలు కలిగి ఉండవని ఇదివరకు అధ్యక్షుడు హామీ ఇచ్చారు. అయితే హంటర్‌కు స్కానియాటిలిస్ ఎల్ఎల్‌సి ద్వారా చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని బిహెచ్‌ఆర్ పార్టనర్స్‌లో ఇంకా 10 శాతం వాటా ఉందని అమెరికన్ మీడియా ఒకటి కథనాన్ని ప్రచురించింది. 2021లో అందులోని వాటాలన్నింటినీ ఆయన విక్రయించారని హంటర్ తరఫు న్యాయవాది వెల్లడించారు. కానీ కొన్ని అనుమానిత లావాదేవీలపై మాత్రం సమాధానం ఇవ్వలేదు. ఇదిలా ఉంటే అమెరికాలో సిలికాన్ వ్యాలీ బ్యాంక్, సిగ్నేచర్ బ్యాంకు మూతపడ్డాయి. సిలికాన్ వ్యాలీ బ్యాంక్ ఉదంతం ఇంకా ప్రకంపనలు సృష్టిస్తుండగానే క్రిప్టో పరిశ్రమతో ఎక్కువగా సంబంధాలున్న సిగ్నేచర్ బ్యాంక్‌ను మూసివేస్తున్నట్లు అక్కడి నియంత్రణ సంస్థలు ప్రకటించాయి. కేవలం రెండు రోజుల వ్యవధిలోనే అమెరికాలో ఇలా కీలక బ్యాంకులు మూతపడడంతో బ్యాంకింగ్ రంగంలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.



# వందేభారత్‌కు మహిళా పైలట్ 'సురేఖయాదవ్'

న్యూఢిల్లీ, మార్చి 14: ఆసియాలో మొట్టమొదటి లోకోపైలట్ ఇంజన్‌డ్రైవర్‌గా పనిచేసిన సురేఖ యాదవ్ ఇపుడు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ పైలట్‌గా పనిచేసేందుకు రైల్వేశాఖ నియామకం చేసింది. ఆసియాలోనే మొట్టమొదటి లోకోపైలట్‌గా సురేఖ రికార్డు నమోదుచేసింది. ఇపుడు కొత్తగా ప్రవేశపెట్టిన సెమీ హైస్పీడ్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును నడిపేందుకు ఆమెను నియమించినట్లు సెంట్రల్‌రైల్వే ప్రకటించింది. సోలాపూర్‌స్టేషన్, ఛత్రపతి శివాజి మహారాజ్ టెర్మినస్‌లమధ్య వందేభారత్‌ను నడిపింది. నిర్ణీత సమయంకంటే ఐదునిమిషాలు ముందే ముంబయి సిఎస్ఎంటికి చేరుకుంది. 450 కిలోమీటర్లప్రయాణం తర్వాత యాదవ్‌ను సిఎస్ఎంటి ఎనిమిదో నెంబరు ప్లాట్‌ఫామ్‌పై రైల్వే శాఖ సత్కరించింది. నారిశక్తి ఇనుమడింపచేసేందుకు వందేభారత్‌లో మహిళా పైలట్‌ను నియమించినట్లు తెలిపారు. రైల్వే మంత్రిఅశ్విని వైష్ణవ్ సురేఖ యాదవ్‌ను అభినందించారు. వందేభారత్ రైలు నడిపేందుకు తనకు అవకాశం ఇచ్చినందుకు సురేఖ రైల్వే ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపింది. సోలాపూర్‌లో సరైన వేళకు బయలుదేరిన రైలు సిఎస్ఎంటికి ఐదునిమిషాలు ముందుగానే చేరిందని, సురేఖ నైపుణ్యంతో రైలును నడిపిందని రైల్వేశాఖ అభినందించింది. కొత్తరూట్లలో లోకోపైలట్ చేయడం ఎంతో శిక్షణ అవసరం అవుతుంది. ఎంతో అప్రమత్తంగా కూడా వ్యవహరించాల్సి ఉంటుంది. సిగ్నల్ పరిశీలనతోపాటు కొత్త యంత్రాలపై పట్టుసాధించాలి. ఇతర క్రూ సభ్యులతో సమన్వయం కూడా వ్యవహరించాల్సి ఉంటుంది. ఇక సురేఖ యాదవ్‌పరంగాచూస్తే ఆసియాలోనే మొట్టమొదటి మహిళా రైలు డ్రైవర్‌గా రికార్డుసాధించారు. 1988లోనే ఆమె లోకోపైలట్‌గా వ్యవహరించారు. పశ్చిమ మహారాష్ట్ర ప్రాంతంనుంచి సతారానుంచి వచ్చిన ఆమె సాధించిన వృత్తిపరమైన లక్ష్యాల్లో ఎన్నో అవార్డులు సాధించింది. ఈనెల 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సెంట్రల్ రైల్వే నడిపిన డెక్కన్‌క్వీన్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా నడిపింది. సెంట్రల్‌రైల్వే సిఎస్ఎంటి కళ్యాన్ లేడీస్ స్పెషల్ లోకల్‌రైలును కూడా ఆమె నడిపింది. ఈ రైలులో మొత్తంక్రూసిబ్బంది అంతా మహిళలే ఉండటం రైలు ప్రత్యేకత. ఆరోజునే సురేఖ డెక్కన్‌క్వీన్‌ను తన సహోద్యోగి సయాలి సవార్డేకర్‌తో కలిసి నిర్విఘ్నంగా నడిపింది.



ధర్నానుద్దేసించి ప్రసంగిస్తున్న బి.వి.రాఘవులు

## ప్రభుత్వాలకు కూడా బడుగు బలహీనవర్గాలపై వివక్ష

### డిఎస్ఎంఎం జాతీయ నాయకుడు బి.వి.రాఘవులు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మార్చి 14, ప్రభాతవార్త:** కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అం దరినీ సమానంగా చూస్తామని ప్రమాణంచేసి అధికారం చేపట్టిన ప్రభుత్వాలు సైతం బడుగు బలహీన వర్గాలపై వివక్ష చూపుతున్నాయని డిఎస్ఎంఎం జాతీయ నాయకుడు బి.వి.రాఘవులు ఆరోపించారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో బీజేపీ పాలనలో దళితులపై పెరిగిన దాడులను నిరసిస్తూ మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై రాఘవులు మాట్లాడుతూ స్కాలర్‌షిప్ నిధులు, ఉపాధిహామీ పథకం నిధులు, పేదలకు ఇచ్చే సబ్సిడీలు వంటి అనేక సంక్షేమ పథకాలకు సంబంధించిన నిధులను కేంద్రం తన చేతుల్లో పెట్టుకుంది కాబట్టి దళితులు, గిరిజనుల అభివృద్ధి బాద్యత కేంద్రంపైనే ఉందని అన్నారు. అభివృద్ధి ఫలాలు అందించటంలో, నిధులు కేటాయింపులలో వివక్ష కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయింపులు జరగాలని దేశ వ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. జనాభా దామాషా ప్రకారం దళితులకు 16శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేంద్రం గత బడ్జెట్‌లో కేవలం నామమాత్రంగా ఏడు శాతం నిధులు కేటాయించినప్పటికీ అవికూడా దళితులకు ఉపయోగపడే వాటిపై కాదని స్పష్టం చేశారు. కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని పకట్బందీగా అమలుచేయాలని, ప్రైవేట్ రంగంలోకూడా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్, వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షులు బుర్రి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు, శ్రీరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖలో నకిలీ పట్టాల బాగోతం

### కేసు విచారణ సిసిఎస్‌కు బదలీ

### ఫలించిన హైకోర్టు న్యాయవాది పోరాటం

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన వ్యవసాయ శాఖలో నకిలీ పట్టాల బాగోతంపై విచారణ జరిపేందుకు సర్కారు నిర్ణయించింది. దీ నిపై నిగ్గ తేల్చాలని సిసిఎస్‌ను సర్కారు ఆదేశించింది. ఈ మేరకు మంగళవారం ఆదేశాలు జారీ అయ్యాయి. వ్యవసాయ శాఖలో కీలకంగా వున్న వ్యవసాయ అధికా రుల్లో 36 మంది నకిలీ పట్టాలతో ఉద్యోగం చేస్తున్నా వారిపై సంబంధిత శాఖ ఎలాంటి చర్యలు తీసుకోనందున, దీనిపై వెంటనే చర్యలు తీసుకుని నకిలీలను ఉద్యోగా ల నుంచి భర్తరప్ చేయాలని మాజీ పోలీసు అధికారి, హైకోర్టు న్యాయవాది ఎం. సర్వేశ్వర్ రెడ్డి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను కోరడం తెలిసిందే. దీనిపై ఆయనతో పాటు పలువురు నిరుద్యోగులు ఇటీవల పబ్లిక్ సర్వీస్ కమిషన్ జనార్ధన్ రెడ్డికి వినతి పత్రం సమర్పించడం విదితమే. దీనిపై పబ్లిక్ సర్వీస్ కమిషన్ నుంచి అందిన వివరాల ఆధారంగా ఇందులోని నిజానిజాలను నిగ్గ తేల్చాలని సర్కారు సిసిఎస్‌ను ఆదేశించింది.

**పబ్లిక్ సర్వీస్ కమిషన్, వ్యవసాయ శాఖల వైఫల్యంగా నిరుద్యోగుల ఆరోపణ**

ఇదిలావుండగా వ్యవసాయ శాఖలో 36 మంది వ్యవసాయ అధికారులు గోల్‌మాల్ పట్టాలతో ఉద్యోగాలు పొంది, ప్రభుత్వాన్ని మోసం చేశారని ఇది ముమ్మాటికీ ప బ్లిక్ సర్వీస్ కమిషన్. వ్యవసాయ శాఖల వైఫల్యమేనని నిరుద్యోగులు వెల్లడించారు. దీనిపై అనేకమార్లు విజ్ఞాపన పత్రాలు ఇచ్చినా కూడా పబ్లిక్ సర్వీస్ కమిషన్ కానీ, వ్యవసాయ శాఖ కానీ నకిలీ పట్టాలతో ఉద్యోగాలు చేస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు వాపోయారు. ఆఖరుకు రాష్ట్ర విజిలెన్స్ విభాగం కూడా దీని ని నిర్ధారించినా వ్యవసాయ శాఖ నిజాలు తేల్చలేదని వారు ఆరోపించారు. సిసిఎస్ విచారణలో అయినా నిజాలు బయటకు రావాలని, నిందితులకు శిక్షలు పడాలని, నిరుద్యోగులకు న్యాయం జరగాలని వారు కోరారు.



## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీ

### కార్పొరేట్ శక్తులతో కలిసిపోయి పేదలకు అన్యాయం

### అమరుల వర్ధంతి సభలో

### సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** దేశంలోని నరేంద్రమోడీ, రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వాల పార్టీ జెండాలు మాత్రమే మారాయి కానీ, పేద, బడుగుల బతుకులు ఏమాత్రం మారలేదని సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి ప్రభుత్వాల దమననీతిపై తీవ్రంగా ధ్వజమెత్తారు. మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట వీరుల 75వ వర్ధంతి సభ హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గుట్టల్లోని సమాధుల ప్రాంతంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్‌లోని అనభేరి విగ్రహం వద్ద అమరుల జెండాను ఆవిష్కరించిన అనంతరం మహ్మదాపూర్ వరకు బైక్ర్యాలీన నిర్వహించారు. అనంతరం మహ్మదాపూర్‌లోని అనభేరి,సింగిరెడ్డి భూపతిరెడ్డి సమాధులతోపాటు నేలకొరిగిన సాయుధవీరులను స్మరిస్తూ సంస్మరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న చాడ వెంకటరెడ్డి ముందుగా అమరవీరులకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హిందూ సామ్రాజ్యం పేరుతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలుచేసేలా వ్యవహారిస్తూ తమ దమననీతిని ప్రజలపై రుద్దుతున్నదని చాడ వెంకరటెడ్డి విరుచుకుపడ్డారు. రియల్టర్లు, కాంట్రాక్టర్లు, కార్పొరేట్ శక్తులతో కలిసి పేదలకు తీరని ద్రోహం తలపెడుతున్నారని విరుచుకుపడ్డారు. పేదల బతుకుల మార్పు కోసమే వామపక్షపార్టీలు భూమి, భుక్తి, పేదలప్రజల విముక్తి కోసం ఎర్రజెండా పార్టీల పోరాటం సాగిస్తూ సమరశీల పోరాటాలు చేస్తోందని చాడ వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమపథకాల అమలుకోసం పల్లెపల్లెకు సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని చాడ వెంకటరెడ్డి ప్రకటించారు. కార్యక్రమానికి ముందుగా చాడ వెంకటరెడ్డి మహిళా కామ్రేడ్లతో కోలాటం ఆడి వారిలో పోరాటంలో ఉత్తేజితులకు చేశారు. అనంతరం బైక్ర్యాలీ మహ్మదాపూర్‌లోని గుట్టల ప్రాంతం వరకు నిర్వహించారు.

# పల్లె ప్రగతితో మెరుగైన గ్రామీణ జీవన ప్రమాణాలు

● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ద్వారా అమల వుతున్న పలు పథకాల పురోగతిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సమీక్షించారు. పల్లెప్రగతి, జాతీయ ఉపాధి హామి పథకం, గ్రామీణ సడక్‌యోజన, స్వయం సహాయ బృందాల పనితీరు తదితర అంశాలపై సిఎస్ సమీక్షించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ హనుమంతరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంతి కుమారి మాట్లాడుతూ దేశంలోని అన్ని గ్రామపంచాయతీలను ఓడిఎఫ్ ప్లస్‌గా ప్రకటించిన ఏకైన రాష్ట్రం తెలంగాణ అన్నారు. రాష్ట్రంలో పల్లె ప్రగతి, హారితహారం లాంటి రాష్ట్ర ప్రభుత్వ విప్లవాత్మక కార్యక్రమాల వల్లనే వందశాతం గ్రామాలు ఓడిఎఫ్‌గా మారాయన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమం వల్ల గ్రామీణ ప్రాంతాలలోన జీవణ ప్రమాణాలు గణనీయంగా పెరగడంతో పాటు గ్రామపంచాయతీల పాలన మెరుగుపడిందన్నారు. డెంగ్యూ కేసులు గణనీయంగా తగ్గడం, గ్రామ పారిశుధ్య మెరుగుపడటంతో పాటు గ్రీన్ కవర్ గణనీయంగా పెరిగిందన్నారు. అన్ని గ్రామపంచాయతీల్లో ట్రాక్టర్లు, ట్రాలీలు సమకూర్చడం జరిగిందని, గ్రామాల్లో డంపింగ్ యార్డులు, శ్మశాన వాటికలు, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ ప్రకృతివనాలు ఏర్పాటు చేశామన్నారు. ఉపాధి హామి పథక పురోగతిని సమీక్షించారు. రాష్ట్రంలో 1.11కోట్ల మందికి 52,78 లక్షల జాబ్ కార్డులు జారీ చేసినట్లుతెలిపారు. నరేగా కింద వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, నర్సరీలు,పల్లె ప్రకృతి వనాలు, బృహత్ ప్రకృతి వనాలు, రైతు వేదికలు, డ్రైయింగ్ ప్లాట్ ఫారాలు, సిసి రోడ్లు మొదలైన వాటి నిర్మాణం పూర్తి చేసినట్లు సిఎస్ తెలిపారు. వాటర్ షెడ్ కార్యక్రమం కింద 200అమృత్ సరోవర్‌లను నిర్మించినట్లు తెలిపారు. స్వచ్ఛ్ భారత్ ఫేస్ 2 కింద 42లక్షల వ్యక్తిగత మరుగుదొడ్లు, 11, 60,920 వ్యక్తిగత సోక్ పిట్‌లు,32,650 సామాజిక సోక్ పిట్‌లను నిర్మించినట్లు తెలిపారు.



## వచ్చే ఎన్నికల్లో గౌడ్‌లకు 15 అసెంబ్లీ, 3 ఎంపి స్థానాలు కేటాయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎం.అశోక్‌గౌడ్

### లేదంటే వారు తమ తడాఖా చూపిస్తారు

### రాష్ట్ర గౌడ సంఘాల జెఎసి హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని కుల సంఘాలలో ఎన్నికల వేడి ప్రారంభమైంది. ఇందుకు గౌడ కులస్తులు ఒక అడుగు ముందుకు వేసి అన్ని రాజకీయ పార్టీలకు హెచ్చరికలు జారీ చేశారు. తమ జనాభాను గుర్తించి తగినన్ని సీట్లు కేటాయించకపోతే గౌడ గర్జనలు ఏర్పాటు చేస్తామని, ఓటమి తప్పదని తమ తడాఖా చూపిస్తామని హెచ్చరించారు.

మంగళవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి (జెఎసి) కన్వీనర్ ఎం. అశోక్‌గౌడ్, నాయకులు పి. వెంకట్‌గౌడ్, బి. బాల్‌రాజ్‌గౌడ్, ఎం. జైశంకర్‌గౌడ్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో 40 లక్షలు జనాభా కలిగిన గౌడ కులస్తులు ఒక లక్షా 50 వేలమంది ఓటర్లను ఎన్నికల సమయంలో ప్రభావితం చేయగల శక్తి ఉన్న సామాజిక వర్గమని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం ఒకే ఒక మంత్రి మాత్రమే ఉన్నారని, 5 శాతం జనాభా కూడా లేని రెండు సామాజిక వర్గాలు అత్యధిక మంత్రులుగా కొనసాగుతూ కీలక పదవులలో ఉన్నారని ఆరోపించారు. సర్థార్ సర్వాయి పాపన్నగౌడ్ 365 స ంవత్సరాల క్రితం గోల్కొండ కోటను తన స్వశక్తితో స్వాదీనం చేసుకుని పాలన కొనసాగించారని ఆదే స్ఫూర్తితో రాష్ట్రంలో గౌడలందరూ ఐక్యంగా సంఘటితమే వచ్చే ఎన్నికల్లో రాజ్యాధికారంలో వాటా, కోటాను ఓటుతోనే సాధించుకోగలుగుతామని స్పష్టం చేశారు.

నాడు తెలంగాణ ఉద్యమంలో గౌడ్‌లు అగ్రభాగాన నిలిచి ఉద్యమాన్ని నడిపించారని, నీళ్ళు, నిధులు, నియమాకాల కోసం తెలంగాణ ఉద్యమం కొనసాగిందని, రాష్ట్రం వచ్చిన తరువాత ఒక కుటుంబానికే తెలంగాణ పరిమితం అయ్యిందని, తెలంగాణ పేరుతో దోచుకుంటున్నారని వారు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో బిసిలు 56 శాతం మంది ఉన్నారని, ఎస్సీ, ఎస్టీ, బిసిలు మొత్తం 80 శాతం మంది ఉన్నారని తామంత తలుచుకుంటే ప్రభుత్వాలు కూలిపోతాయని హెచ్చరించారు.

వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు గౌడ కులస్తులకు 15 అసెంబ్లీ సీట్లు, 3 ఎంపి స్థానాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. తమకు సీట్లు కేటాయించని రాజకీయ పార్టీలకు ఓట్లు ద్వారా తగిన గుణపాఠం చెపుతామని వారు హెచ్చరించారు. సమావేశంలో జెఎసి నాయకులు ప్రసాద్‌గౌడ్, జి. అను, మమతాగౌడ్, శోభాగౌడ్, పద్మాగౌడ్, విజయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌పిఎస్‌సి కార్యాలయాన్ని ముట్టడించిన బిజెవైఎం

● పరిస్థితి ఉద్రిక్తం.. మొహరించిన పోలీసు బలగాలు

● చైర్మన్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలి: విద్యార్థి సంఘాల డిమాండ్

**హైదరాబాద్ (గోషామహల్), మార్చి 14, ప్రభాతవార్త:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం దగ్గర బీభత్సం బిజెవైఎం, విద్యార్థి సంఘాల నాయకులు ముట్టడించడంతో తీవ్ర ఉద్రికత్త పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్ ఇచ్చినట్లే ఇచ్చి.. పేపర్లు లీక్ చేసి అర్హులైన అభ్యర్ధులకు అన్యాయం చేశారని విద్యార్ధి సంఘాలు,రాజకీయ పార్టీ అనుబంధ విద్యార్ధీ నాయకులు,నిరుద్యోగులతో ఆందోళనకు దిగారు. అగ్రహాంతో ఊగిన పోయిన విద్యార్దులు ఏకంగా పబ్లిక్ కమీషన్ కార్యాలయం బోర్డు పీకేశారు. గేట్లుదూకారు. బాధ్య త గల సర్వీస్ కమీషన్ నిర్లక్ష్యం మూలంగా నిరుద్యోగులను దారుణంగా మోసం చేస్తున్నారని మండి పడ్డారు. కార్యాలయంలోకి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించిన విద్యార్దులను, ఆందోళనకారులనుపోలీసులు బలవంతంగా లాక్కువెళ్లారు. సంవత్సరాల తరబడి కష్టపడి చదువుతుంటే. పేపర్లు లీక్ చేసి మోసం చేస్తున్నారని అన్యాయం చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. స్టూడెట్స్, పేపర్ లీకేజీలు ప్రగతి భవన్ డెరెక్షన్‌లో జరుగుతున్నాయంటూ ఆరోపించారు. ఇంజనీరింగ్ విభాగంలోని టౌన్‌ప్లానింగ్ ఎగ్జామ్ పేపర్ లీక్ తరహాలోనే గ్రూపు వన్, ఇతర కాంపిటిటేషన్ ఎగ్జామ్స్ పేపర్లు కూడా లీక్‌చేసి ఉంటారనే విద్యార్ధి నాయకులు అనుమానాలను సైతం వ్యక్తం చేశారు.

**సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్**

తెలంగాణ ఏర్పడిన తరువాత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్ జారీతో పరీక్షలకు సిద్దమైన నిరుద్యోగులను పరీక్షల పేపర్ లీక్‌తో జీవితాలతో ఆటలాడుకుందని విద్యార్ధీ సంఘాల నాయకులు,నిరుద్యోగులు తీవ్ర అగ్రహాం వ్యక్తం చేశారు. ప్రగతి భవన్ డెరెక్షన్‌లో జరుగుతున్నాయని ఆరోపించారు. ఇంజనీరింగ్ విభాగంలోని టౌన్ ప్లానింగ్ ఎగ్జామ్ పేపర్ లీక్ తరహాలోనే గ్రూపు వన్, ఇతర కాంపిటేషన్ ఎగ్జామ్స్ పేపర్లు కూడా లీక్ చేసి ఉంటారనే అనుమానాలు వ్యక్తం చేశారు. లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పేపర్లు కాపాడుకులేని టిఎస్‌పిఎస్‌బోర్డు ఎందుకు అని ప్రశ్నించారు. ఆందోళన చేస్తున్న బిజెవైఎం. ఇతర విద్యార్ధీ సంఘాల నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి తీసుకువెళ్లారు. దీంతో ఉద్రిక్త పరిస్తితి నెలకొంది.

**టిఎస్‌పిఎస్‌సి వద్ద అదనపు బలగాలు..**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యాలయం ముందుజాగ్రత్త చర్యగా పోలీసులు భారీ పోలీసు బలగాలను మోహరింప చేశారు. పేపర్ లీకేజీ వ్యవహారంపై ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అభ్యర్దులు ఆందోన చేపట్టారు. ఓయూలో బహుజన విద్యార్ధి సంఘాల ఆద్వర్యంలో రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున్న నిరసన వ్యక్తం చేశారు. టిఎస్‌సిపిఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, కార్యదర్శిఅనితా రామచంద్రన్‌లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కమీషన్ వద్ద భారీ పోలీసు బలగాలను మోహరింప చేశారు. శాంతిభద్రతలను అదనపు సిపిఐ విక్రమ్‌సింగ్ మాన్ భద్రతను పర్యవేక్షించారు. కాగా టిఎస్‌సిపిసి ఏఈ పేపర్‌లీక్ కేసును దర్యాప్తు జరుగుతుందని అదనపు పోలీసు కమీషనర్ విక్రమ్‌సింగ్‌మాన్ తెలిపారు. ప్రవీణ్‌తోపాటు 9మందిని అరెస్ట్ చేశామన్నారు. గ్రూప్1 పేపర్ లీకేజీ విషయం మాదృష్టికి రాలేదన్నారు. వివిధ కోణాలలో లీకేజీ కేసును దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు. కాగా పేపర్ లీక్ వ్యవహారంపై బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైనట్లు తెలిపారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్‌పై నిందితులకు ఉస్మానియా ఆసుప్రతిలో వైద్యపరీక్షలు నిర్వహించారు. ఐపిసి 409తోపాటు ఐటియాక్టు66బి, 66సికింద కేసునమోదు చేయడం జరిగిందన్నారు. రిమాండ్ నిమిత్తం నాంపల్లి కోర్టులో9మంది నిందితులను హాజరుపర్చారు. ఈ కేసును బేగంబజార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రాహుల్‌గాంధీ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా మాట్లాడలేదు

### మాజీ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా మాట్లాడలేదని మాజీ ఎంపి మల్లు రవి అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాహుల్‌గాంధీ క్షమాపణ చెపాల్సని లోకసభలో బిజెపి డిమాండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కుతున్నారన్నారు. దేశంలో మోడి నియంతృత్వంపై అణచివేత ధోరణిపై రాహుల్ లండన్‌లో మాట్లాడారు. మోడి పాలన జరుగుతుందన్నారు. పార్లమెంటులో ఆదానీ ఇష్యూ పక్కకు పోయేలా రాహుల్ ఇష్యూను చర్చకు పెట్టారు. ఆదానీ ఇష్యూపై కమిటీ వేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు.

## అదానీ సమస్యను పక్కకు తప్పించేందుకు లిక్కర్ స్కాంపై పెద్దఎత్తున ప్రచారం

### కాంగ్రెస్ సీనియర్ అధికార ప్రతినిధులు అద్దంకి దయాకర్, బెల్లయ్యనాయక్

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** లిక్కర్ స్కాంను కావాలనే పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారని, దీనికి ప్రధాన కారణం ఆదానీ సమస్యను పక్కకు తప్పించే ఉద్దేశ్యమని కాంగ్రెస్ సీనియర్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, బెల్లయ్య నాయక్‌లు అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఢిల్లీ స్కాంలో కవిత నేను పెద్ద సముద్రంలో చిన్న చేపను అన్నారు. అది నిజమే, చిన్న చేప పెద్ద గేమ్ ఆడింది. ఈ లిక్కర్ కుంభకోణంలో బిఆర్ఎస్, వైసిపి కలిసి అవినీతికి పాల్పడ్డారు. ఢిల్లీలో ఎక్సైజ్ పాలసీలో అక్కడ ముఖ్యమంత్రి పాత్ర కూడా ఉందన్నారు. కేవలం ఎక్సైజ్ మంత్రి సిపోడియానే కాదు ఇంకా పెద్దల పాత్ర ఉందన్నారు. ఈ కేసులో పాలసీని ఆమోదం చేసిన లెఫ్టినెంట్ గవర్నర్‌నెందుకు ఇందులో పాత్రదారును చేయలేదన్నారు. ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను ఎందుకు బాధ్యులను చేయలేదన్నారు. అసలు దోషులను పక్కన పెట్టి కొంత మందిమామూలు దోషులను అరెస్టులు చేసి విచారణ చేస్తున్నారన్నారు. గోవా, పంజాబ్‌లలో కాంగ్రెస్‌ను ఓడించి బిఆర్ఎస్ ఈ డబ్బులను పంచిపెట్టిందన్నారు. ఆప్ అక్కడ పోటీ చేయడం వల్ల కాంగ్రెస్ నష్టపోయిందన్నారు. లిక్కర్ స్కాం, లిక్కర్ ఫైల్స్ అన్ని బిజెపసి కనుసన్నలలోనే నడుస్తున్నాయన్నారు. బిజెపి, ఆప్, బిఆర్ఎస్, వైసిపిలు కలిసి పనిచేస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో లిక్కర్ అమ్మకాలు అమిత్ షా కొడుకుచూస్తున్నాడన్నారు. నగదు అమ్మకాలు మాత్రమేచేస్తూ మాగుంటరాఘవ, విజయసాయి తమ్ముడు, మిగిలిన వాళ్ల ఎటుపోయారన్నారు. అమిత్ షాను విచారిస్తే అన్ని బయటకు వస్తాయన్నారు. కర్నాటకలో కాంగ్రెస్‌ను దెబ్బతీసేందుకు ఇప్పుడు బిఆర్ఎస్, ఆప్ పనిచేస్తున్నాయన్నారు. మద్యంతో దేశాన్ని నింపి, కాంగ్రెస్‌ను దెబ్బతీయడానికి కుట్రలు చేస్తున్నారన్నారు.

## టిఎస్‌పిఎస్‌సి పరీక్ష పత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జిచే విచారణ కమిటీ వేయాలి

### కాంగ్రెస్ అధికార ప్రతినిధి డా.రియాజ్

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి పరీక్షా పత్రాల లీకేజీపై తక్షణమే సిట్టింగ్ జడ్జిచే విచారణ కమినీ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రియాజ్ అన్నారు. మంగళవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశాలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఎస్‌పిఎస్ తన విధులు నిర్వర్తించడం పూర్తిగా విఫలం అయిం దన్నారు. ఇప్పటి వరకు 40వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చినా, ఇప్పటి వరకు ఒక్క నియామకం జరగలేదన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా నోటిఫికేషన్ వేయకుడా ఎన్నికల సంవత్సరంలో ఓట్లు లక్ష్యంగా ప్రభుత్వం నియామకాలు మొదలు పెట్టిందన్నారు.


## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ వ్యవహారంపై

# నిరుద్యోగుల ఆందోళన.. లైబ్రరీ ముందు బైఠాయింపు

● క్రాస్‌రోడ్స్‌లో సంఘీభావం ప్రకటించిన టిజెఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరామ్

● సిట్టింగ్ జడ్జిచే విచారణకు డిమాండ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 14, ప్రభాతవార్త:** ఇటీవల టిఎస్‌పిఎస్‌సి నిర్వహించిన పరీక్షల నిర్వహణ, లీకేజీ వ్యవహారంపై నిరుద్యోగులు అగ్గిలమీదగుగ్గిమయ్యారు. మంగళవారం చిక్కడపల్లిలోని నగర కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షల కోసం చదువుకుంటున్న వందలాది మంది అభ్యర్థులు తీవ్ర ఆగ్రహావేశాలతో పెద్దపెట్టున నినాదాలు చేస్తూ లైబ్రరీ ఎదుట మెయిన్ రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. లీకేజీ వ్యవహారంపై బాధ్యులైన వారందరిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దీనికి బాధ్యత వహిస్తూ టిఎస్‌పిఎస్‌సి బోర్డు చైర్మన్‌తో పాటు సభ్యులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు ఇటు నగర కేంద్ర గ్రంథాలయం, అటు ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లలో హైడ్రామా నడిచింది. టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ డాక్టర్ బి.జనార్దన్‌రెడ్డి ఇక్కడికి రావాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులు ఆందోళన నిర్వహించడంతో ట్రాఫిక్‌కు ఎక్కడికక్కడ నిలిచిపోయింది. దాదాపు అర్ధగంట కంటే ఎక్కువగా లైబ్రరీ ముందు బైఠాయించిన అభ్యర్థులు అక్కడి నుంచి గుంపులు గుంపులుగా నినాదాలుచేస్తూ సుధాహోటల్ మీదుగా మెయిన్‌రోడ్డుపై వెళ్తు ఆర్టీసిక్రాస్‌రోడ్స్ వద్ద బైఠాయించారు. దాదాపు గంటన్నర క్రాస్‌రోడ్స్‌లో బైఠాయించిన అభ్యర్థులు ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా రోడ్డుకుఒకవైపు బైఠాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలు నిరుద్యోగ అభ్యర్థులు మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి నిర్వహించిన అన్ని పరీక్షల్లో కూడా లీకేజీలు జరిగినట్లు అనుమానంగా ఉందని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆందోళన జరుగుతున్న సమయంలో ఆ ప్రాంతానికి చేరుకున్న తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ నిరుద్యోగ అభ్యర్థుల ఆందోళనకు సంఘీబావం ప్రకటించారు. ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి నిర్వహించిన పరీక్షలన్నీ రద్దు చేసి మళ్లీ పరీక్షలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1ప్రిలీమ్స్, ఏఈ ఉద్యోగ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకైందన్న వార్త తెలిసి సిటీసెంట్రల్ లైబ్రరీ వద్ద, ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో అభ్యర్థుల ఆందోళన జరుగుతోందని తెలుసుకుని ఇక్కడికి వచ్చానని తెలిపారు. పేపర్ లీకేజీ వ్యవహారాన్ని హైకోర్టు సిట్టింగ్ జడ్జ్‌చే విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అనేక మంది విద్యార్థుల ఆత్మబలిదానాలతోనే తెలంగాణ ఏర్పడిందని ఈ సందర్భంగా కోదండరామ్ గుర్తుచేశారు. తెలంగాణలో గడచిని 8 ఏళ్ళుగా నోటిఫికేషన్‌లు విడుదల చేయలేదని, లేకలేక విడుదల చేసిన నోటిఫికేషన్‌లో అవకవతకలు జరగడం అన్యాయమన్నారు. 30 లక్షల మంది విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. సంఘటనాస్థలానికి చేరుకున్న చిక్కడపల్లి సిఐ సంజయ్‌కుమార్, ఎస్ఐ కిరణ్‌కుమార్, శిశుపాల్‌రెడ్డిలు ఆందోళన కారులను అక్కడి నుంచిపంపించి వేశారు. నిరుద్యోగులు తిరిగి నగర కేంద్ర గ్రంథాలయానికి చేరుకుని తమ నిరసన తెలిపారు. ఈ ఆందోళనలో చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయ నిరుద్యోగ అభ్యర్థులు లక్ష్మణ్, రాజు, శ్రీనివాస్, జ్యోతిబాబు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లో ఆందోళన చేస్తున్న నిరుద్యోగులు

**అభ్యర్థుల ఆందోళనతో అట్టుడికిన చిక్కడపల్లి**

టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-1 ప్రిలీమ్స్ పరీక్షల పేపర్ లీకైందన్న సమాచారంతో నగర కేంద్ర గ్రంథాలయం వద్ద అభ్యర్థులు ఆందోళనకు దిగడంతో చిక్కడపల్లిలో స్థానికంగా అట్టుడికి పోయింది. అభ్యర్థుల నినాదాలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లిపోవడంతో స్థానికులు అక్కడికి చేరుకుని ఏమైందని విషయాన్ని తెలుసుకోవడం కనిపించింది. వందలాది మంది అభ్యర్థులు చిక్కడపల్లి లైబ్రరీ నుంచి రోడ్డుపై నడుచుకుంటూ నినాదాలిస్తూ వెళ్తుండడంతో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడుతాయేమోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేయడం కనిపించింది. అయితే అభ్యర్థులు తమ ఆందోళన సందర్భంగా ఎలాంటి ఉద్రిక్తతకు తావ్వివ్వకుండా తమ ఆందోళన ప్రదర్శించడంతో పోలీసులతో పాటు స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

## ఇంద్రభవనంలా తెలంగాణ కొత్త సెక్రటేరియట్

### అర్కిటెక్ట్ ఆస్కార్ పొన్ని వీడియో విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 14:** కొత్త సచివాలయం ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. ఏప్రిల్ 30వ తేదీన ఉదయం తెల్లవారు జామున మంచి ముహూర్తం మేరకు నూతన సచివాలయాన్ని ప్రారంభించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. అందుకు అనుగుణంగా పనులు వేగవంతంగా చేయాలని అధికారులు, ఇంజనీర్లను సిఎం ఇప్పటికే ఆదేశించారు. ప్రధాన పునులన్నీ పూర్తి కాగా సచివాలయ భవనానికి తుదిమెరుగులు దిద్దుతున్నారు. ఫర్నీచర్, పెయింటింగ్, ల్యాండ్ స్కేపింగ్, ఎలివేషన్, నెట్ వర్కింగ్ తదితర పనులు వేగంగా సాగుతున్నాయి. సచివాలయ నమూనాకు సంబంధించి ఆర్కిటెక్ట్ ఆస్కార్ పొన్ని ఓ వీడియోను విడుదల చేశారు. కొత్త సచివాలయ భవనం, భవనంలోని చాంబర్లు, సమావేశ మందిరాలు, ప్రవేశ ద్వారాలు, పచ్చిక బయళ్లు, ఫౌంటెయిన్లు, భవనం చుట్టూ నలువైపులా విశాలమైన రహదార్లు, కాంప్లెక్స్, గుడి, చర్చి, మసీదు తదితరాల నమూనాను ఇందులో స్పష్టంగా చూపారు. నూతన సచివాలయంలో ఆరో అంతస్తులో కేసిఆర్ క్యాబిన్ ఉండనుంది. ఈ నేపథ్యంలో ఆయన గదికి సంబంధించి పూర్తి స్థాయిలో తుది మెరుగులు దిద్దుతున్నారు. తొమ్మిది లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో... ఆరు అంతస్తుల మేర హుస్సేన్‌సాగర్ సమీపాన నూతన సచివాలయ భవనాన్ని నిర్మిస్తున్నారు. రాష్ట్ర అవసరాలకు పనికొచ్చే విధంగా పటిష్టంగా ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రీన్ బిల్డింగ్ పద్ధతిలో సచివాలయాన్ని నిర్మిస్తున్నారు. సహజంగా గాలి, వెలుతురు వచ్చేలా జాగ్రత్తలు తీసుకుంటారు.



దివంగత పోలీసు అధికారి విజయరామారావు భౌతికకాయంపై పుష్పగుచ్ఛం వుంచి నివాళులు అర్పిస్తున్న డిజిపి అంజనీకుమార్

## విజయరామారావుకు డిజిపి నివాళి

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** దివంగత ఐపిఎస్ అధికారి కె.విజయరామారావు భౌతికకాయానికి డిజిపి అంజనీ కుమార్ నివాళులు అర్పించారు. విజయ రామారావు సోమవారం రాత్రి మరణించడం తెలిసిందే. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో వున్న భౌతికకాయాన్ని డిజిపి అంజనీ కుమార్ మంగళవారం సందర్శిం చిన తరువాత పుష్పగుచ్ఛం వుంచి నివాళులు అర్పించారు. అనంతరం విజయరామారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 52

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 14:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 52 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,42,097 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 5254 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,85,56,027 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,719 మంది కోలుకోగా (99.48శాతం) మంగళవారం 17 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 267కు చేరింది. మంగళవారం జిహెచ్ఎంసి పరిధిలో 30 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన ప్రపంచబ్యాంకు ప్రతినిధులు

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని ప్రపంచబ్యాంకు కంట్రీ డైరక్టర్ ఆగస్టే కువామే నేతృత్వంలోని అధికారుల బృందంక కలిసింది. ఈ సందర్భంగా ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి వరల్డ్ బ్యాంకు ద్వారా జరుగుతున్న సహాయ కార్యక్రమాలను అభినందించిన కిషన్‌రెడ్డి, ఇకపైన ఈ సహాయాన్ని కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రపంచబ్యాంకు ఆధ్వర్యంలో నార్త్‌ఈస్ట్ రాష్ట్రాల్లో జరుగుతున్న సమగ్రాభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరిగింది. ప్రధానమంత్రి నరేంద్రమోడి నేతృత్వంలో ఈశాన్య రాష్ట్రాల పురోగతి కోసం కేంద్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొల్పడంతో పాటు అనుసంధానత కోసం జరుగుతున్న కృషిని ఈ సందర్భంగా వివరించారు. వరల్డ్ బ్యాంకు కంట్రీ డైరక్టర్ ఆగస్తే కువామే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల కారణంగా ఈశాన్య రాష్ట్రాల్లో సానుకూల మార్పులు క్షేత్రస్థాయిలో కనబడుతున్నాయన్నారు. అనుసంధాతన విషయంలో ప్రత్యేకంగా తీసుకుంటున్న చర్యల కారణంగా అన్ని వర్గాల వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈశాన్య రాష్ట్రాల పురోగతిలో ప్రపంచబ్యాంకు సహకారం ఇకపైన కొనసాగుతుందన్నారు.

## ముగ్గురు లైన్‌మన్‌లకు కేంద్ర ఉత్తమ అవార్డులు

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** ఉత్తమ సేవలు అందించినందుకు గాను విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ముగ్గురు లైన్‌మెన్‌లకు అవార్డులు లభించాయి. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు (ఎస్పీడీసీఎల్) చెందిన సిద్దిపేట్ సర్కిల్‌లోని ఈశ్వర్‌రెడ్డి, హబ్సిగూడ సర్కిల్‌లోని డి మల్లారెడ్డి, సరూర్‌నగర్ సర్కిల్‌లో పనిచేస్తున్న కొండూరు యాదయ్య అనే ముగ్గురు లైన్‌మెన్లను సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఉత్తమ అవార్డులకు




ఎంపిక చేసింది. లైన్‌మెన్ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఉత్తమ సేవలందించినందుకు గుర్తుగా వీరికి ప్రశంసా పత్రంతో పాటు, మెడల్స్‌ను బహూకరించారు. దీన్ని పురస్కరించుకుని ఎస్పీడీసీఎల్ సిఎండి రఘుమారెడ్డి ఈ లైన్‌మెన్‌లను అభినందించారు. సంస్థలో పనిచేస్తున్న ఇతర ఉద్యోగులు, సిబ్బంది కూడా ఉత్తమ సేవలు అందిస్తూ మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ అవార్డు గ్రహీతలైన ముగ్గురు లైన్‌మెన్లతో పాటు, డైరక్టర్ జె శ్రీనివాస్, గ్రీన్‌ల్యాండ్స్, కంటోన్మెంట్ డివిజనల్ ఇంజనీర్లు ఆర్ సుధీర్‌కుమార్, ఈఎస్ సుచేంద్రనాథ్‌లు ఉన్నారు.

# భారత్‌లో పెరుగుతున్న కేన్సర్ రోగులు

## 2025నాటికి 15.7 లక్షలకు చేరుతుందని అంచనా



**న్యూఢిల్లీ, మార్చి 14:** భారత్‌లో కేన్సర్ కేసులు ఏటికేడాది పెరుగుతూ పోతున్నాయి. 2022లో 14.6 లక్షలవరకూ నమోదయిన కేసులు 2025 నాటికి 15.7 లక్షలకు పెరగవచ్చని భారత వైద్యపరిశోధనామండలి, నేషనల్ కేన్సర్ రిజిస్ట్రీ వెల్లడించాయి. మంగళవారం ఆరోగ్యశాఖ పార్లమెంటులో ఇదేనివేదికను లిఃతపూర్వకంగా వివరించింది. ప్రభుత్వం కేన్సర్‌నివారణకు చేపట్టిన కార్యాచరణను కూడా వివరించింది. కేంద్ర సహాయ మంత్రి భారతి ప్రవీణ్ పవార్‌మాట్లాడుతూ జనాభా ఆధారిత కార్యాచరణ నివారణ, నియంత్రణ, ముందస్తు పరిశీలన గుర్తింపును చేపట్టిమన్నారు. డయాబెటిస్, అధిక కరక్తపోటు, కామన్ కేన్సర్స్ దేశంలోపెరుగుతూ వస్తున్నాయని, వీటి నివారణకు జాతీయ ఆరోగ్యమిషన్ సమగ్ర కార్యాచరణనుచేపట్టిందన్నారు. 30 ఏళ్లకుపైబడిన వారిని మూడు కేన్సర్లపై పరిశీలనచేస్తున్నట్లు తెలిపారు. నోటి, రొమ్ము, గర్భాశయ కేన్సర్ల ముందస్తు గుర్తింపు కార్యాచరణ దేశంలో అమలుచేస్తున్నట్లు పవార్ వివరించారు.

ఆయుష్మాన్ భారత్ హెల్త్, అండ్ వెల్‌నెస్ సెంటర్ స్కీం కింద వీరికి చికిత్సలు అందుతున్నట్లు తెలిపారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ సాంకేతిక, ఆర్థిక సాయం కూడా రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలకు అందిస్తోందన్నారు. కేన్సర్, డయాబెటిస్, కార్డియోవాస్కులర్ వ్యాధుల నివారణకు, గుండెపోటు వంటి వాటిపై జాతీయ ఆరోగ్యమిషన్ సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆరోగ్యవనరులను సమకూర్చేందుకు కూడా కేంద్రం అన్నివిధాల రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలకు అండగా కొనసాగుతోందన్నారు. అలాగే కేన్సర్ వ్యాధిపట్ల ప్రజల్లో అవగాహన పెంచుతున్నట్లు తెలిపారు. జీవనశైలిలో మార్పులు కూడా సూచిస్తున్నట్లు వివరించారు. నేషనల్ కేన్సర్ అవగాహన దినోత్సవం, ప్రపంచ కేన్సర్‌డే పరంగా దేశవ్యాప్తంగా అన్ని ప్రసార మాధ్యమాల్లో విస్తృత ప్రచారంచేస్తున్నట్లు తెలిపారు. అలాగే పౌష్టికాహార అలవాట్లను ఎఫ్ఎస్ఎస్ఎఐ ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా కార్యాచరణను కేంద్రయువజన సర్వీసులశాఖ చేటప్టిందని, ఇతర యోగా సంబంధిత కార్యక్రమాలుకూడా ఆయుష్ వెలుగులోకి తెచ్చిందని కేంద్ర మంత్రి పవార్ వివరించారు. అలాగే కేంద్రం ప్రాదేశిక కేన్సర్‌కేర్ సెంటర్లను ప్రనోత్సహిస్తోందని, మరింత పటిష్టంచేస్తోందని చెప్పారు. 19 రాష్ట్రాల్లోకేన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లు ఉన్నాయని, 20 ప్రనాదేశిక కేన్సర్‌కేర్ సెంటర్లను కొత్తగ ఆఏర్పాటుకు ఆమోదించినట్లు తెలిపారు. 60:40 నిష్పత్తిలో కేంద్రం నిధుల సాయం అందిస్తుందని, ఈశాన్యరాష్ట్రాలు, కొండప్రాంత రాష్ట్రాలకు 90:10 నిష్పత్తిలోనిధులు అందిస్తుందని తెలిపారు.

## ఉద్యోగ నియమకాల ప్రక్రియలో జాగ్రత్తలు తీసుకోండి

### పురోగతిని తెలిపే డ్యాష్ బోర్డును ఏర్పాటు చేయండి

### అధికారులతో సిఎస్ శాంతికుమారి సమీక్ష

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న వివిధ శాఖల ఉద్యోగ నియామకాల పురోగతిని తెలిపేందుకు ప్రత్యేకంగా డాష్ బోర్డును ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమీక్షించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. రాష్ట్రంలో ఉద్యోగాల నియామకాలపై బిఆర్‌కెఆర్ భవన్‌లో సిఎస్ ఉన్నత స్థాయి సమీక్షా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిఏడి కార్యదర్శి శేషాద్రి, ఆర్థిక శాఖ కార్యదర్శులు శ్రీదేవి, రోనాల్డ్ రోస్, హెచ్‌ఆర్ఎండి సర్వీసెస్ సీనియర్ కన్సల్టెంట్ శివశంకర్, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి నఅఇతా రామచంద్రన్, తెలంగాణ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ వివి శ్రీనివాసరావు, యూనివర్సిటీ కామన్ బోర్డు చైర్మన్ ప్రొ.లింబాద్రిలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ ఇప్పటి వరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 17,285 ఉద్యోగాలకు సంబంధించి 17 నోటిఫికేషన్లు విడుదల అయ్యాయి. కొన్ని నోటిఫికేషన్లకు ప్రాథమిక పరీక్షలు కూడా పూర్తిచేశామని వివరించారు. గ్రూప్ 2,3,4 నోటిఫికేసన్లకు సంబంధించి జూలై మాసాంతంలోగా రాత పరీక్షలు పూర్తిచేస్తామని అధికారులు పేర్కొన్నారు. నవంబరు మాసాంతం వరకు పబ్లిక్‌సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ కానున్న అన్ని నోటిఫికేషన్లకు సంబంధించి రాత పరీక్షలు పూర్తిచేస్తామన్నారు. తెలంగాణ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 17,516 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయగా, ఇప్పటి వరకు ప్రాథమిక పరీక్షలు పూర్తి చేశామన్నారు. ఏప్రిల్‌లో రాత పరీక్షలు పూర్తిచేసి, సెప్టెంబరు మాసంలోగా నియమాకాలు జరుపు తామన్నారు. మెడికల్, హెల్త్ సర్వీస్ బోర్డు ద్వారా ఆగస్టులోగా దాదాపు 10వేల వివిధ స్థాయి ఉద్యోగ ఖాళీలను నింపనున్నట్లు సిఎస్ తెలిపారు.

తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా కూడా మొత్తం పదివేల పోస్టులకు సెప్టెంబరు మాసంలోగా నియామక ప్రక్రియ పూర్తిచేయనున్నట్లు సిఎస్ తెలిపారు.

## గుజరాత్‌జెయింట్స్‌పై ముంబయి ఇండియన్స్ విక్టరీ

- 55 పరుగుల తేడాతో గుజరాత్ జట్టు ఓటమి
- ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా హర్మన్‌ప్రీత్‌కౌర్



**ముంబయి, మార్చి 14 :** మహిళా ప్రీమియర్ లీగ్‌లో హర్మన్‌ప్రీత్ నాయకత్వంలోని ముంబయి ఇండియన్స్ మహిళాజట్టు దూసుకుపోతోంది. లీగ్‌లో వరుసగా ఐదో విజయాన్ని నమోదుచేసి తన విజయపరంపర కొనసాగిస్తోంది. మంగళవారం గుజరాత్ జెయింట్స్‌తో మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ మహిళలు 55 పరుగుల తేడాతో విజయం సాధించారు. 163 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్‌జెయింట్స్ ముంబయి బౌలర్ల ధాటికి నిలవలేకపోయింది. నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 107 పరుగులు మాత్రమే చేసింది. హర్లీన్ డియోల్ 22 పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలవగా స్నేహ్‌రాణా 20 పరుగులుచేసింది. ముంబయి బౌలర్లలో నటి సివర్‌బ్రంట్, హేలీ మాథ్యూస్ చెరోమూడు వికెట్లు తీయగా అమెలియాకేర్ రెండు వికెట్లు తీసింది. అంతకుముందు ముంబయి ఇండియన్స్ 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లనష్టానికి 162 పరుగులుచేసింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కర్ 51పరుగులతో అర్ధసెంచరీచేసి రాణించింది. ఈలీగ్‌లో ఆమెకు వరుసగా మూడో అర్ధసెంచరీ దక్కింది. గుజరాత్‌బౌలర్లలో ఆష్లీ గార్డనర్ మూడు వికెట్లు తీయగా కిమ్‌గార్త్, స్నేహ్‌రాణా, తనూజా కన్వర్ తలా ఒక వికెట్‌తీసారు. జట్టులో యస్తికా భాటియా 44 పరుగులుచేసింది. నాట్‌సీవర్ 36 పరుగులుచేయగా అమేలియా కేర్ 19 పరుగులుచేసింది. ఇన్నింగ్స్ ఆరంభంలోనే ఓపెనర్ హేలీ మాథ్యూస్‌ను గార్డనర్ పెవిలియన్‌కు పంపింది హేలీ. డంక్లీకి క్యాచౌట్ అయింది తర్వాతక్రీజులోకి వచ్చిన నాట్‌సీవర్‌తోజోడీకట్టిన మరో ఓపెనర్ యాస్తిక ఇన్నింగ్స్‌ముందుకు నడిపింది. ఇద్దరు నిలకడగా ఆడటంతో 10 ఓవర్లకు స్కోరు 64/1గా నమోదయింది. 11వ ఓవర్‌లో వరుసగా ఫోర్, సిక్స్‌బాది జోరుమీదున్న నాట్‌సీవర్‌ని కిమ్‌గార్త్ ఎల్బీడబ్ల్యుగా వెనక్కిపంపించింది. తర్వాత యస్తికా భాటియా స్నేహ్‌రాణా బౌలింగ్‌లో రనౌట్ అయింది. తనూజవేసిన17వ ఓవర్‌లో చివరి బంతికి అమేలియా కిమ్‌గార్త్‌కి క్యాచ్‌ఇచ్చి ఔట్ అయింది ఇస్సీవాంగ్, కాజీ రెండుపరుగులేచేసి ఇలా వచ్చి అలావెళ్లారు. గార్డనర్‌వేసిన చివరి ఓవర్‌లో నాలుగోబంతికి హర్మన్ ప్రీత్ హర్లీన్ డియోల్‌కి క్యాచ్‌ఇచ్చి పెవిలియన్‌చేరగా తర్వాత బంతికే అమన్‌జ్యోత్ డంక్లీకి చిక్కి ఔట్ అయింది. కాగా ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్‌గా హర్మన్‌ప్రీత్‌కౌర్ ఎంపికయింది.

## కులాల ఉచ్చులో యువత పడకండి

### మచిలీపట్టణంలో జరిగిన జనసేన ఆవిర్భావ సభలో పవన్



**విజయవాడ.మార్చి14,ప్రభాతవార్తప్రతినిధి:** ఓటమి, ఒర్మితో తమ పార్టీ గత దశాబ్దకాలం నుంచి భయం, జంకు లేకుండా ముందుకు సాగుతుందని జనసేన పార్టీ వ్యవస్థ అధ్యక్షులు పవన్ కల్యాణ్ అన్నారు. కచ్చితంగా ఒక రోజు తాము అధికారంలోకి వస్తామన్నారు. కులాల ప్రస్తావన తనకు ఇష్టంలేదన్నారు. కులవృత్తులపై ఆధారపడ్డ వ్యవస్థలు, ఆశ్రిత కులాలకు అండగా ఉండాలన్నారు. తాను కాపు కులంలో పుట్టానన్నారు. పుట్టిన కులానికి తాను బందీని అన్నారు., అణగారిని కులాలకు, ఎస్సీ, రెల్లి, బీసీలకు అం డగా ఉండాలన్నారు. పాలనా కులాలు రెడ్డి, కమ్మవారుతో గొడవలు వద్దన్నారు. తాను అందరు బాగుండాలని భావించే తాను విశ్వనరుడినన్నారు. మాల, మాదిగ, ఆరవైగా పైగా ఎస్సీ కులాలకు న్యాయం చేయాలన్నారు, ఉత్పత్తి కులాల వారినందరిని నాయకులు తయారు చేస్తామన్నారు. కొంగకు పాయసం పెట్టినట్లుగా వైఎస్‌పి ప్రభుత్వం బీసీ కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసారన్నారు, మత్స్యకారులకు ఇబ్బందికి ప్రభుత్వం చట్టాలు చేసిందన్నాఉ, జగన్‌రెడ్డి ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పి తీరుతామని . ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై జనసేన గట్టి ఉద్యమం చేస్తుందన్నారు. వివిధ సంక్షేమ పథకాల పేరుతో ప్రభుత వ్ం ప్రజలను మోసగించిందన్నారు. రైతులకు తమ పార్టీ అండగా నిలబడుతుందన్నారు. ప్రభుత్వ విధానాల కారణంగా కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. పేద రైతులకు, కౌలు రైతులు తమ పార్టీ అండగా ఉందన్నారు. కులాల పేరుతో రాజకీయాలు చేసి జగన్ ప్రభుత్వం ఏమీ సాధించలేదన్నారు. జనసేన పార్టీ పదవ వార్షిక ,ఆవిర్భావ సభలో పాల్గొనేందుకు ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ మచిలీపట్టణానికి చేరుకున్నారు. సభకు చేరుకోవడంతోనే వేదికపై ఏర్పాటు చేసిన పొట్టిశ్రీరాములు, పింగళివెంకయ్య, జెండా వీరుడు తోట నర్సయ్య, నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 47 కుటుంబాలకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ సభకు పవన్ కల్యాణ్ విజయవాడ ఆటోనగర్‌నుంచి వారాహి వాహనంపై ఎక్కి మచిలీపట్టణం బయలు దేరారు. ఈ సందర్భంలో ఆయనకు జనసేన కార్యకర్తలు భారీ గజమాల వేసారు.

## టీచర్ల బదలీలపై ఏప్రిల్ 11 వరకు స్టే పొడిగించిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 14:** తెలంగాణలో ఉపాధ్యాయుల బదిలీలపై విధించిన స్టేను హైకోర్టు ఏప్రిల్ 11 వరకు పొడిగించింది. బదిలీల నిబంధనలు సవాల్ చేస్తూ నాన్ స్పౌజ్ కేటగిరీ టీచర్లు వేసిన పిటిషన్ మంగళవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం వద్ద మరోసారి విచారణకు వచ్చింది. పిటీషన్‌పై ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయలేదు. మరోవైపు తమ వాదన కూడా వినాలని కోరుతూ స్పౌజ్ కేటగిరీ టీచర్లు ఇంప్లీడ్ పిటీషన్ వేశారు. అన్నింటిని కలిపి ఏప్రిల్ 11న విచారణ జరుపుతామన్న ధర్మాసనం... అప్పటి వరకు స్టే కొనసాగుతుందని పేర్కొంది. భార్యాభర్తలు, గుర్తింపు పొందిన యూనియన్ నేతలకు బదిలీల్లో అదనపు పాయింట్లు కేటాయించడాన్ని సవాల్ చేస్తూ నాన్ స్పౌజ్ కేటగిరీ టీచర్లు వేసిన పిటీషన్‌పై గతంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అదే విధంగా ప్రభుత్వం కౌంటరు దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఉపాధ్యాయ బదిలీలు చట్టవిరుద్ధంగా ఉన్నాయంటూ నాన్ స్పౌస్ ఉపాధ్యాయులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 14న ఇదే అంశంపై విచారణ జరిపిన న్యాయస్థానం బదిలీలను చేపట్టకుండా స్టే విధించింది. అప్పుడు మార్చి 14 వరకు ఎటువంటి బదిలీలు చేపట్టకుండా ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు పదోన్నతులు, బదిలీలపై విద్యాశాఖ జనవరి నెలలో జీవోను జారీ చేసింది. దీనికి తగిన విధంగా జనవరి 27 నుంచి ఈనెల 19 వరకు ప్రక్రియ చేపట్టేలా షెడ్యూల్‌ను రూపొందించారు. రాష్ట్ర వ్యాప్తంగా 73,803 మంది టీచర్లు దీనికి దరఖాస్తు చేసుకున్నారు. కాగా, ఈ బదిలీలు చట్ట విరుద్ధంగా ఉన్నాయని పేర్కొంటూ నాన్ స్పౌజ్ టీచర్ల యూనియన్ న్యాయ స్థానాన్ని ఆశ్రయించింది. ప్రభుత్వం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం హడావిడిగా... చట్టాన్ని పట్టించుకోకుండా ఈ ప్రక్రియ చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న దంపతులు ఒకేచోట ఉండేందుకు వీలుగా వారికి అదనపు పాయింట్లు కేటాయించడం రాజ్యాంగ విరుద్ధమని పిటీషనర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇదే సౌకర్యం ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్న దంపతులకు ఇవ్వాలి కదా అని ప్రశ్నించారు. మరోవైపు గవర్నర్‌కు కనీసం సమాచారం లేకుండానే ఈ జీవో ఇవ్వడం విద్యా చట్టానికి విరుద్ధమని వాదించారు. వాదనలు విన్న న్యాయస్థానం... విచారణను మార్చి 14కు వాయిదా వేసింది. మంగళవారం నాడు మరోసారి విచారణ జరిపిన హైకోర్టు ఏప్రిల్ 11 వరకు స్టే పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విద్యార్థి సంఘాలు

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ)లో పేపర్ లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత విద్యారిన్థ ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లక్షల రూపాయలు వెచ్చించి కోచింగ్ తీసుకుంటున్న నిరుద్యోగులు పేపర్ లీకేజీతో తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. టీఎస్‌పీఎస్‌సీ అధ్వర్యంలో నిర్వహించే ఉద్యోగ నియామక పరీక్షల్లో ఏఈ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ జరగడం అంటే కమిషన్ అధికారుల పరీక్షల నిర్వహణలో ఎంతటి అలసత్వం ప్రదర్శిస్తున్నారో తెలుస్తోందని అఃల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీతో లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం అడినట్టేనన్నారు.

టీఎస్‌పీఎస్‌సీలో జరిగిన అక్రమాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని తెలంగాణ జన సమితి(టీజేఎస్) రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రశ్నాపత్రం లీకైందంటే ఉద్యోగాలు అమ్ముకోవడమేనన్నారు.

## మారుతి సుజికి ఎక్స్పీరియన్స్ డ్రైవ్

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** మారుతి సుజుకి ఆధ్వర్యంలో క్యా గ్రాండ్ విటారా ఎక్స్పీరియన్స్ డ్రైవ్‌ను నిర్వహించారు. హైదరాబాద్‌లో ఈ నెల 11, 12 తేదీల్లో ఈ డ్రైవ్‌ను నిర్వహించినట్లు మంగళవారం ఒక ప్రకటనలో మారుతి సుజుకి తెలిపింది. ఈ డ్రైవ్‌లో 300 మందికి పైగా ఖాతాదారులు గ్రాండ్ విటారా యొక్క సామర్థ్యాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఖాతాదారులు అద్భుతమైన అనుభూతిని పొందారు. గ్రాండ్ విటారా యొక్క ఎస్ యూవీ డీఎన్ఎను సుజుకి లెజెండ్రీ ఆల్గ్రిప్ సెలక్ట్ టెక్నాలజీ ముందుకు తెచ్చింది. ఇది సాహసోపేతమైన ఎస్‌యూవీ కొనుగోలుదారులను హద్దు దాటి అనుమతినిస్తోందన్నారు. సుజుకి ఆల్గ్రిప్ ఎంపికలో ఆటో, స్పోర్ట్స్, స్నో, లాక్‌తో కూడిన నాలుగు డ్రైవింగ్ మోడ్‌లను ఎన్నుకోవడానికి అనుమతించడం ద్వారా ఫన్ టు డ్రైవ్ స్వాభావిక విలువలను అందిస్తుందని వివరించారు. గ్రాండ్ విటారా ఆల్గ్రిప్ ఎంపిక మిడ్ సైజ్ ఎస్‌యూ విభాగంలో రీడిజైన్ చేయబడి ఎస్‌యూవీ ఔత్సాహికులకు కొత్త మార్గాలను ప్రారంభించిందని చెప్పారు. కాగా మారుతి సుజుకి గ్రాండ్ విటారా ఆల్గ్రిప్ వేరియంట్ ధర 89 లక్షల రూపాయలుగా ఉందని వెల్లడించింది. సుజుకి ప్రోగ్రెసివ్ స్మార్ట్ హైబ్రిడ్ టెక్నాలజీతో విటారా ఆల్గ్రిప్ ఎంపిక ప్రమాణంగా వస్తుందని, దీని ఇంధన సామర్థ్యం 19.38 కిలోమీటర్లుగా మారుతి సుజుకి పేర్కొంది.

## ఎల్ఐసి జెడ్ఎంగా శ్యామ్‌సుందర్



**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** ఎల్ఐసీ జోనల్ మేనేజర్‌గా ఎల్‌కె శామ్‌సుందర్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్సూరెన్స్‌లో ఆరోగ్య డిప్లొమో చేశారు. సీనియర్ డివిజన్ మేనేజర్ ఇన్‌చార్జిగా పనిచేశారు. హైదరాబాద్‌లోని జోనల్ ట్రైనింగ్ సెంటర్‌లో డైరక్టరు, ముంబాయిలో ఎగ్జిక్యూటివ్ డైరక్టర్‌గా విధులు నిర్వహించారు. 2010 నుండి 2013 వరకూ బహ్రెయిన్‌కు చెందిన ఎల్ఐసీ జనరల్ మేనేజర్‌గా పనిచేశారు. దక్షిణ మధ్య జోన్ మార్కెటింగ్ కార్యకలాపాలకు సంబంధించి రీజనల్ మేనేజర్‌గా విధులు నిర్వర్తించారు. వివిధ మార్కెటింగ్, పరిపాలనాలో 35 సంవత్సరాల అనుభవం ఉంది. అంతేకాకుండా అంతర్జాతీయ బీమా మార్కెట్‌లో కూడా అపారమైన అనుభవం ఉంది. నేషనల్ ఇన్సూరెన్స్ ఫ్యాకల్టీ మెంబర్‌గా, సౌత్ సెంట్రల్, వెస్ట్రన్ జోన్‌లలో రీజినల్ మేనేజర్‌గా పనిచేశారు.

## రాజ్‌భవన్ ముట్టడికి విద్యార్థి సంఘాల యత్నం, అరెస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 14:** వివిధ విద్యార్థి సంఘాల ముట్టడితో రాజ్‌భవన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. యూనివర్సిటీ కామన్ రిక్రూట్మెంట్ బోర్డు బిల్లుకు గవర్నర్ తమిళిసై వెంటనే ఆమోదం తెలపాలంటూ మంగళవారం ఉదయం వివిధ విద్యార్థి సంఘాలు రాజ్‌భన్‌ను ముట్టడించేందుకు యత్నించారు. బిఆర్ఎస్‌వీ, ఇతర విద్యార్థి సంఘాల నేతలు రాజ్‌భవన్ ముందు బైఠాయించి నిరసనకు దిగారు.

గవర్నర్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు విద్యార్థి సంఘాల నేతలను అడ్డుకున్నారు. వారిని అరెస్ట్ చేసిన వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మీడియాతో మాట్లాడుతూ యూనివర్సిటీ కామన్ రిక్రూట్మెంట్ బోర్డు బిల్లును గవర్నర్ పెండింగ్‌లో పెట్టడం వల్ల సుమారు 3వేల ప్రొఫెసర్ పోస్టులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. బిజెపి నేతలు బండి సంజయ్, కిషన్‌రెడ్డి చెప్పినట్లు గవర్నర్ తమిళిసై వింటున్నారని మండిపడ్డారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులకు గవర్నర్ వెంటనే ఆమోదం తెలపాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు.

# 'ఆస్కార్'పై బన్నీ రియాక్షన్..



ఆస్కార్ అవార్డుల్లో ఆర్ఆర్ఆర్ లోని పాటకు అవార్డు రావటం పట్ల సినీ ప్రముఖులు గర్వంగా ఫీలవుతున్నారు. అంతేకాకుండా ఇండియాలోని చాలా మంది సినీప్రేమికులు కూడ ఇది భారతదేశానికి కూడ చాలా గొప్ప గర్వకారణమని సందేశాలు, ప్రశంసలు అందిస్తున్నారు. ఈ విషయంపై ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ స్పందించలేదని సోషల్‌మీడియాలో కొన్ని కామెంట్లు వచ్చాయి.. అయితే బన్నీ గతకొన్ని రోజులుగా పుష్ప మూవీ ద్వితీయభాగం షూటింగుల్లో బిజీగా ఉండటంతో దీనిపై ఆయన స్పందించలేదు.. ఇపుడు మొత్తానికి ఆయన ఆర్ఆర్ఆర్ ఆస్కార్ విజయంపై వివరణ ఇచ్చారు. యూనిట్‌తోపాటు, ప్రతిఒక్కరినీ పొగడ్తలతో ముంచెత్తారు. 'ఇది భారతదేశానికి ఒక బిగ్ మూమెంట్ అంటూ తెలుగు సాంగ్ ఆస్కార్ వేడుకల్లో షేక్ చేయటం గొప్ప విషయం అన్నారు.. అలాగే సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, గీత రచయిత చంద్రబోస్, కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్, సింగర్స్ కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్, హీరోలు ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లకు ప్రత్యేకంగా విషెస్ తెలిపారు.. ఈ మ్యాజిక్ మూమెంట్ పాసిబుల్ కావటానికి ముఖ్యకారకుడు రాజమౌళిఅంటూ ఆయనపై ప్రశంసలు కురిపించారు. హార్ట్ టచింగ్ మూమెంట్ ఫర్ ఇండియా..అంటూ బన్నీ ట్వీట్ చేశారు.



# అత్యంత ప్రతిభావంతమైన హీరోల్లో నెంబర్ 1..

టాలీవుడ్ యంగ్‌టైగర్ ఎన్టీఆర్, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ తాజాగా గ్లోబల్ స్థాయిలో పాపులర్ అయ్యారు.. కిగా టాలీవుడ్‌లో ప్రస్తుతం ఉన్న స్టార్స్‌లో అత్యంత ప్రతిభావంతమైన హీరో ఎవరనే అంశంపై టైమ్స్ ఆఫ్ ఇండియా చేపట్టిన సర్వేలో యంగ్‌టైగర్ నెంబర్ వన్ స్థానంలో ఉన్నారు. మార్చి 1నుంచి 12 తేదీ మధ్య నిర్వహించిన ఈ సర్వేలో ఎక్కువ ఆదరణ ఉన్న సెలబ్రిటీ స్టార్‌గా తారక్ నిలవటం విశేషం.. ఎన్టీఆర్ తర్వాత రామ్‌చరణ్ రెండోస్థానంలో నిలిచారు. ఆ తర్వాత ప్రభాస్, అల్లు అర్జున్, మహేష్, పవన్‌కల్యాణ్ ఉండటం విశేషమే.. కాగా ఈనెలలో ఎక్కువ మందిని సోషల్‌మీడియా ద్వారా ఎట్రాక్ట్ చేసిన టాలీవుడ్ స్టార్ హీరోగా తారక్ నిలిచారు.. ఇదిలా ఉండగా గ్లోబల్ వైడ్‌గా రామ్‌చరణ్ ప్రస్తుతం సోషల్‌మడియాలో ట్రెండ్ అవుతున్నారు. కాగా తారక్, చెర్రీ కలిసి నటించిన ఆర్ఆర్ఆర్ చిత్రంలోని 'నాటు నాటు' పాట ఆస్కార్ అందుకోవటంతో వీరిద్దరికీ మరింత పాపులారిటీ వచ్చింది.. ఇదిలా ఉంటే తారక్ కెరీర్ విషయానికొస్తే ఆయన ఆస్కార్ సెలబ్రేషన్స్ ముగించుకుని ఇండియాకు రాగానే కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కన్నున్న సినిమా షూటింగ్‌ను స్టార్ట్‌చేయనున్నారు.. ఈ మూవీ కూడ పాన్‌ఇండియా స్థాయిలో రూపొందనుంది.. కంప్లీట్‌గా ఫిక్షనల్ బ్యాక్‌డ్రాప్‌లో కథ ఉంటుందని తెలిసింది.. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా తెలుగు 'తెర'కు పరిచయం కాబోతోందనే సంగతి తెలిసిందే..

# ఊర మాస్ 'దసరా' ట్రైలర్



నాని హీరోగా నటిస్తున్న తాజా చిత్రం దసరా.. మార్చి 30న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. నాని కెరీర్‌లోతొలి పాన్‌ఇండియా మూవీ కావటంతో అంచనాలు భారీగా ఉన్నాయి.. నూతన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు హిట్‌గా నిలిచాయి.. థియేట్రికల్ ట్రైలర్‌ను మంగళవారం లక్నోలోని ప్రతిభా థియేటర్‌లో మేకర్స్ విడుదల చేశారు.. నాని పాత్ర ధరణిని పరిచయం చేస్తూ థియేట్రికల్ ట్రైలర్‌లో అన్ని ప్రముఖ పాత్రలు, వారి పాత్ర లక్షణాలను పరిచయం చేశారు. సినిమా నేపథ్యాన్ని ఆసక్తికరంగా పరిచయం చేశారు.. ఈచిత్రం కోసం నాని ప్రత్యేకంగా మేకోవర్ అయ్యారని తెలుస్తోంది.. విజయ్ చాగంటి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. మార్చి 30న ఈచిత్రం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# 'రావణాసుర' నుంచి థర్డ్ సింగిల్

బ్యాక్ టు బ్యాక్ బ్లాక్ బస్టర్లతో దూసుకుపోతున్న మాస్ మహారాజా రవితేజ, సుధీర్‌వర్మ దర్శకత్వం లో యాక్షన్ థ్రిల్లర్ రావణాసురతో రాబోతున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. రవితేజ మల్టీషేడ్ క్యారెక్టర్‌లో ఆశ్చర్యపరిచారు.. హర్షవర్ధనన రామేశ్వర్, భీమ్స్ సిసిరోలియో కలిసి సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంలో రెండు



పాటలకు మంచి ఆదరణ లభించింది.. మూడవ సింగిల్ వెయ్యినొక్క.. జిల్లాల వరరకు ..లిరికల్ వీడియో మార్చి 15న విడుదల కానుంది.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఇది రెట్రో నేపథ్య పాట అని తెలుస్తోంది. రవితేజ , మేఘా ఆకాష్ ఇద్దరూ స్కూటర్‌పై కూర్చొని రెట్రో కాస్ట్యూమ్స్‌లో కలర్‌ఫుల్‌గా కన్పిస్తున్నారు. ఈ పాట ప్రోమో బుధవారం సాయంత్రం 4.05 గంటలకు విడుదల కానుంది.. విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రఫీ అందించారు. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్ బ్యానర్లపై అభిషేక్ నామా, రవితేజన నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 7న సమ్మర్ స్పెషల్‌గా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..

# 'శాకుంతలం' పోస్ట్‌ప్రొడక్షన్ కంప్లీట్

ప్యాషనేట్ ఎపిక్ ఫిల్మ్‌మేకర్ గుణశేఖర్ దర్శకత్వంలో రూపొందుతున్న పౌరాణి ప్రేమకథా చిత్రం 'శాకుంతలం'.. సమంత, దేవ్: మోహన్ జంటగా నటిస్తున్నారు.. ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం ఏప్రిల్ 14న విడుదల కానుంది. కాగా తాజాగా పోస్ట్‌ప్రొడక్షన్ పనులను పూర్తిచేసుకుంది.. గుణశేఖర్, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ దిల్‌రాజుసమర్పణలో గుణ టీమ్ వర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ ఈ పాన్‌ఇండియా చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 3డి టెక్నాలజీతో విజువల్ వండర్‌గా తెలుగు, హిందీ,




తమిళ, మలయాళ భాషల్లో సినిమా అలరించనుంది.. ఈ మూవీ ప్రమోషన్స్‌ను పెద్దఎత్తున ప్లాన్‌చేస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.. నిర్మాత నీలిమ గుణ మాట్లాడుతూ, పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయని ఈచిత్రం తొలి కాపీ సిద్ధమైందన్నారు. అవుట్‌పుట్ చాలా బాగా వచ్చిందన్నారు. ఏప్రిల్ 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నామని తెలిపారు.

# రోషన్ మూవీ టైటిల్ 'ఛాంపియన్'



ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్, స్వప్న సినిమాస్ తమ ప్రొడక్షన్ నెంబర్ 9గా హీరో రోషన్ ప్రధానపాత్రలో ఓచిత్రాన్ని నిర్మిస్తోంది.. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని సి.అశ్వనీదత్ భారీస్థాయిలో రూపొందిస్తున్నారు.. రోషన్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ సినిమాలో అతని లుక్‌ను రివీల్ చేయటంతోపాటు టైటిల్‌ను అనౌన్స్ చేశారు. ఈచిత్రానికి చాంపియన్ అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు. రోషన్ పోస్టర్‌లో పొడవాటి జుట్టు, లైట్ గడ్డంతో చాలా అందంగా కన్పిస్తున్నాడు.. ఈసినిమా కోసం ఆయన మేకోవర్ అయ్యారని పోస్టర్ లో స్పష్టంగా తెలుస్తోంది.. ప్రదీప్ అద్వైతం రోషన్‌ను మునుపెన్నడూ చూడని అవతార్‌లో ప్రజెంట్ చేయటానికి విన్నింగ్ స్క్రిప్టును రాశారు.. మిక్కీజే మేయర్ సంగీతం అందిస్తున్నారు.

# దిమ్మతిరిగే రిప్లై



మిల్కీ బ్యూటీ తమన్నా.. కెరీర్ పరంగా దూసుకుపోతోంది.. తమిళ, హిందీ, మలయాళ, తెలుగు సినిమాల్లో నటిస్తూ వస్తోంది. చిరంజీవి,సరసన భోళాశంకర్‌లో తాజాగా నటిస్తోంది. రజనీకాంత్ నటిస్తున్న జైలర్ చిత్రంలో నటిస్తోంది.. అంతేకాకుండా హిందీలో బోల్ చుడేయాన్ షూటింగ్‌ను ఇప్పటికే పూర్తిచేసింది..కాగా మాలీవుడ్‌లో భాంద్రా అనే చిత్రంలో నటిస్తోంది.ఇదిలా ఉంటే బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో త్వరలో వివాహబంధం కానున్నట్టు పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది. అయితే ఆయా కథనాలపై వీరిద్దరూ ఏమాత్రం స్పందించలేదు.. కాగా ఇపుడా సమయం వచ్చినట్టు ఉంది.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమన్నా మాట్లాడుతూ ఒకింత క్లారిటీ ఇచ్చింది.తనదైన శైలిలో సెటైరికల్‌గా స్పందించి మ్యాటంను ఒక్కసారిగా చల్లారేలా చేసింది 'మేమిద్దం కలిసి ఒక సినిమా చేశాం.. ఆ మాత్రానికే ఇద్దరి మధ్య ఏదో ఉందని పుకార్లు సృష్టించారు. ఇలాంటి అనవసర విషయాలను నేను అస్సలు పట్టించుకోను.. అందుకే ఇంతకాలం మౌనంగా ఉన్నాను.. వాటి గురించి ఏనాడు ఆలోచన కూడ చేయలేదు.. ఇంకా చెప్పాలంటే దీనిపై నాకు క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం కూడ లేదు. హీరోయిన్ల విషయంలో ఇలాంటి ప్రచారాలు సహజంగానే వస్తుంటాయి..' ఇలా ఎందుకు జరుగుతుందో అర్థం కావటం లేదు. మాకు నిజమైన పెళ్లి కావటానికి ఎన్నోసార్లు పెళ్ళిళ్లు చేసేస్తున్నారు.. వైద్యుల నుంచి వ్యాపారవేత్తల వరకూ అందరితోనూ పెళ్లిళ్లు జరిగిపోతుంటాయి.. అవన్నీ చదువుకుంటూ ఒక్కోసారి నాకు కూడ పెళ్లయిపోయిందేమో అన్పిస్తోంది.. మీడియా కథనాలు అంత బలంగా జనాల్లోకి వెళ్లిపోతున్నాయి.. ఒకవేళ నిజంగా పెళ్లి చేసుకుంటే అది పుకారేమోనని జనం కూడ నమ్మరు.. సోషల్ మీడియాలో జరిగే ప్రచారం ఆస్థాయిలో ఉంటుంది..' అంటూ పేర్కొంది.

# లిల్లీ...లాంటి సినిమాలను ఆదరించాలి


గోపురం స్టూడియోస్ పతాకంపై నేహ ముఖ్యపాత్రలో వేదాంత్ వర్మ, ప్రణీతీరెడ్డి బాలనటులుగా నటించిన ఈచిత్రంలో రాజ్‌వీర్ ముఖ్యపాత్ర పోషిస్తుననఆనరు. ఈచిత్రం ద్వారా శివమ్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో కె.బాబురెడ్డి, జి.సతీష్‌కుమార్ నిర్మించిన చిత్రం లిల్లీ... ఈచిత్రం ట్రైలర్‌ను తాజాగా హైదరాబాద్‌లో గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ నిర్మాత దిల్‌రాజు హాజరై ట్రైలర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. నా చిన్నతనంలో శివకృష్ణగారి సినిమాలు ఆడపడుచు, అనాదిగా ఆడది వంటి ఫ్యామిలీ చిత్రాలు విపరీతంగా నచ్చేవని తెలిపారు. నాకు ఎమోషన్ కలిగినపుడల్లా ఆనాదిగా ఆడది సినిమాలో ఉండే ఊరుకో వదినమ్మ అనే పాటను హమ్ చేస్తుంటానని అన్నారు. తను నాకు నా చైల్డ్‌వుడ్‌లో గుర్తుండిపోయారన్నారు.. అలాంటి మీరు ఈ



సినిమా ట్రైలర్ లాంచ్‌కు పిలవగానే రావటం జరిగిందన్నారు. ఇలాంటి చిన్న పిల్లలు సినిమాలు తీయాలని, ఎంకరేజ్ చేస్తున్న శివకృష్ణ అన్నగారికి ధన్యవాదాలు అన్నారు. చిన్న సినిమా అంటే తనకు చాలా ఇష్టమన్నారు. లిటిల్ సోల్జర్స్, అంజలి వంటి సినిమాలు చాలా ఇష్టం అన్నారు. ట్రైలర్‌ను చూశానని, పిల్లలందరూ బాగా చేశారన్నారు. వాళ్లతో సినిమా తీయాలని ఆలోచన వచ్చిన నిర్మాతలు, దర్శకులు శివమ్‌గార్లకు ఆల్‌దిబెస్ట్ అని అన్నారు. త్వరలో ఈచిత్రంప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈసినిమా బిగ్ హిట్ అవ్వాలని అన్నారు. కార్యక్రమంలో నిర్మాతలు కె.బాబురెడ్డి, జి.సతీష్‌కుమార్, ప్రముఖ నటుడు శివకృష్ణ, చిత్ర దర్శకుడు శివమ్, బాల నటులు వేదాంత్ వర్మ, నేహా, ప్రణితారెడ్డి, లిరిసిస్టులు తిరుపతి, అలరాజు, ముఖ్యపాత్రలో నటించిన రాజ్‌వీర్, బాలనటులు చెర్రీ, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# ట్రైలర్ చాలా అద్భుతం: అశ్వనీదత్

ఆర్వీ రెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, శేషు మారంరెడ్డి నిర్మాతలుగా సహనిర్మాత లింగారెడ్డి గునపనేని వ్యవహరిస్తూ నిర్మించిన ఈచిత్రం 'అరి'.. పేపర్ బాయ్ చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరొందిన జయశంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా పాన్‌ఇండియా ప్రొడ్యూసర్‌అభిషేక్ అగర్వాల్ చేతులమీదుగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ట్రైలర్‌ను సీనియర్ నిర్మాత అశ్వనీదత్ చూసి చాలా ఇంప్రెస్ అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడారు. ట్రైలర్‌ను చూడగానే నాకు ఎంతో పులకింత



వచ్చేసిందన్నారు. పర్టిక్యులర్‌గా చెప్పాలంటే శ్రీ కృష్ణుడు ఎక్కడ కన్పించినా, మా వైజయంతీ మూవీస్ లాగా అది ఎపడూ శుభసూచకం అన్నారు. ట్రైలర్ చూడగానే టెక్నీషియన్స్ అంతా వందశాతం బెస్ట్ అవుట్ పుటల్ ఇచ్చారని తెలుస్తోందన్నారు. మంగ్లీ పాట కూడ చాలా బాగుందన్నారు. ఈసమ్మర్‌లో వస్తున్న సినిమా పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నానని అన్నారు. అనసూయ భరద్వాజ్, సాయికుమార్, శ్రీకాంత్ అయ్యంగార్, వైవా హర్ష, శ్రీనివాసరెడ్డి, చమ్మక చంద్ర , శుభలేఖ సుధాకర్ , సురభి ప్రభావతి, తమిళ బిగ్‌బాస్ పావని శెట్టి నటిస్తున్నారు.

# ఆ 9 పుస్తకాలను తీసుకొస్తా..

బాలీవుడ్ బ్యూటీ ఆలియా భట్ .. ఈ భామ పట్టిందల్లా బంగారమే అవుతోందని అన్పిస్తోంది. గంగూబాయి కతియావాడి మూవీతో బాక్సాఫీసు వద్ద సోలోగా సత్తా చాటి మార్కెట్‌ను రెట్టింపుచేసుకున్నారామె. ఆర్ఆర్ఆర్ మూవీలో సీతమ్మగా నటించి తెలుగు ప్రేక్షకులకు బాగా చేరువై పాన్‌ఇండియాలో ఫేమస్ అయ్యింది.. ఇటీవల వివాహం చేసుకుని ఆమె బిడ్డకు తల్లై తల్లిప్రేమను ఆస్వాదిస్తున్న సంగతి తెలిసిందే.. ఒక విధంగా చెప్పాలంటే గత ఏడాది ఆమెకు బాగా కలిసి వచ్చిందనే అనాలి.. వ్యక్తిగత కెరీర్‌లోనే చాలా సంతోషం గా కన్పిస్తోంది.. ఇదిలా ఉంటే ఈమెకు పుస్తకాలు చదవటం ఎంతో ఇష్టమట.. తనలో ఈ రకమైన అభిరుచి మేరకు తన భావాలను ప్రతిబింభించేలా 9 పుస్తకాలను సిద్ధం చేస్తానని చెబుతోంది.. గత ఏడాది కుమార్తె రుహా జన్మించింది.. ప్రసూతి సమయంలో సినిమాలకు దూరంగా ఉన్నారామె.. ప్రతి తల్లి మాదిరిగానే ఆమె కూడ పాప దుస్తులు, ఇతర వస్తువుల కోసం ప్రత్యేక అల్మారాలను ఏర్పాటు చేయటానికి ఇష్టపడుతోంది.. రుహాకి కూడ



కథలపై ఆసక్తి కలిగేలా బ్రాడ్ ఏ మమ్మా అనే కథల పుస్తకాలు ప్రారంభించేలా చేసిందనట.. ఈ విషయాలన్నీ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పేర్కొంది.. రహా చిన్నిపాపే అయినా నేను చదివితేశ్రద్ధగా వింటోందని, పాప సహా అందరి కోసం త్వరలో కథల పుస్తకాలను ప్రారంభించాలనుకుంటున్నానని పేర్కొంది.. నాకు భాష సమస్యఉంది కాబట్టి వాటిని రాస్తానో లేదే తెలియదు. అయితే నా సోదరి షాహిన్ భట్ హెల్ప్‌తో వాటిని పూర్తిచేస్తానని చెప్పింది. ఆనందం, దయ, శక్తి, వంటి భావోద్వేగాలతో కూడిని తొమ్మిది పుస్తకాలను ప్రజల వద్దకు తీసుకొస్తానని పేర్కొంది.

# ఆర్ఆర్ఆర్ టీంకు తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి అభినందన

ఆస్కార్ అవార్డుల్లో ఆర్ఆర్ఆర్ చిత్రంలోని నాటునాటు సాంగ్ గెలుచుకోవటం తెలుగు సినిమా పరిశ్రమే కాకుండా భారతదేశం మొత్తం సినిమా పరిశ్రమకు గర్వకారణమని, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి పేర్కొంది. మండలి తరపున ఆర్ఆర్ఆర్ సినిమా నిర్మాత డివివి దానయ్య, దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి, అద్భుతమైన సంగీతం అందించిన ఎంఎం కీరవాణి, పాటను రాసిన చంద్రబోస్, గాత్రం అందించిన కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్, డాన్స్ చేసిన హీరోలు ఎన్టీఆర్, రామ్‌చరణ్, కొరియోగ్రాఫర్ ప్రేమ్‌రక్షిత్, టీంకు అభినందనలు తెలిపారు.. భవిష్యత్తులో తెలుగు సినిమా పరిశ్రమకు ఇటువంటి ఆస్కార్ అవార్డులు మరిన్ని రావాలని ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈమేరకు అధ్యక్షుడు కెఎల్ దామోదరప్రసాద్, ఉపాధ్యక్షులు కె.అశోక్‌కుమార్, వై. సుప్రియ, గౌరవ కార్యదర్శులు టి.ప్రసన్నకుమార్, వైవిఎస్ చౌదరి, గౌరవ కోశాధికారి టి.రామ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు నట్టికుమార్, సి.భరత్‌చౌదరి ప్రకటన విడుదల చేశారు.

# ఇన్‌టెన్స్ ఎమోషనల్ డ్రామాగా 'గీత సాక్షిగా'

నిజ ఘటనల ఆధారంగా రూపొందిన ఇన్‌టెన్స్ ఎమోషనల్ డ్రామా 'గీత సాక్షిగతా'.. ఆదర్శ్, చిత్రశుక్లా హీరోహీరోయిన్లుగా నటించారు. ఈచిత్రాన్ని మార్చి 22న తెలుగు, తమిళ భాషల్లో విడుదల చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ఫస్ట్‌లుక్, టీజర్, సాంగ్‌కు మంచి స్పందన



వచ్చింది..మంగళవారం ట్రైలర్‌ను విడుదల చేశారు.. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ప్రశ్నించేలా ఉంది..హీరో ఆదర్శ్ లుక్ ,స్టైల్ సూపర్‌గా ఉన్నాయని అంటున్నారు. ఈనెల 22న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఈచిత్రంలో చరిష్మా కీలకపాత్రలో కన్పించనుంది.. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు.

# ఈ లిల్లీ... ఇరవై రోజులైనా వాడదు !

అందంగా వికసించిన పువ్వుల్ని చెట్టు నుంచి కోశాక ఒక్కరోజు మాత్రమే పరిమళాన్ని వెదజల్లుతాయి. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా రెండుమూడు రోజులకు వాడిపోతాయి. అలంకరణలో అందంగా ఒదిగిపోయే ఓరియంటల్ లిల్లీలు మాత్రం అందుకు పూర్తిగా భిన్నం. కోసిన తరువాత దాదాపు ఇరవై రోజుల వరకూ సువాసనను వెదజల్లుతుంటాయి. ఇంటిని పరిమళభరితం చేసే ఈ లిల్లీని మనింట్లో పెంచుకుందామా !

**లిల్లీ..** ఆ పేరు వినగానే తెల్ల మబ్బులంత స్వచ్ఛంగా, ముత్యమల్లే ముద్దుగా ఉండే సుందర సుకుర రూపం గుర్తొస్తుంది. ఆ వెంటనే వాటి నుంచి వెలువడే కమ్మని సువాసనా తలపుకొస్తుంది. అంతేకాదు, గులాబీల మధ్యలో




ఒదిగిపోయి గుబాళించే పెళ్లికూతురి పూలజడా, దేవుడి మెడలో వేసిన మాలా కళ్ల ముందు మెదులుతాయి. పూలగుచ్ఛంలోనూ వీటి స్థానం ఎంట ప్రత్యేకం. పెంచుకుంటే ఇంటి ఆవరణకే కొత్తందాన్ని తీసుకొచ్చే లిల్లీల్లో దళసరి రేఖలతో పూసే తెల్లతెల్లని లిల్లీలే మనకు తెలుసు. ఇవి మొక్కకు ఉన్నంత సేపూ, కోశాక ఒక్క రోజూ మాత్రమే పరిమళాన్ని వెదజల్లుతాయి. కానీ ఓరియంటల్ లిల్లీ అలా కాదు. లిల్లీ జాతిలోనే అత్యంత పరిమళభరితమైన ఈ పూలు.. మొక్క నుంచి కోశాక ఒకటి నుంచి రెండు వారాలకుపైనే తాజాగా ఉంటాయి. నీళ్ల చల్లితే మొక్కకు ఉన్నప్పుడు ఉన్నంత సువాసననూ వెదజల్లుతాయి. కారణం మిగతా వాటితో పోలిస్తే ఈ రకం లిల్లీల జీవ కణాల ఆయుష్షు అధికం కావడమే. ఈ హైబ్రిడ్ రకం లిల్లీ వేడి వాతావరణాన్ని సైతం తట్టుకుంటుంది. మన దగ్గర దొరకే కాడ లిల్లీతో పోలిస్తే పువ్వు కాస్త పెద్దగానే ఉంటుంది. చలికాలంలో విరివిగా పూసే ఈ ఓరియంటల్ లిల్లీలు పలు రంగుల్లో ఉంటాయి. కొన్ని మిక్స్‌డ్ రంగుల్లోనూ లభిస్తాయి. వాటి రేకలను చూస్తే ప్రకృతే రంగులదిద్దనట్టు ఎంతో అందంగా కనిపిస్తాయి. ఓరియంటల్ లొల్లీలను నేలలోనైనా, కుండీలోనైనా పెంచుకోవడం చాలా తేలిక. వెల్లుల్లి మాదిరిగా ఉండే దుంపను (బల్బులు) భూమిలో పాతితే పిలక వస్తుంది. అది పెరిగి పెద్దదై మొగ్గలు వేశాక దాన్నుంచిమళ్లీ ఒకట్రెండు ఫిలకలు వస్తాయి. వాటిని వేరు చేసి మరో చోట నాటితే ఇంకో మొక్క పెరుగుతుంది. తక్కువ నీళ్లతోనే పెరిగే ఈ ఓరియంటల్ లిల్లీలకు చీడల బెడద చాలా తక్కువ. శ్రమ లేకుండా సౌకర్యంగా పెంచుకోవచ్చు. వీటిని ఇంట్లోనే పూయించుకుంటే సహజ రూమ్‌ఫ్రెషనర్‌గా పనికొస్తాయి. పలు రంగుల్లో వికసిస్తూ కంటికి హాయిని స్తాయి. ప్రత్యేక సందర్భాల్లో వేజ్‌లలో అందంగా అలంకరించు కోనూవచ్చు. పండుగల వేళ.. పూజా మండపానికీ, ఇంటికీ కొత్తందాన్ని తీసుకురావచ్చు. ఆత్మీయులకు స్వయంగా వీటితో ఓ బొకే చేసి ఇచ్చారంటే మీ గుర్తుగా రోజుల తరబడి ఈ పువ్వులు వాళ్లింట్లో సుగంధాల్ని ఎదజల్లు తుంటాయి. ఇంత ప్రత్యేకమైన ఓరియంటల్ లిల్లీలను పెంచేద్దామా మరి..?! ❑

# ఆస్కార్‌లో మహిళామణులు

**60 ఏళ్ల వయసు సాధించడానికి అడ్డంకి కాదని నిరూపించి ఉత్తమ నటిగా మెరిసింది. మిషెల్‌యో! ముగ్గురు పిల్లలని చూసుకుంటూ దర్శకత్వం చేపట్టి ఉత్తమ స్క్రీన్‌ప్లే అవార్డుని అందుకుంది. సారాపోలెన్ః పర్యావరణంపై ప్రేమతో అనుబంధాలని నిలబెట్టాలనే లక్ష్యంతో ఏకంగా చరిత్రనే తిరగరాశారు గునీత్‌మోంగా, కార్తికి గోన్సాల్వెస్‌లు..**



### రఘూ మీద ప్రేమతో....


**ఆమె** ఒక ఫొటో జర్నలిస్ట్.. వన్యమృగాలు, పర్యావరణంపై వీడియోలు చిత్రించిన అనుభవం, దాంతో డైరెక్టర్ అవ్వాలన్న దైర్యం ఎలా వచ్చిందంటే. 'రఘు (పిల్ల ఏనుగు)పై కలిగిన ప్రేమే' అంటారు కార్తికి గోన్సాల్వెస్. ఈమెది ఊటీ. విజువల్ కమ్యూనికేషన్‌లో డిగ్రీ, ఫొటోగ్రఫీ అండ్ ఫిల్మ్ మేకింగ్‌లో పిజి చేశారు. నాన్న ఫొటోగ్రాఫర్, అమ్మకేమో మూగజీవులంటే ఇష్టం. బామ్మ పర్యావరణ ప్రేమికురాలు. వీళ్ల నుంచి వంశపారంపర్యంగా తనకీ పర్యావరణం, వన్యమృగాలపై ప్రేమ ఏర్పడింది అంటారామె. వివిధ మేగజీన్లతోపాటు అడ్వర్టైజ్‌మెంట్లు, డాక్యుమెంటరీలు, రియాలిటీ షోలకు పనిచేశారు. అయిదేళ్ల క్రితం ఓసారి ఇంటికెళుతున్నప్పుడు ఓ వ్యక్తి ఏనుగు పిల్లతో వెళుతుండటం గమనించారు కార్తికి. 'వన్యమృగాలు ఊళ్లలోకి వస్తున్నాయని చంపేస్తున్న సంఘటనలు కోకొల్లలు. అలాంటిది ఆ వ్యక్తి, ఏనుగు పిల్ల మధ్య అనుబంధం నన్ను ఆశ్చర్యపరిచింది. పైగా మూణ్ణెళ్ల ఏనుగు పిల్లని నేనెప్పుడూ చూడలేదు. తొండంతో దేన్నీ సరిగా పట్టుకోవడమూ రావడం లేదు. కానీ అతను చెప్పే విషయాన్ని మాత్రం అర్థం చేసుకుంటోంది. ఆసక్తి అనిపించి అతనితో మాట కలిపా. తన పేరు బొమన్, తల్లి చనిపోతే ఆ ఏనుగు పిల్లను చేరదీశానంటే ఆశ్చర్యమనిపించింది' అంటారు కార్తికి. అప్పటికి సినిమా ఆలోచన లేదు. రఘుతో స్నేహం చేస్తూ, వాళ్ల అనుబంధాన్ని దగ్గర నుంచి పరిశీలించాలనుకున్నారు. తొందరపడి ఫొటోలూ తీయలేదట. ముందు వాళ్లతో అనుబంధం ఏర్పరచుకన్నాక ఫొటో తీశారు. తర్వాత చిన్న వీడియో తీశారు. దాన్ని నెట్‌ఫ్లిక్స్ వాళ్లకి చూపించినప్పుడు ఆమెకు గునీత్‌ను కలవమని చెప్పారట. అలా గునీత్ మోంగాతో పరిచయం ఏర్పడింది. ఇదంతా జరగడానికి ఏడాది పట్టింది.

సినీరంగంలో నిలదొక్కుకోవడం ఒక అమ్మాయికెంత కష్టమో నాకు తెలుసు. అలాంటిది ఇంకో అమ్మాయికి అవకాశం ఇవ్వకుండా ఉండగలనా? నేను నిర్మించే సినిమాలు ఏదోక సందేశాన్ని ఇవ్వాలనుకుంటా. ఇది మనుషులు, జంతువుల మధ్య అనుబంధం. వాళ్లద్దరూ కలిసి సాగితే ప్రకృతికెంత మేలో తెలియజేస్తుంది. బొమన్, బెల్లీ పెళ్లితో.. వితంతువుకీ మళ్లీ పెళ్లి చేసుకునే హక్కుందనీ, ఓ వెనుకబడిన తెగ సంస్కృతినీ చూపించం. అది అందరికీ నచ్చింది. అందుకే దీన్ని ఇద్దరు మహిళల విజయంగా చెబుతా' అంటారు గునీత్ మోంగా. 42 నిమిషాల ఎలిఫెంట్ విస్పరర్స్‌ని తీయడానికి అయిదేళ్లు పట్టింది. స్క్రిప్ట్ ఉండదు. ఏనుగు పిల్లలు, బొమన్, బెల్లీల జీవనశైలే కథా వస్తువు. అందుకే 450 గం. ఫుటేజీ వచ్చింది. కొన్ని అపాయాలూ ఎదురయ్యాయి అయినా.. ఆస్కార్ గుర్తింపుతో ఇవన్నీ మర్చిపోయామంటారు గునీత్ కార్తికి.

### వాళ్లేం మాట్లాడుకున్నారో తెలుసా?

మూడేళ్ల పిల్లల నుంచి.. 70 ఏళ్ల వయసు మళ్లిన ఆడవాళ్ల వరకూ అంతా అక్కడకు చేరారు. ఎప్పుడూ లేనంతగా మనసువిప్పి ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం మొదలుపెట్టారు. సినిమా పేరు కూడా అదే. 'విమెన్ టాకింగ్', ఇంతకీ ఆ ఆడవాళ్లంతా ఏం మాట్లాడుకున్నారు? ఓ వాస్తవ సంఘటన ఆధారంగా తీసిన ఈ సినిమా ఆస్కార్ వేడుకల్లో ఉత్తమ స్క్రీన్‌ప్లే అవార్డుని గెలుచుకుంది.

ఆధునిక సౌకర్యాలకు దూరంగా.. మతాచారాలను పాటిస్తూ బొలీవియాలో నివసించే అనేక వేల కాలనీల్లో మెన్నోనైట్ ఒకటి. కొంతకాలంగా అక్కడి స్త్రీల జీవితాల్లో విచిత్రమైన సంఘటనలు చోటుచేసుకుంటాయి. రాత్రిళ్లు వాళ్లకే తెలియకుండా వాళ్లపై జరిగే అత్యాచారాలని నోరువిప్పి చెప్పడానికి అంతా భయపడతారు. నాలుగేళ్లుగా జరుగుతున్న ఈ అత్యాచారాలు మొదట సైతాన్ పనే అనుకుంటారు. బయటకు చెబ్బితే సమాజం వెలివేస్తుందనే భయం. చివరికి మాట్లాడుకుంటారు. తర్వాతే ఆ అత్యాచారాల గుట్టు గురించి అసలు విషయం తెలుస్తుంది. ఇదే ప్రాంతంలో పుట్టి పెరిగిన మిరియమ్ టోయెస్ ఈ సంఘటనని ప్రపంచానికి తెలియ చేయాలనుకుంది. విమెన్ టాకింగ్ పేరుతో ఈ అమానుషాన్ని అక్షరబద్ధం చేసింది. ట్రిలియమ్ బుక్ అవార్డు కోసం పోటీపడ్డ ఈ పుస్తకానికి తెరరూపం ఇద్దామని మంచి దర్శకుల కోసం వెతికారు నిర్మాతలు. రచన, దర్శకత్వం రెండింట్లోనూ ప్రతిభ ఉన్నవారి కోసం వెతికినప్పుడు సారాపోలెన్ వాళ్ల కంటపడింది. ఆమె ఏడేళ్ల వయసు నుంచే అటు నటనలోనూ, ఇటు రచనలోనూ తనదైన ప్రతిభ చూపించింది. పెళ్లికి ముందువరకూ దర్శకత్వం చేసింది. చాలా విరామం తర్వాత తిరిగి ఈ దర్శకత్వ బాధ్యతలు తీసుకుంది. ముగ్గురు పిల్లలని చూసుకుంటూ దర్శకత్వం చేస్తాననుకోలేదు. నిర్ణయించుకున్నాక వాస్తవానికి దగ్గరగా తీసేందుకు చాలా కష్టపడ్డా. ముఖ్యంగా ఆడపిల్లలతో పనిచేసినప్పుడు వాళ్ల బాల్యాన్ని బంధించాలను కోలేదు. వాళ్లు వద్దు అన్నప్పుడు షూటింగ్ ఆపేసేదాన్ని. షూటింగ్ ఎప్పుడు కావాలన్నా చేయొచ్చు. కానీ అమ్మాయిల భావోద్వేగాలు ప్రధానం. అవి పలికినప్పుడే తీయాలనుకున్నా. ఈ విజయం స్త్రీలందరిది' అంటారామె.




### ఆ మాటకి అవకాశం ఇవ్వొద్దు....

ఆశ, ఆశయం ఉంటే ఆరుపదుల వయసులో కూడా సాధించి చూపించొచ్చు అని నిరూపించింది 60 ఏళ్ల



మిషల్ యో. ఎవ్రీథింగ్, ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్ చిత్రానికి.. ఆసియా నుంచి మొదటిసారి ఉత్తమనటి అవార్డుని అందుకుని చరిత్ర సృష్టించారామె. 'వయసైపోయింది. ఇంకేం సాధిస్తారులే' మీ దగ్గర ఈ మాటలు అనే అవకాశం ఎప్పుడూ, ఎవరికీ ఇవ్వొద్దు. మీరు ఒక విషయాన్ని నమ్మితే సాధించడానికి వెనకాడొద్దు. ఎన్ని ఇబ్బందులొచ్చినా ఆత్మవిశ్వాసంతో నిలబడండి. ఈ క్రమంలో మిమ్మల్ని వెనక్కి నెట్టేందుకు.. విమర్శకులు సిద్ధంగా ఉంటారు. మీ ఆశయం జ్వాలలా మండితే అవన్నీ తోక ముడవాల్సిందే. నన్నే ఉదాహరణగా చేసుకోండి. ఈ విజయం కోసం నాలుగు దశాబ్దాలు ఎదురుచూశా. ఇప్పుడు చరిత్రని తిరగ రాశా. ఈ అవార్డుని అమ్మకు అంకితమిస్తున్నా. అమ్మే లేకపోతే ఈ వేదికపై నేను ఉండేదాన్నా? అనే మిషెల్ మలేషియాలో చైనా కుటుంబంలో పుట్టారు. తన 21 ఏళ్లప్పుడు అందాలపోటీలో పాల్గొని మిస్ వరల్డ్ మలేషియా-1983'గా నిలిచారు. హాంకాంగ్ యాక్షన్ చిత్రాల్లో నటన మొదలుపెట్టి, తన ప్రతిభతో హాలీవుడ్ సినిమాల్లో అవకాశాలను అందుకుంటూ శభాష్ అనిపించుకున్నారు. ❑

# నిద్రే కీలకం !



**శారీరక, మానసిక ఆరోగ్యానికి** నిద్ర ఎంతో అవసరం అని ఇప్పటికే ఎన్నో పరిశోధనలు చెబుతున్నాయి. ఈ విషయమై హార్వర్డ్, కొలంబియా, మయామీ, మసాచుసెట్స్ యూనివర్సిటీలన్నీ కలిసి మరోసారి సమగ్ర అధ్యయనం చేశాయి. అందులో నిద్రలేమి అనేది మరణానికీ దారితీస్తున్నట్లు స్పష్టమైందట. హృద్రోగాలు, మధుమేహం, మానసిక ఆరోగ్యం, మెదడు పనితీరు, రోగనిరోధకశక్తి, శ్వాసక్రియ, జీవక్రియ.. ఇలా సమస్తం నిద్రతోనే ముడిపడి ఉన్నాయని మరోసారి ఉద్ఘాటిస్తున్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక నిద్రలేమి అనేది భవిష్యత్తులో జ్ఞాపకశక్తిమీద తీవ్ర ప్రభావం చూపిస్తుందట. ఎందుకంటే ఆ రోజు జరిగినంతా ఓ సినిమా అనుకుంటే అదంతా నిద్రలోనే రీప్లే అవుతుంది. ఆ విధంగానే జరిగిన సంఘటనలూ విషయాలన్నీ జ్ఞాపకాలుగా నిక్షిప్తమవుతాయి. అయితే ఇటీవల నగరాల్లో చుట్టుపక్కల నుంచి వచ్చే శబ్దాలూ వెలుతూరు వల్లా చాలామంది సరిగ్గా నిద్రపోలేకపోతున్నారు. వీటికితోడు మొబైల్‌ఫోన్లూ టివిలూ కూడా నిద్రావేళల్ని మార్చేస్తున్నాయి. కాబట్టి ఈ విషయాన్ని తేలికగా తీసుకోకుండా ఎవరికివాళ్లు రాత్రివేళల్లో వెలుతురూ శబ్దాలూ లేకుండా చేసుకుని, ప్రశాంతంగా నిద్రపోవడానికి ప్రయత్నిస్తే ఆరోగ్యసమస్యలు సగానికి సగం తగ్గిపోతాయని చెబుతున్నారు సదరు పరిశోధకులు. ❑

### చెలి చిట్కా



**ప్లాస్టిక్ వస్తువులకు అంటిన నూనె మరకలు వదలాలంటే వంటసోడాలో నీళ్ల కలిపి ఆ మిశ్రమంతో రుద్ది కడిగితే సరి.**

# చిరుధాన్యాలతో ఐస్‌క్రీమ్..



చల్ల చల్లగా నోట్లో పెట్టుకుంటే కరిగిపోయే ఐస్‌క్రీమ్ రుచిని ఆస్వాదించకుండా ఉండటం ఎవరికైనా కష్టమే కానీ అందులో చిక్కని పాలూ పంచదారా బరువునీ కొలెస్ట్రాల్‌నీ పెంచుతాయన్న భయంతో చాలామంది చిన్న స్కూప్‌తోనే సరిపెట్టుకోక తప్పని పరిస్థితి. ఇక , జంతు ఉత్పత్తులకి దూరంగా ఉండేవాళ్లూ ఐస్‌క్రీముల్ని కష్టంగానైనా పక్కన పట్టేస్తారు. అయితే వీళ్లంతా హాయిగా చప్పరించేలా వస్తున్నాయిప్పుడు వీగన్ కమ్ మిల్లెట్ ఐస్‌క్రీమ్స్. ఐస్‌క్రీమ్‌ని చూస్తే పెద్దలయినా చిన్నపిల్లలైపోవాల్సిందే. ఒకదాంతో సరిపెట్టుకోలేరు. ఆ రుచి అలాంటిది మరి. ఎంత వీగనిజం తీసుకున్నవాళ్లయినా మాంసాహారాన్ని వదిలిపెట్టగలరేమో కానీ మృదువైన ఐస్‌క్రీమ్‌ని చూస్తే ఆగలేరు. అలాగని జంతు ఉత్పత్తుల్ని తినకూడదని పెట్టుకున్న నియమాన్నీ మీరలేరు. పోతే, డెయిరీ పాలల్లోని ల్యాక్టోజ్ కొందరికి సరిపడదు. కానీ ఎవరైనా ఎంతకని నోరు కట్టుకోగలరు? ఇలాంటివాళ్ల పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే కాబోలు.. గింజల నుంచి పాలూ పెరుగూ తయారుచేసినట్టే ఐస్‌క్రీమ్‌నీ రూపొందించేస్తున్నాయి కొన్ని కంపెనీలు. కొత్తగా రాగులూ కొర్రలూ వరిగెలూ.. వంటి చిరుధాన్యాల నుంచి సైతం పాలను తీసి వాటితోనూ ఐస్‌క్రీమ్స్ చేయడం చెప్పుకోదగ్గ విశేషం.

**ఆరోగ్యానికి మంచివేనా ?** జంతు సంబంధిత ఉత్పత్తుల్లోని చెడు కొలెస్ట్రాల్ గుండె, రక్తప్రసరణ సమస్యలకు దారితీస్తుంది. ఎందుకంటే డెయిరీ ఐస్‌క్రీమ్స్‌లో కొవ్వుశాతం ఎక్కువగా ఉండే చిక్కని పాలనే వాడతారు. దీనికి పంచదార కూడా తోడవడంతో ఆరోగ్య సమస్యలూ పెరుగుతాయి. అదే వీగన్, పాలతో చేసిన వాటిల్లో చక్కెర ఉన్నప్పటికీ శాచ్యురేటెడ్ కొవ్వుల శాతం తక్కువ. పైగా వీటినుంచి పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ ఎ,ఇ,సి.. వంటి పోషకాలూ అందుతాయి. దాంతో వీటివల్ల రక్తంలో చక్కెర శాతం, బిపి పెరగడం.. వంటి సమస్యలు వచ్చే ప్రమాదం తక్కువ వీగన్ ఐస్‌క్రీమ్స్‌తో ఇన్‌ఫ్లమేషన్ సమస్య కూడా ఉండదు. ఇవన్నీ ఎలాగున్నా బరువు పెరుగుతామని భయపడేవాళ్లు ఈ వీగన్ ఐస్‌క్రీమ్స్‌ని ఒకటికి రెండు నిశ్చింతగా తినేయొచ్చు మరి.



# అందానికి బొప్పాయి గింజలు



**బొప్పాయి గింజల్లో పుష్కలంగా ఉండే ఎంజైమ్స్ చర్మ కణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. కెరొటిన్ ఉత్పత్తికి తోడ్పడతాయి. చర్మసౌందర్యాన్ని పెంపొందించే ఔషధగుణాలు వీటిలో మెండుగా ఉంటాయి.**

చెంచా బొప్పాయి గింజలను మిక్సీలో మెత్తగా చేయాలి. ఇందులో చెంచా చొప్పున కొబ్బరినూనె, తేనె, నాలుగైదు చుక్కల విటమిన్ సీ ఆయిల్ కలిపి ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి 10 నిమిషాలు అరనిచ్చి గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఆపై రెండు చుక్కల కొబ్బరినూనెతో ముఖాన్ని మృదువుగా మర్దన చేస్తే చాలు. యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా ఉండే ఈ గింజల లేపనం చర్మానికి మాయిశ్చరైజర్‌గా పనిచేసి, మృదుత్వాన్ని అందిస్తుంది. యాంటీ ఏజింగర్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ముఖంపై గీతలను రానీయవు. కొలాజెన్‌ని పెంచుతాయి. ప్రొటీన్లు, విటమిన్లు సహా ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉండటంతో ముఖాన్ని ఆరోగ్యంగా మెరిసేలా చేస్తాయి. వృద్ధాప్యఛాయలను దరి చేరనివ్వవు. వారానికి రెండు మూడుసార్లు వేసే ఈ లేపనంతో మెరుపులీనే ముఖారవిందాన్ని సొంతం చేసుకోవచ్చు.

**.స్క్రబింగ్‌గా....** ముందుగా రెండు చెంచాల బొప్పాయి గింజలను మిక్సీలో గరుకు మిశ్రమంగా చేసుకోవాలి. ఇందులో రెండు చెంచాల ఓట్స్ పొడి, చెంచా తేనె కలిపి ముఖానికి మృదువుగా రాసి అయిదు నిమిషాలు రుద్ది ఆరనివ్వాలి. ఆపై చల్లని నీటితో కడిగితే ముఖ్యంపై పేరుకొన్న మృతకణాలు, మురికి దూరమై చర్మం మెరుపులీనుతుంది. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే ముఖంపై మచ్చలు, మొటిమలు రాకుండా ఉంటాయి. ❑


# అభిమన్యుడు

ఆధ్యాత్మికం

**సుభద్ర, అర్జునుని** పుత్రుడు అభిమన్యుడు, తండ్రి వలె అసమాన శౌర్యుడు. వీరాధి వీరుడు. తండ్రికి ఏ మాత్రం తీసిపోని ధీరుడు. విల్లు పడితే విజయమే, ఎదురుపడే సాహసికులు ఎవరూ ఉండరు. అంతటి మహావీరుడు అనిపించుకున్న అభిమన్యుడు కౌరవులు పన్ని పద్మవ్యూహంలో చిక్కుకుని కడదాక పోరాడాడు. అతని శౌర్యాన్ని చూసి కౌరవులే కలవర పడ్డారు. అభిమాన్యుని హాతంచేయకపోతే మన ప్రాణాలకే ముప్పు వస్తుందని, వ్యూహం అంతా చెల్లాచెదురు అవుతుందని తలంచి కౌరవులలోని దుష్ట చతుష్టయం పన్నాగం పన్నారు. యశోశౌర్యంతో వస్తున్న అభిమన్యుని అడ్డ కోవాలంటే ఉకుమ్మడిగా దాడి చేయడమే శ్రేయస్కరం అని దుర్యోధనుడు అనగా, 'అధర్మం తోనా! వద్దు' అన్నాడు కర్ణుడు. 'ధర్మం, అధర్మం ఇప్పుడు తర్కం కాదు. చూస్తూ ఊరు కుంటే అతన్ని ఎదుర్కోవడం కష్టం. హాతం చేయడం ఒకటే మార్గం' అన్నాడు శకుని. 'అంతే హాతం చేద్దాం' అన్నాడు దుశాసనుడు. వారు పన్నాగాలు పన్ను తుండగా అయిష్టంగానే ఉన్నాడు కర్ణుడు. ఒక పక్క అడ్డువచ్చిన వారిని హాతం చేస్తూ వీరంగం చేస్తున్నాడు అభిమన్యుడు. ఆ పోరు చూడలేక 'కర్ణా ఇక వాడ్ని హాతం చేయకపోతే మనం పరాజితులమవుతాం. విల్లు ఎక్కు పెట్టి అంతం చేయి ఈ మిత్రుని కోరిక తీర్చు ' అనగానే విల్లు ఎక్కుఎట్టి అభిమాన్యుని ధనస్సు తుత్తనీయం చేశాడు. ఎవరో సారధిని చంపారు. వెను వెంటనే బాణాలు శరపరంగా అభిమాన్యుని శరీరాన్ని తీవ్రంగా గాయం చేశాయి. రక్తం ధారగా కారుతోంది. ఆ బాణాల తాకిడికి తాళలేక నిర్వీర్యు డైనాడు. చేతిలో ఒక్క ఆయుధం కూడా లేదు. ఆయుధం కోసం కర్ణుని యాచిస్తే అపహాస్యం చేశారు. వెంటనే రథ చక్రం తీసుకుని గాయాలు లెక్క చేయక పోరాడుతున్నాడు. ఆ పోరాటం ఆశ్చర్యచకితుల్ని చేస్తోంది కౌరవులను, వెంటనే వెనుక నుంచి ఒక్క కత్తిపోటు పొడిచాడు దుశశాసనుడు. 'అమ్మ' అంటూ నెలకూ లాడు. మరుక్షణం కత్తులు అతని శరీరంలో దిగ బడ్డాయి. కౌరవుల వికటాట్టహాసంతో ఆ ప్రాంతం ప్రతి ధ్వనించింది. చివరి కంటూ పోరాడి అసువులు బాశాడు అభిమన్యుడు. ❑

# బుజ్జాయిలు భయపడకుండా..

**హాయిగా పడుకున్న పాపాయిలు** హఠాత్తుగా ఏ కుక్కర్ శబ్దమో, మిక్సీ సౌండో వినపడితే ఉలిక్కిపడి లేస్తారు. బయటకు వెళ్లినప్పుడు వాహనాలూ, టపాసుల్లాంటి పెద్ద పెద్ద శబ్దాలకు భయపడి కొన్నిసార్లు జ్వరం కూడా తెచ్చుకుంటారు. అందుకే చిట్టి చెవులకు వినిపించే ఆ గట్టి శబ్దాల్ని ఆపడానికి బేబీ ఇయర్ ప్రొటెక్షన్ హెడ్‌ఫోన్స్ ఉన్నాయి. వీటిని పిల్లల చెవులకు పెట్టామంటే.. అందులో ఉడే నాయిస్ క్యాన్సెలింగ్ సౌండ్ ప్రూఫ్ వల్ల బయటి నుంచి ఎలాంటి శబ్దమూ వాళ్లకు వినిపించదు. పసిపాపలు ఎదిగేవరకూ వాళ్లను జాగ్రత్తగా చూసుకోవడానికి ఎన్నెన్నో వస్తువులు కొంటుంటాం కదా. అందులో భాగంగా వచ్చిందే ఇది కూడా. రకరకాల సైజుల్లో మార్కెట్లో ఉన్న ఈ కిడ్స్ హెడ్‌ఫోన్స్ పిల్లలకు ఎంతో ఉపయోగపడతాయి. బయటి శబ్దాల్ని దరిచేరనివ్వకపోవడంతో పాటు చల్లగాలినీ చెవుల్లోకి వెళ్లనీయవు. ❑






## ఆసియా క్రీడలతోనే
# మేరీకోమ్ రిటైర్మెంట్!

**న్యూఢిల్లీ:** ఆరుసార్లు ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌అయిన మేరీకోమ్ ఈ ఏడాదిజరిగే ఆసియా క్రీడల తర్వాత రిటైర్మెంట్‌ప్రకటిస్తుందన్న వార్తలు గుప్పుమన్నాయి. గత ఏడాది కామన్‌వెల్త్ క్రీడల సెలక్షన్ ట్రయల్స్ సందర్భంగా ఆమె ఎడమ మోకాలికి గాయమై శస్త్రచికిత్స చేయించుకుంది. అప్పటినుంచి మేరీకోమ్ బరిలోకి దిగలేదు. అయితే తాజాగా సెప్టెంబరు 23న మొదలుకానున్న ఆసియా క్రీడల్లో పాల్గొనాలని మేరీకోమ్‌భావిస్తోంది. నిబంధనలప్రకారం 40 ఏళ్లపైబడిన బాక్సర్లు పోటీలో పాల్గొనేందుకు వీలులేదు. ఇప్పటికే మేరీకోమ్ వయసు 40 ఏళ్లు. ఈ ఏడాది నవంబరులో మేరీకోమ్‌కు 41 ఏళ్లు నిండనున్నాయి. అందుకే బహుశా ఆమెకు ఆసియా క్రీడల్లోచివరిసారి బరిలోకి దిగేఛాన్స్ ఉంది. ప్రపంచ మహిళల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే భారత జట్టు జెర్సీ ఆవిష్కరణలో కూడా మేరీకోమ్ పాల్గొన్నది. కామన్‌వ్లెత్‌క్రీడల ట్రయల్స్ సందర్భంగా దురదృష్టంకొద్దీ గాయం అయింది. శస్త్రచికిత్స చేయించుకున్నానని, తిరిగి రింగ్‌లో అడుగుపెట్టే ఆలోచన ఉందని, నాకు ఏడాదిమాత్రమే మిగిలి ఉందని, వచ్చే ఏడాది రిటైర్‌కావాల్సిందే. వీడ్కోలుకు ముందు టోర్నీలో ఆడాలని ఉందని చెప్పింది. మరో ఐదేళ్లపాటు బాక్సింగ్‌రింగ్‌లోకొనసాగాలని ఉన్నా నిబంధనలప్రకారం 40 ఏళ్లపైబడితే ఆటకు దూరం అవక తప్పదని, ఇపుడు ప్రధాన లక్ష్యం ఆసియా క్రీడలేనని అప్పటివరకూ పూర్తిగా కోలుకుంటానన్న నమ్మకం ఉందని అన్నారు. ఆసియా క్రీడలకు అర్హత రాకపోతే చివరిగా ఏదైనా అంతర్జాతీయ టోర్నీలో పోటీపడాలని ఉందనిమేరీకోమ్ స్పష్టంచేసింది.

## ఐదు మ్యాచ్‌లు ఓడినా ఆర్సీబీకి
# ప్లేఆఫ్స్ ఛాన్స్!



**ముంబయి:** మహిళాప్రీమియర్‌లీగ్‌ప్రారంభానికి ముందు బలమైన జట్లలో ఒకటిగా ఆర్సీబీని భావించారు. ఐపిఎల్ తరహాలోనూ ఇక్కడ కూడా తగ్గేదేలే అన్నట్లు ఆర్సీబీ యాజమాన్యం వ్యవహరించింది. కళ్లుచెదిరేలా 3.4 కోట్లుతో కొనుగోలుచేసిన స్మృతి మంధానను కొనుగోలుచేసిన ఆర్సీబీ ఆమెకే కెప్టెన్సీ బాధ్యతలు ఇచ్చింది. కానీ ప్రీమియర్‌లీగ్‌లో ఆర్సీబీని వరుస ఓటములు వెంటాడుతున్నాయి. ఇప్పటి వరకూ ఐదు మ్యాచ్‌లు ఆడిన ఆర్సీబీ ఒక్కమ్యాచ్‌లో కూడా గెలవలేకపోయింది.

లీగ్‌దశలో ఆడాల్సిందే మొత్తం 8 మ్యాచ్‌లు కాగా వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో ఓడిపోవడంతో ఆర్సీబీ ప్లే ఆఫ్స్‌చేరే అవకాశాలు లేవు. కానీ టెక్నికల్‌గా చూస్తే ఆఫ్రాంచైజీకి దారులు మాత్రం ఇంకా పూర్తిగా మూసుకుపోలేదు. ఆర్సీబి ప్లేఆఫ్ దశకు చేరాలంటే తాను ఆడే చివరిమూడు మ్యాచ్‌ల్లో విజయం సాధించాలి. అంటే యూపివారియర్స్ గుజరాత్ జెయింట్స్, ముంబై ఇండియన్స్‌ను ఓడించాలి. తర్వాత మిగిలిన జట్ల ఆటతీరును బట్టి ఆర్సీబీ ప్లే ఆఫ్‌ఛాన్సెస్ ఆధారపడి ఉంటాయి. యూపి వారియర్స్ చివరి నాలుగు మ్యాచ్‌ల్లో ఓటంతోపాటు గుజరాత్ జెయింట్స్, యూపివారియర్స్‌పై మినహా మిగతా మ్యాచ్‌ల్లో గెలవకూడదనిఆర్సీబీ నిర్ణయించుకుంటే అప్పుడే ఆర్సీబీకి ప్లే ఆఫ్స్ అవకాశాలుంటాయని నిపుణులు ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. ఆర్సీబీ నెట్ రన్‌రేట్ తక్కువగా ఉంది. ఇతర జట్లతోసమంగా పాయింట్లు సాధించినా స్మృతి సేనకు రన్‌రేట్ ఇబ్బందికరం కావచ్చు. ప్రస్తుతం ఆడి నాలుగు మ్యాచ్‌ల్లో గెలిచిన ముంబై ఇండియన్స్ పాయింట్లపట్టికలో అగ్రస్థానంలో ఉంది. ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు గెలిచిన ఢిల్లీ రెండోస్థానంలో ఉంది. ఈ రెండుజట్ల ఖాతాలోను ఎనిమిది పాయింట్లు ఉన్నాయి. కాబట్టి మూడో జట్టుగా ప్లే ఆఫ్‌చేరే అవకాశం మాత్రమే ఆర్సీబీకి ఉంది. ఈనెల 24నుంచి ప్లే ఆఫ్ షెడ్యూలు ప్రారంబం అవుతుంది. ఐపిఎల్‌లో నాలుగు జట్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తాయి. కానీ డబ్ల్యుపిఎల్‌లో ఐదు జట్లే బరిలోకి వస్తున్నాయి. ఈ ఏడాదిమూడు ఫ్రాంచైజీలే లీగ్‌దశ దాటి ప్లేఆఫ్‌కు అర్హత సాధిస్తాయి. పాయింట్లపట్టికలో నాలుగు, ఐదు ర్యాంకుల్లో నిలిచిన జట్లు ఎలిమినేట్ అవుతాయి. రెండుమూడుస్థానాల జట్లు మధ్య ముందుగా ఎలిమినేటర్‌మ్యాచ్‌జరుగుతుంది. ఈమ్యాచ్లఓ గెలిచిన జట్టు ఒలిస్థానంలో నిలిచిన జట్టుతోఫైనల్ ఆడుతుంది.

## బాబర్ కెప్టెన్సీకివచ్చిన ముప్పేమీలేదు: పిసిబి చీఫ్

**కరాచి:** పాకిస్థాన్ క్రికెట్‌జట్టు కెప్టెన్‌గా బాబర్ ఆజమ్‌కు వచ్చిన ముప్పేమీ లేదని ఆదేశ క్రికెట్‌బోర్డు ఛైర్మన్ నజామ్‌సేథి వెల్లడించారు. ఆఫ్ఘనిస్తాన్‌తో టి20సిరీస్‌కోసం ఆల్‌రౌండర్ సాఆబ్‌ఖాన్ సారథ్యంలో పాకిస్థాన్ జట్టును ప్రకటించిన పాక్ పిసిబి బాబర్ ఆజమ్ మహ్మద్‌టిజ్వాన్‌సహా సీనియర్లకు విశ్రాంతి కల్పించింది. ఈసిరీస్‌కోపం పూర్తి ఫిట్‌గా ఉన్న బాబర్‌ను కాదని వేలిగాయంతో ఉన్న షాదాబ్‌ఖాన్‌ను కెప్టెన్‌చేయడంపై ఫ్యాన్స్ సందేహాలు వెల్లువెత్తాయి. నజీమ్‌సేథీ పిసిబి ఛైర్మన్‌గా వచ్చాక బాబర్‌ను కెప్టెన్సీనుంచి తప్పిస్తారన్న ప్రనచారంజరిగింది. ఆఫ్ఘన్ టూర్‌కు బాబర్‌కు విశ్రాంతికల్పించడం కూడా ఇదే అనుమానాలను పెంచింది. వీటిపై సేథి స్పందిస్తూ బాబర్ కెప్టెన్సీకి వచ్చిన ముప్పేమీ లేదని భరోసా ఇచ్చాడు. ఒకవేళ బాబర్ కెప్టెన్సీని వదులుకోవాలని అనుకుంటే మాత్రం అదిపూర్తిగా ఆతడి నిర్ణయమేనంటూ మెలికపెట్టాడు. ఆతడి కెప్టెన్సీకి వచ్చిన ముప్పేమీ లేదు. నచ్చినంతకాలంపాటు జాతీయ జట్టుకు కెప్టెన్‌గా కొనసాగవచ్చు. ఏదో ఒక ఫార్మాట్‌లో లేదా అన్ని ఫార్మాట్లలో కెప్టెన్సీనుంచి తప్పుకోవాలనినిర్ణయించుకునేంతవరకూ ఆతడే కెప్టెన్. అదిపూర్తిగా ఆతడి నిర్ణయమేనని సేథీ అన్నాడు. అన్ని ఫార్మాట్లలో నువ్వే కెప్టెన్‌గా ఉంటానంటే కుదరదు ఏదో ఒక ఫార్మాట్‌నుంచి కెప్టెన్‌గా వైదొలగాలి. అది ఆతడు నిర్ణయించుకోవాలని సేథీ పరోక్షంగా హింట్ ఇచ్చాడు.

## బోర్డర్‌గవాస్కర్‌ట్రోఫీలో అక్షర్ బ్యాటింగ్ కీలకం!



**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఆస్ట్రేలియాపై భారత్‌మరోసారి పట్టుచెలాయించింది. నాలుగోసారి 2:1 తేడాతో సిరీస్‌ను గెలిచిన భారత్ డబ్ల్యుటిసి ఫైనల్‌కు అర్హత సాధించింది. రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా సంయుక్తగా ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా ఎంపికయ్యారు. కాగా ట్రోఫీని గెలవడంతో అక్షర్‌పటేల్ బ్యాట్‌తోకీలక పాత్రపోషించాడని దినేశ్ కార్తీక్ అన్నాడు. బంతితో ప్రభావం చూపించలేకపోయినా బ్యాట్‌తో అద్భుతంగా రాణించాడని కార్తీక్ అన్నాడు. అక్షర్ లేకపోయి ఉంటే 2:1 ఆధిక్యంలో ఉండేవాళ్లం కాదని డికె అన్నాడు. ఆతడి బౌలింగ్ సజావుగానే ఉందని, కానీ బ్యాటింగ్ అద్భుతంగా ఉందని అన్నాడు. ఆతడి బ్యాటింగ్‌ప్రదర్శన బౌలింగ్‌నుకనిపించనీయకుండాచేసిందని దినేశ్‌కార్తీక్ అన్నాడు.

అక్షర్ ఐదు ఇన్నింగ్స్‌లో 88 సగటుతో 264 పరుగులుచేసాడు. ఈ సిరీస్‌లో మూడు సార్లు 50కిపైగా పరుగులుచేసిన ఏకైక బ్యాటర్ అక్షర్‌మాత్రమే. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భారత అత్యుత్తమ బ్యాటర్ అక్షర్ అనడంలో సందేహంలేదు. స్పిన్‌కు అనుకూలించే ఛాలెంజింగ్ వికెట్లమీద ఎంతో ఆకట్టుకున్నాడు. ఇండోర్‌టెస్టులో ఆతడు రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌చేయలేదు. టర్నింగ్‌ట్రాక్‌లమీద ఆత్మవిశ్వాసంతో ఆతడు బంతిని డిఫెన్స్‌చేయడాన్ని చూస్తే ఈసిరీస్‌లో ఆతడే భారత అత్యుత్తమ బ్యాటర్ అని ఎలాంటి అనుమానంలేకుండా చెప్పగలమని దినేశ్‌కార్తీక్ చెప్పాడు.

## భారత్‌తో వన్డేలకు ఆసీస్‌జట్టుకెప్టెన్‌గా స్టీవ్‌స్మిత్
### ఐదు వన్డేల్లో నలుగురు కెప్టెన్ల మార్పు



**సిడ్నీ:** బాల్ ట్యాంపరింగ్ వివాదానికి ముందు ఆసీస్‌కెప్టెన్‌గా వ్యవహరించిన స్టీవ్‌స్మిత్ మరోసారి ఆసీస్‌సారథిగా రానున్నాడు. టెస్టు, వన్డేల సిరీస్‌కోసం ప్యాట్‌కమిన్స్ నాయకత్వంలోనే ఆసీస్‌భారత గడ్డపై అడుగుపెట్టింద. ఇ తన తల్లి అనారోగ్యం, మరణం కారణంగా టెస్టుసిరీస్ మధ్యలోనే స్వదేశానికి వెళ్లిపోయిన ఆసీస్‌కెప్టెన్ ప్యాట్‌కమిన్స్, వన్డే సిరీస్‌కోసం భారత్‌కు రావడం లేదని చెప్పాడు. దీనితోచివరి రెండు టెస్టుల్లో ఆసీస్‌ను నడిపిన స్టీవ్‌స్మిత్‌చేతికే వన్డేజట్టు పగ్గాలు అందాయి. దక్షిణాఫ్రికా గడ్డపై బాల్ ట్యాంపరింగ్ వివాదం, తర్వాత కెప్టెన్సీపై నిషేధంతో మరోసారి నాయకత్వ బాధ్యతలు చేపట్టడం స్టీవ్‌స్మిత్‌కు ఇష్టంలేదు. తన కెప్టెన్సీ గడచిన కాలమని మీడియాకు సైతం చెప్పాడు. కానీ స్మిత్‌కు మాత్రం కెప్టెన్సీ చేయక తప్పడం లేదు. ఆసీస్ స్మిత్‌సారథ్యంలో భారత్ తొలివన్డే ఆడితే ఆజట్టుకు ఐదు వన్డేల్లోనే నలుగురు కెప్టెన్లు మారినట్లవుతుంది. సెప్టెంబరులో కివీస్‌తో జరిగిన సిరీస్‌లో పరిమిత ఓవర్ల కెప్టెన్ ఆరోన్‌ఫించ్ రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్యాట్‌కమిన్స్‌ను రీప్లేస్‌చేసారు. నవంబరులో ఇంగ్లండ్‌తో రెండో వన్డేకు కమిన్స్‌కు రెస్ట్ ఇవ్వడంతో జోష్ హేజిల్‌వుడ్ జట్టుకెప్టెన్‌గా వచ్చాడు. గాయంకారణంగా భారత పర్యటనకు హేజిల్‌వుడ్ దూరం అయ్యాడు. ఈసారి స్మిత్‌ను ఆసీస్ వన్డే కెప్టెన్‌గాప్రకటించారు. తనకు కెప్టెన్సీ వద్దని స్మిత్‌చెప్పినా క్రికెట్ ఆస్ట్రేలియా మాత్రం స్మిత్‌కే పగ్గాలు అప్పజెబుతుందని అంచనా. ఇక వన్డే జట్టులో స్టీవ్‌స్మిత్‌తోపాటు సీన్ అబ్బాట్, ఆస్టన్ ఆగర్, అలెక్స్‌కేరీ, నాథన్ ఇల్లీస్, కామెరాన్‌గ్రీన్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లీష్, మార్నస్ లబుషేన్; మిచెల్‌మార్ష్, గ్లెన్ మాక్స్‌వెల్, మిచెల్‌స్టార్క్, మార్కస్ స్టొయినిస్, డేవిడ్ వార్నర్, ఆడమ్ జంపాలున్నారు.

# వాణిజ్యం

## 40దేశాలకు హీరో మోటోకార్ప్ విస్తరణ




**ముంబై, మార్చి 14:** ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ కేవలం భారత దేశంలో మాత్రమే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాల్లో తన ఉనికిని చాటుకుంటోంది. ఎప్పటికప్పుడు కొత్త వాహనాలను విడుదల చేస్తూ తనదైన రీతిలో ముందుకు దూసుకెళ్తోంది. కంపెనీ ఈ స్థాయిలో ఉందంటే దానికి ప్రధాన కారణం దాని వెనకుండి నడిపిస్తున్న ఎందరో కార్మికులు. ప్రపంచంలో అతిపెద్ద టూ వీలర్ తయారీసంస్థగా కీర్తి గడించిన హీరో మోటోకార్ప్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పవన్ ముంజాల్ నేతృత్వంలో ఇప్పుడు ముందుకు సాగుతోంది. బ్రిజ్‌మోహన్ లాల్ ముంజాల్ స్థాపించిన ఈ సంస్థ ప్రస్తుతం లాభాలబాటలో పయనిస్తోంది. 2022 డిసెంబర్ 10 నాటికి పవన్ ముంజాల్, వారి కుటుంబ సభ్యుల ఆస్తుల విలువ 3.55 బిలియన్ల డాలర్లు. 2011లో హీరో కంపెనీ హోండా నుంచి విడిపోయిన తర్వాత పవన్ ముంజాల్ ముందుండి నడిపించి ప్రపంచ దేశాలకు విస్తరించడంతో గొప్ప కృషి చేశారు. కంపెనీ తన ద్విచక్ర వాహనాలను ఆసియా, ఆఫ్రికా, మధ్య, దక్షిణ అమెరికా వంటి 40కిపైగా దేశాల్లో విక్రయిస్తోంది. ఇప్పటికి పవన్ ముంజాల్ నేతృత్వంలోనిభారతదేశంలో ఆరు సహా ఎనిమిది తయారీ కేంద్రాలు ఉన్నాయి. అంతే కాకుండా ఆయన హీరో ఇన్వెస్ట్‌కార్ప్ ప్రైవేట్ లిమిటెడ్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ గ్లోబల్ లిమిటెడ్, బహాదూర్ చంద్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ బోర్డులో కూడా ఒకరుగా ఉన్నారు. హీరోమోటో కార్ప్ ఎలక్ట్రిక్ వాహనరంగంలో నిలదొక్కుకోవడానికి, 2022 అక్టోబర్‌లో తన మొదటి ఎలక్ట్రిక్ స్కూటర్ 'విడా' విడుదల చేసింది. ఈ స్కూటర్ ఇప్పటికే మార్కెట్లో మంచి అమ్మకాలతో ముందుకు సాగుతోంది. కంపెనీ మరిన్ని ఎలక్ట్రిక్ వెహికల్స్ దేశీయ మార్కెట్లో విడుదల చేయడానికి తగిన సన్నాహాలు సిద్ధం చేసుకుంటోంది.

## పిఎస్‌యు బీమా సంస్థలకు వనరుల కొరత!




**న్యూఢిల్లీ, మార్చి 14:** ప్రభుత్వ రంగ మూడు జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీల ఆర్థిక సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం మరింత మూలధనాన్ని సమకూర్చాల్సి ఉంటుందని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ, ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్‌లకు ప్రభుత్వం గతేడాది రూ.5వేల కోట్ల మూలధనాన్ని అందించింది. ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో పనితీరు ఆధారంగా నియంత్రణ అవసరాలను తీర్చేందుకు బీమా కంపెనీలకు ఎంత మూలధనం అవసరమో ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్ణయిస్తుంది. ఆర్థిక సామర్థ్యంతో పాటు మార్జిన్ మెరుగుదల కోసం మూలధనం అవసరం ఉంటుందని ఆయన తెలిపారు. గత నెలలో విడుదల 2023-24 బడ్జెట్‌లో బీమా కంపెనీలకు మూలధన నిధులు కేటాయించబడలేదు. అయితే సప్లిమెంటరీ డిమాండ్ ద్వారా నిధులు కోరవచ్చని అధికారి పేర్కొన్నారు. 2020-21లో ప్రభుత్వం మూడు బీమా సంస్థలకు రూ.9,950 కోట్ల నిధులను కేటాయించింది. అందులో యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్‌కు రూ.3,605 కోట్లు, నేషనల్ ఇన్సూరెన్స్‌లో రూ.3,175 కోట్లు, ఓరియంటల్‌ఇన్సూరెన్స్‌లో రూ.3,170 కోట్లు అందాయి. మూలధన కేటాయింపుతో పాటు ఇతర సంస్కరణలు సూచించబడ్డాయి. మరి కొన్ని వివిధ దశల్లో ఉన్నాయని అధికారి పేర్కొన్నారు.

## పన్నులు లేని దేశాలు ఇవిగో..




**న్యూఢిల్లీ, మార్చి 14:** సహజంగా ప్రభుత్వాలు ప్రజల నుంచి అనేక రూపాల్లో పన్నులు వసూలు చేస్తుంటాయి. వీటిలో డైరెక్ట్, ఇన్‌డైరెక్ట్ టాక్సులు ఉంటాయి. కొంత పరిమితికి మించి సంపాదన కలిగిన వ్యక్తుల నుంచి ప్రభుత్వాలు ఆదాయపు పన్ను వసూలు చేస్తుంటాయి. అయితే ప్రపంచంలోనే కొన్ని దేశాల్లో ఇలాంటి ఇబ్బందులు లేవు. ఇండియాలో అకౌంటింగ్ ఇయర్ చివరికి రావడంతో చాలా మంది తమ ఐటిఆర్ ఫైల్ చేసే పనిలో ఉన్నారు.


యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ చాలా అందమైన, సంపన్న దేశం. అక్కడి ప్రభుత్వం తన ప్రజలకు ఆర్థిక, విద్య, ఆరోగ్య పరంగా అత్యుత్తమ సౌకర్యాలను అందిస్తోంది. ప్రభుత్వానికి ప్రధాన ఆదాయవనరుగా చమురు, విదేశీ కంపెనీలపై వచ్చే కార్పొరేట్ పన్నులే. తన ప్రజల నుంచి యుఎఇ ప్రభుత్వం ఎలాంటి ఆదాయపు పన్నును వసూలు చేయడం లేదు. దీంతో అక్కడి ప్రజలు ప్రశాంతంగా హాయిగా జీవిస్తున్నారు. వారు సంపాదించిన ధనాన్ని పూర్తిగా వారి అవసరాలకే వినియోగించుకుంటున్నారు. ప్రపంచంలోని రెండవ అతి చిన్న దేశం మొనాకో. మధ్యధరా సముద్రంలో అత్యంత అందమైన దేశమిది. నివసించడానికి అత్యంత ఖరీదైన దేశాల్లో ఇది కూడా ఒకటి. అక్కడ ప్రజలు కొనుగోలు చేసే నిత్యావసర వస్తువుల ధరలు చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ చిన్న దేశంలో ప్రజలు కేపిటల్ గెయిన్స్ టాక్స్, వెల్త్ టాక్స్ వంటి ఎలాంటి పన్నులను చెల్లించాల్సిన అవసరం లేదని తెలుస్తోంది. అదేవిధంగా ప్రపంచంలోనే అతిపెద్ద చమురు నిల్వలను కలిగి ఉన్న దేశం ఖతార్. ఇక్కడ కూడా ప్రజలు తమ ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. కానీ ఎవరైనా వ్యక్తి ఏదైనా వ్యాపారం, స్థిరాస్తి విక్రయం ద్వారా ఆదాయాన్ని ఆర్జిస్తే దానిపై ఖతార్ ప్రభుత్వానికి టాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. బెర్ముడాలో స్థిరపడాలని ఆలోచిస్తున్నట్లయితే సంతోషకరమైన వార్త. ఎందుకంటే ఇక్కడ వ్యక్తిగత ఆదాయపు పన్ను లేదు. దీనికి తోడు వ్యాట్, కార్పొరేట్ పన్నులు, సేల్స్ టాక్స్ ఈ దేశంలో చెల్లించాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా యజమానులు పేరోల్ పన్నులు కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. కువైట్‌లో నివసించే వారు కూడా వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రపంచ పర్యాటక ప్రదేశాల్లో ఒకటిగా కువైట్ నిలిచింది. పర్యాటక ప్రదేశాలకు ప్రసిద్ధి చెందిన దేశం బహామాస్. ఈ రంగం నుంచి ఆ దేశం అత్యధికంగా ఆదాయాన్ని గడిస్తోంది. అందువల్ల అక్కడ నివసించే వారి నుంచి ప్రభుత్వం ఎలాంటి ఆదాయపు పన్నును వసూలు చేయడం లేదు. దీనికి తోడు కేపిటల్ గెయిన్ టాక్స్ కూడా చెల్లించాల్సిన అవసరం లేదు.

## డెలాయిట్‌లో భారీ నియామకాలు




**న్యూఢిల్లీ, మార్చి 14:** ప్రొఫెషనల్ సర్వీసుల్లో ఉన్న డెలాయిట్ గడచిన మూడేళ్లలో భారత్‌లో 50వేల మందిని నియమించుకుంది. ఈ కాలంలో సిబ్బంది సంఖ్య రెండింతలైందని కంపెనీ తెలిపింది. విద్య, డిజిటల్ నైపుణ్యాల అభివృద్ధి, శిక్షణ అవకాశాలకు మద్దతుగా వినూత్న విధానాలపై దృష్టిసారించి, భారత్‌లోని వ్యక్తులు, ఉత్పాదక సామర్థ్యాలలో పెట్టుబడిని కొనసాగించాలని సంస్థ యోచిస్తోంది. రాబోయే కొన్ని సంవత్సరాలలో, కంపెనీ ఎస్‌టిఇఎం, ఆవిష్కరణ, లీడర్ సిప్, డిజిటల్‌పై దృష్టిసారించి విస్తృత అవకాశాలను కొనసాగించాలని యోచిస్తోంది. డెలాయిట్ వరల్డ్‌క్లాస్, విద్య, నైపుణ్యాన్ని పెంపొందించడం ద్వారా 2023 నాటికి 100 మిలియన్ల మందిని ముఖ్యంగా భారతదేశంలో 50 మిలియన్ల మందిని చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుందని పిటిఐ నివేదించింది.

## మరిన్ని బ్యాంకులు కుప్పకూలుతాయ్: ఇన్వెస్టర్ హెచ్చరిక



**వాషింగ్టన్, మార్చి 14:** అమెరికాలోని అతిపెద్ద బ్యాంకులు అయిన సిలికాన్ వ్యాలీ, సిగ్నేచర్ బ్యాంకులు కుప్పకూలడం అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. అయితే ఇది కేవలం ఈ బ్యాంకులకే మాత్రం పరిమితమవుతుందా, లేక మరిన్ని బ్యాంకులు ఇదే పరిస్థితిని ఎదుర్కోవాల్సి ఉంటుందా అని చాలా మందిలో ఆందోళనలు నెలకొన్నాయి. మార్చి 10న అమెరికాలోని సిలి కాన్ వ్యాలీ బ్యాంకు మూతపడడం ప్రపంచాన్ని ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురిచేసింది. స్థానిక రెగ్యులేటరీ సంస్థలు రంగంలోకి దిగి ఉద్యోగులు వెళ్లిపోకుండా చర్చలు చేపట్టాయి. ఈ క్రమంలో బ్యాంకు అమెరికాప్రభుత్వం నుంచి బెయిలౌట్ ప్యాకేజీని కోరింది. సిలికాన్ వ్యాలీ బ్యాంకు పతనం తర్వాత బ్యాంకింగ్ వ్యవస్థపై విశ్వా సాన్ని పెంచేందుకు యుఎస్ అధికారులు జోక్యం చేసుకున్నప్పటికీ మరిన్ని బ్యాంకులు విఫలమయ్యే అవకాశం ఉందని ప్రముఖ ఇన్వెస్టర్ అభిప్రాయపడ్డారు. ప్రముఖ ఇన్వెస్టర్ అక్‌మాన్ ఇంతకుముందు సిలికాన్ వ్యాలీ బ్యాంకు పతనంపై దృష్టిసారించారు ఆర్థిక మాంద్యాన్ని నివారించడానికి బ్యాంకు డిపాజిటర్లందరినీ రక్షించాలని అమెరికా ప్రభుత్వాన్ని కోరారు. ఈ వ్యవహారంపై ట్వీట్ చేస్తూ ఇది బెయిలౌట్ కాదని, 2008 సంక్షోభం సమయంలో పన్ను చెల్లింపుదారుల డబ్బును బ్యాంకు షేర్లలో అమెరికా ప్రభుత్వం ఇంజెక్ట్ చేసిందని అన్నారు. బాండ్ హోల్డర్లు రక్షించబడినప్పటికీ, టాక్స్ పేయర్స్ డబ్బు చాలా ప్రమాదంలో పడిందని అన్నారు. అమెరికా ప్రభుత్వం జోక్యం చేసుకున్నప్పటికీ రానున్న కాలంలో మరిన్ని బ్యాంకులు ఇదే తరహాలో విఫలమయ్యే ప్రమాదం ఉందని బిల్ హెచ్చరించారు. కానీ ప్రభుత్వం వాటిని ఎలా నిర్వహిస్తుందనే దానిపై మాకు స్పష్టమైన రోడ్‌మ్యాప్ ఉందని అన్నారు. ఈ ఘటన ద్వారా బ్యాంకు బోర్డులు, మేనేజ్‌మెంట్‌లకు భారీ మేల్కొలుపు కాల్ వచ్చిందని ఆయన అన్నారు.

## వాహనాల ఎగుమతులు రివర్స్‌గేర్



**న్యూఢిల్లీ, మార్చి 14:** భారత్ నుంచి ఇతర దేశాలకు వాహనాల ఎగుమతులు గణనీయంగా క్షీణించాయని పరిశ్రమల సంఘం సియామ్ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఫిబ్రవరి నెలకు సంబంధించి ఆఫ్రికాతో పాటు పలు దేశాల్లో అమెరికా డాలరుతో పోలిస్తే కరెన్సీ బలహీనత కారణంగా ద్విచక్ర, ప్యాసింజర్, త్రీ-వీలర్ వాహనాల ఎగుమతులు 35శాతం పడిపోయాయని సియామ్ తెలిపింది. గతేడాది ఫిబ్రవరిలో మొత్తం 4.63లక్షల యూనిట్ల ద్విచక్ర వాహనాలు, ప్యాసింజర్, త్రీ-వీలర్ వాహనాలు ఎగుమతి జరగ్గా, గత నెలలో ఇది 3.01 లక్షలకు తగ్గాయి. అందులో ద్విచక్ర వాహనాలు 37శాతం, ప్యాసింజర్ వాహనాలు 9 శాతం, మోటార్ సైకిళ్లు 42 శాతం, త్రీ-వీలర్లు 45శాతం తగ్గాయి. కార్ల ఎగుమతులు 24శాతం పడిపోయాయి. అయితే స్కూటర్ల ఎగుమతులు 34 శాతం పెరగడం విశేషం. చాలా దేశాల్లో కరెన్సీ విలువ తగ్గి పోవడమే దీనికి కారణమని సియామ్ డైరెక్టర్ రాజేష్ మీనన్ అన్నారు. ఆయా దేశాలు విదేశీ నిల్వల సవాళ్లను ఎదుర్కొంటున్నాయని, దాని వల్ల వాహనాల అమ్మకాలు పరిమితం అయ్యాయని ఆయనతెలిపారు. అయినప్పటికీ ఆ ప్రాంతాల్లో వినియోగ దారుల నుంచి డిమాండ్ మెరుగ్గానే ఉందని స్పష్టం చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.